ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 66 పేజీలు : 10+4 వెల : 6.50

మోడీ పర్యటనకు సిఎం కెసిఆర్ దూరం! 2లో

నిజామాబాద్ జిల్లాలో దారుణం
300 మంది గ్రామ బహిష్కరణ 3లో



## బిఆర్ఎస్ ఆఫీస్‌లో రూ.15 కోట్లు ఇచ్చా..

### కేజ్రీవాల్, జైన్ ఆదేశిస్తే 'ఎపి'కి ఆ సొమ్ము అందజేశా

అన్ని ఆధారాలూ చూపిస్తా..

'సౌత్‌గ్రూప్'తో సంబంధాలు బట్టబయలు చేసిన సుఖేష్

మనీలాండరింగ్ కేసులో జైల్లో ఉన్న సుఖేష్ సంచలన లేఖ

ఎమ్మెల్సీ కారులో 'ఎపి' ఆ సొమ్ము ఉంచాడని వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్6:** ఘరానా ఆర్థిక మోసగాడు సుకేశ్ చంద్రశేఖర్ సంచలన ఆరోపణలతో జైలు నుంచి గురువారంనాడు మరో లేఖ విడుదల చేశారు. ఆ లేఖలో హైదరాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అరుణ్ పిళ్లైకి రూ.15 కోట్లు అందజేశానని వెల్లడించారు. మనీ లాండరింగ్ కేసులో అరెస్ట్ అయి ఢిల్లీలోని మండోలి జైలులో ఉన్న సుకేశ్ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లక్ష్యంగా విడుదల చేసిన మరో లేఖలో బిఆర్ఎస్ నేతలో ప్రస్తావన తీసుకొచ్చారు. ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ మంత్రి సత్యేంద్ర జైన్ ఆదేశాల మేరకు రూ.15 కోట్లు హైదరాబాద్‌లో టిఆర్ఎస్(ప్రస్తుతం బిఆర్ఎస్) కార్యాలయంలో ఇచ్చానంటూ లేఖలో పేర్కొన్నారు. ఆ డబ్బు అందినట్లు టిఆర్ఎస్ నేత చేసిన చాట్ స్క్రీన్ షాట్లు కూడా తన వద్ద ఉన్నాయన్నారు. తన స్వదస్తూరీతో రాసిన లేఖను న్యాయవాదుల ద్వారా మీడియా సంస్థలకు విడుదల చేసిన సుకేశ్ చంద్రశేఖర్.. తనతో జరిపిన చాటింగ్‌లో సౌత్ గ్రూపు'లో ఉన్న టిఆర్ఎస్ నేతతో కేజ్రీవాల్‌కు ఉన్న సంబంధాలను బయటపెడుతోందని అన్నారు. ఆ టిఆర్ఎస్ నేత ప్రస్తుతం ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో విచారణ ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. ఏపీ(అరుణ్ పిళ్లై) అనే షార్ట్ నేమ్ ఉన్న వ్యక్తికి రూ.15కోట్లు ఇవవ్వాల్సిందిగా చాట్‌లో స్పష్టంగా చెప్పారని, రూ.15 కోట్లను 15 కేజీల నెయ్యిగా పేర్కొన్నారని సుకేశ్ తెలిపారు. తన దగ్గరి నుంచి క్యాష్ బాక్సులను తీసుకున్న ≫2



## సంజయ్‌కి బెయిలు

### తీవ్ర ఉత్కంఠ నడుమ హన్మకొండ కోర్టు తీర్పు

ఏడున్నర గంటలుపైగా సాగిన వాదనలు

షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం.. నేడు జైలు నుండి విడుదల



**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:** ఏడున్నర గంటల వాదనల అనంతరం తీవ్ర ఉత్కంఠ నడుమ గురువారం రాత్రి పది గంటల సమయంలో బండి సంజయ్ బెయిల్‌పై హన్మకొండ కోర్టు తన కీలక నిర్ణయాన్ని వెల్లడించింది. బండి సంజయ్‌కు బెయిల్ ఇచ్చే విషయంలో అతని తరుపు న్యాయవాదుల వాదనలతో ఏకీభవించిన జిల్లా జడ్జి రాపోలు అనిత షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ కీలక తీర్పునిచ్చారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ బెయిల్, కస్టడీ పిటిషన్స్‌పై ఏడు గంటల పాటు హన్మకొండ కోర్టులో వాదనలు జరగగా ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి బెయిల్ పిటిషన్‌పై తన నిర్ణయాన్ని వెల్లడించారు. మరో వైపు ఈ కేసుకు సంబంధించి అటు బండి సంజయ్ తరుపున లాయర్లు, ఇటు ప్రభుత్వం తరుపున లాయర్లు గట్టిగానే తమ వాదనలు వినిపించారు. బండి సంజయ్‌ను కావాలనే ఈ కేసులో ≫2

### సంజయ్ అరెస్ట్‌పై కౌంటర్ దాఖలు చేయండి

పోలీసులకు హైకోర్టు ఆదేశం

విచారణ 10కి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్6:** బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రిమాండ్ రద్దు చేయాలని కోరుతూ దాఖలైన లంచ్ మోషన్ పిటీషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. బెయిల్ పిటీషన్ దాఖలు చేసుకోవచ్చుని సంజయ్‌కుకోర్టు సూచించింది. అనంతరం ≫7



వంశపారంపర్య రాజకీయాలపై

## బిజెపి పోరాటం

### పార్టీ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 6:** దేశంలో అవినీతిపైనా, వంశపారంపర్య రాజకీయాలపైనా పోరాడేందుకు బిజెపి కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. బిజెపికి అన్నిటికన్నా దేశమే ముఖ్యమన్నారు. బిజెపి 44వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశిస్తూ ప్రధాని వర్చువల్‌గా ప్రసంగించారు. గురువారం ఉదయం 9 గంటలకు బిజెపి కేంద్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రధాని ప్రసంగించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతం, శాంతిభద్రతల సవాళ్ల నుంచి దేశాన్ని విముక్తి చేయడం కోసం బిజెపి నిబద్ధతతో కృషి చేస్తోందన్నారు. బిజెపికి సర్వస్వం దేశమేనన్నారు. రామభక్త హనుమంతుడిలాగా భారతదేశం నేడు తన శక్తి సామర్థ్యాలను తెలుసుకుంటోందన్నారు. అవినీతి, శాంతిభద్రతల సమస్యలపై పోరాడేందుకు బిజెపి ఆంజనేయుడి నుంచి స్ఫూర్తిని, ప్రేరణనూ పొందుతోందన్నారు. ≫2



### టెన్త్ పేపర్ల కేసులో ఈటలకు నోటీసులు

10న హాజరవుతానని వరంగల్ డిసిపికి లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్6:** పదో తరగతి ప్రశ్న పత్రాల కేసులో బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను పోలీసులు నోటీసులు ఇచ్చారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని ఆయన నివాసానికి వెళ్లి... నోటీసులు అందించారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు వరంగల్ డీసీపీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని పేర్కొన్నారు. 160 సిఆర్‌పీసీ కింద నోటీసులు అందించారు. ఈటల రాజేందర్ పిఏలు రాజు,నరేంద్రలకు ఈ నోటీసులను అందించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల నోటీసులపై ఈటల ≫2



### ముగిసిన పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

ఉభయసభలు నిరవధిక వాయిదా 5లో

## సింగరేణి వేలం సహించం



రేపు మంచిర్యాల, భూపాలపల్లి, కొత్తగూడెం, రామగుండం కేంద్రాలలో మహాధర్నా

### వేలం లేకుండా బొగ్గు గనులను కేటాయించాలన్న మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం సింగరేణిని పూర్తిగా ప్రైవేటీకరించి చేతులు దులుపుకోవాలన్న కుట్రలకు పాల్పడతుండని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కె.తారకరామారావు మండిపడ్డారు. తాజాగా సింగరేణిలో మరోసారి బొగ్గు గనుల వేలానికి కేంద్రం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ స్థాయిలో మహాధర్నా కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈనెల 8వ తేదిన మంచిర్యాల, భూపాలపల్లి, కొత్తగూడెం, రామగుండం కేంద్రాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఈ ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈమేకు సింగరేణి ప్రాంతంలోని జిల్లాల పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలతో మంత్రి కెటిఆర్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం సింగరేణి ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఆపాలని కేంద్రానికి అనేక సార్లు విజ్ఞప్తి చేస్తున్న కేంద్రం మాత్రం కుట్రపూరితంగా గనుల వేలం ప్రక్రియను మరోసారి తెరపైకి తీసుకుని వచ్చిందన్నారు. ఇప్పటికే పలుమార్లు గనుల వేలం ప్రక్రియ ప్రయత్నం చేసిన ప్రైవేటు కంపెనీల నుంచి ఎలాంటి స్పందన రాలేదని,మరోవైపు ఇవే గనులని నేరుగా సింగరేణికి కేటాయించాలని అనేక సంవత్సరాలుగా కోరుతున్నామన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అటు సింగరేణి కార్మికులు తెలంగాణ ప్రజలు ఏకకంఠంతో సింగరేణి కోసం ప్రత్యేకంగా గనుల కేటాయించాలని కోరినా, పట్టించుకోకుండా మరోసారి సత్తుపల్లి బ్లాక్ 3, శ్రావణపల్లి, పెనగడప గనుల వేలం కోసం మరోసారి నోటిఫికేషన్ కేంద్రం ఇచ్చిందన్నారు. మార్చి 29 నుంచి మే 30 వరకు ఈ గనులకు వేలం ప్రక్రియను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, వేలం ప్రక్రియతో సంబంధం లేకుండా సింగరేణికి నేరుగా బొగ్గు గనులను కేటాయించాలని కెటిఆర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.
సింగరేణి ఒక కంపెనీ మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రానికి కొంగుబంగారమని అన్నారు. తెలంగాణను దెబ్బకొట్టాలన్న దురుద్దేశ్యంతోనే కేంద్ర ప్రభుత్వం పదే పదే సింగరేణి ప్రైవేటీకరణ కుట్రలను కొనసాగిస్తుందన్నారు. ఇప్పటికే సింగరేణి ప్రైవేటీకరణ ప్రయత్నాలను బిఆర్ఎస్ తరుపున, అదేవిధంగా తెలంగణ ప్రభుత్వ పక్షాన తీవ్రంగా వ్యతిరేకించామన్నారు. ఈ మేరకు సింగరేణికి అవసరమైన బొగ్గు గనులను నేరుగా కేటాయించాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలో కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారని గుర్తుచేశారు. అయితే ఇప్పటికే లాభాల్లో నడుస్తున్న అనేక ప్రభుత్వ రంగం సంస్థలను అప్పనంగా అమ్మేస్తున్న కేంద్ర ప్రభుత్వం సింగరేణిని కూడా తెగ నమ్మాలని కంకణం కట్టుకుందన్నారు. లాభాల బాటలో ఉన్న సింగరేనికి భవిష్యత్తులో బొగ్గు గనులు కేటాయించకుండా నష్టాల బాట పట్టించాలన్న కుతంత్రంలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతుందన్నారు. ఏపిలోని వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు కూడా గనుల కేటాయించకుండా ఆ సంస్థను దివాలా తీయించిన కేంద్రం, అదే విష ప్రయోగాన్ని ఇక్కడ అమలు చేయాలని చూస్తుందన్నారు. తెలంగాణాకు సింగరేణి ఒక ఆర్థిక, సామాజిక జీవనాడిలాంటిందన్నారు. సింగరేణి ప్రైవేటీకరణపై కేంద్ర ≫2




## గురుకులాల్లో 9,231 పోస్టుల భర్తీ

### 9 నోటిఫికేషన్లు జారీ

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిరుద్యోగులకు మరో శుభవార్త. రాష్ట్రంలోని గురుకులాల్లో 9231 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడ్డాయి. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల సొసైటీల్లో ఖాళీగా ఉన్న 9231 బోధన, బోధనేతర సిబ్బంది భర్తీ కోసం తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్లను జారీ చేసింది. ఇందుకు సంబంధించి 9 నోటిఫికేషన్లను రిక్రూట్‌మెంట్ బోర్డు జారీ చేసింది. 9 నోటిఫికేషన్లకు సంబంధించిన పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 12 నుంచి వన్‌టైమ్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించారు. అనంతరం ఈ నెల 17 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు నియామక బోర్డు కన్వీనర్ మల్లయ్య భట్టు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గురుకుల సొసైటీల్లో బోధన, బోధనేతర సిబ్బందికి భర్తీకి ఇది మూడో నోటిఫికేషన్ కావడం విశేషం. రాష్ట్రం ఏర్పడిన తరువాత 2016 12వేల గురుకుల సొసైటీల్లోని పోస్టులకు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. టీఎస్‌పీఎస్సీ భర్తీ చేసిన సమయంలో ముందుగా ప్రిలిమ్స్ నిర్వహించి.. మెయిన్స్‌కు అర్హత సాధించేలా ప్రతిభ ఆధారంగా మెయిన్స్‌కు ఎంపిక చేశారు. మెయిన్స్‌లో పేపర్–1, పేపర్–2 రూపంలో పరీక్షను నిర్వహించి మెరిట్ ఆధారంగా అభ్యర్థులను రోస్టర్, రిజర్వేషన్ల ఆధారంగా ఎంపిక చేశారు. అనంతరం రెసిడెన్షియల్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పడిన తరువాత 2018లో రిక్రూట్‌బోర్డు 4వేల పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేసింది. రిక్రూట్‌మెంట్ బోర్డు నియామకాల్లో టీఎస్‌పీఎస్సీ మాదిరిగా ప్రిలిమ్స్, మెయిన్స్ కాకుండా.. 3 పేపర్లతో ఒకే విధానంలో రిక్రూట్‌మెంట్‌ను చేపట్టింది. ఇప్పుడు మూడోసారి 9231 పోస్టుల నియామక ప్రక్రియను రిక్రూట్‌మెంట్ బోర్డు చేపట్టనుంది. నోటిఫికేషన్లలో భాగంగా డిగ్రీ కాలేజీల్ లెక్చరర్స్, ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్ పోస్టులు 868 ఉన్నాయి. ఈ పోస్టులకు దరఖాస్తులను ఈ నెల 17 నుంచి వచ్చే నెల 17 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారు. జూనియర్ కాలేజీల్లో 2,008 లెక్చరర్లు, ఫిజికల్ డైరక్టర్స్, లైబ్రేరియన్స్ పోస్టులున్నాయి. ఈ పోస్టులకు దరఖాస్తులను ఈ నెల 17 నుంచి వచ్చే నెల 17 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారు. ఇక పాఠశాలల్లో 1,276 పీజీటీ పోస్టులన్నాయి. వీటికి సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 24 ≫2



### సలేశ్వరం యాత్రలో పెనువిషాదం!

గుండెపోటుతో ఒకరు, ఊపిరాడక మరొకరు మృతి

**లింగాల,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** సలేశ్వరం యాత్రలో పెను విషాదం గురువారం చోటు చేసుకుంది. నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలోని అభయారణ్యంలో ఉన్న సలేశ్వరం యాత్రలోని లింగమయ్యను దర్శించుకోవడానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో నల్లమల అడవుల్లోని లోయలో సరైన ఏర్పాట్లు లేక భక్తులు చాలా ఇబ్బందులు గురయ్యారు. లోయలో భక్తుల తాకిడి ఎక్కువ కావడంతో నాగర్‌కర్నూల్ జిల్లా వనపట్లకు చెందిన గొడుగు చంద్రయ్య (55) గుండెపోటుతో మృతి చెందగా, మరొకరకు వనపర్తి జిల్లాకు చెందిన అభిషేక్ (32) అనే యువకుడు జనసంద్రం మధ్య తొక్కిసలాట ఎక్కువ కావడంతో ≫2



గురువారం హైదరాబాద్‌లో హనుమాన్‌జయంతి సందర్భంగా వైభవంగా సాగిన శోభయాత్ర 3లో

### వైభవంగా హనుమాన్ శోభయాత్ర

## పూటకో మాట.. మాటకో కుట్ర



### అధికార దుర్వినియోగం చేస్తున్న కల్వకుంట్ల కుటుంబం

సింగరేణిని ప్రైవేటీకరించబోమని మోడీ స్పష్టంగా చెప్పారు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** కల్వకుంట్ల కుటుంబం పూటకోమాట, పూటకో కుట్ర చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన వైఫల్యాలు, టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై నిరుద్యోగుల ఆక్రోశాన్ని దృష్టి మళ్లించేందుకు కుట్రలకు తెరలేపారన్నారు. గతంలో ఫాంహౌజ్ ఫైల్స్‌లో చూశామని, పోలీసులను పావులుగా వాడుకోవడం కల్వకుంట్ల కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య అంటూ విమర్శించారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని, బండి సంజయ్‌ల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కుల్వకుంట్ల కుటుంబం అబద్దాల యూనివర్సిటీలో పిహెచ్‌డి చేశారని, వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారన్నారన్నారు. ఈటల రాజేందర్‌కు 5గంటలకు నోటీసులు ఇచ్చి, 6గంటలకు విచారణకు రావాలంటే మేము ఏమన్న మీ జీతగాల్లమనుకుంటున్నారా? మేము కీలు బొమ్మలం అనుకుంటున్నారా? తెలంగాణ సమాజం చూస్తలేదనుకుంటున్నారా అంటూ ప్రశ్నించారు. సింగరేణిపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అబద్దపుప్రచారాలను కేంద్రమంత్రి కొట్టిపారవేశారు. సింగ రేణి 51శాతం వాటా ఉన్న రాష్ట్ర పరిధిలో ఉన్న సంస్థ అని, 49శాతం ≫2

## బిజెపి పోరాటం

≫ భక్తాంజ నేయుడి జీవితాన్ని పరిశీలించినపుడు 'నేను చేయగలన్న' అనే దృఢచిత్తంతో వ్యవహరించినట్లు అర్థమవుతుందన్నారు. అన్ని రకాలుగా ఆయన విజయం సాధించడానికి కారణం అదేనన్నారు. హనుమంతుడు ఏ పనినైనా చేయగలడని, అందరి కోసం చేస్తాడని, తన కోసం తాను మాత్రం ఏదీ చేసుకోడని ప్రధాని అన్నారు. హనుమంతుడు పాటించిన విలువలు, బోధనల నుంచి బిజెపి, దాని కార్యకర్తలు నిరంతరం ప్రేరణ పొందుతారని అన్నారు. సముద్రమంతటి సవాళ్లనైనా ఎదుర్కొనేంత బలంగా భారత దేశం ఎదిగిందని ప్రధాని అన్నారు. హనుమాన్ జయంతిని గుర్తు చేస్తూ, అందరినీ దీవించాలని ఆయనను ప్రార్థిస్తున్నానని ప్రధాని తెలిపారు. రాచరికపు ఆలోచనలు కలవారు పేదలు, వెనకబడినవర్గాలవారిని, హక్కులను పొందలేనివారిని 2014 నుంచి అవమానిస్తున్నారని, ప్రతిపక్ష పార్టీలను నడుపుతున్నవారు కుటుంబ, కులతత్వవాదులని ప్రధాని విమర్శించారు. భారతదేశం సాధిస్తున్న అభివృద్ధిని తక్కువ చేసి చూపుతున్నారని, పేదలకు అందిస్తున్న సేవలనుఎగతాళి చేస్తున్నారని మండిపడ్డారు. అధిరణం 370 రద్దవుతుందని ప్రతిపక్షాలు ఎన్నడూ ఊహించలేదన్నారు. ప్రతిపక్షాలు ఎంతో నిరాశతో ఉన్నాయని, మోడీని సమాధి చేస్తామనేస్థాయికి వారి నైరాశ్యం చేరిందని ప్రధాని దుయ్యబట్టారు.

## సింగరేణి వేలం సహించం

≫ ప్రభుత్వం వెనక్కి తగ్గకుంటే జంగ్ సైరన్ మోగిస్తామనిఅన్నారు. మరో ప్రజా ఉద్యమం నిర్మిస్తామన్నారు. సింగరేణిని ప్రైవేటీకరించే కేంద్రం కుట్రలు ఫలిస్తే తెలంగాణ రాష్ట్రం చీకటిమయం అవుతుందన్నారు. సింగరేణి కార్మికులు శ్రమ దోపిడికి గురవుతామని, వారసత్త ఉద్యోగాలు, ఉద్యోగ భద్రత, నియామకాలలో రిజర్వేషన్లు, వారికిచ్చే బోనసులు, అలవెన్సు, ఇతర సంక్షేమ కార్యక్రమాలు పూర్తిగా రద్దు అవుతాయన్నారు. ఇప్పటికే సింగరేణిని ప్రైవేటీకరించే కుట్రలపై ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారని, వారికి బిఆర్ఎస్ పార్టీ ప్రతిసారి అండగా ఉంటుందన్నారు. గతంలో ప్రత్యేక రాష్ట్రం ఉద్యమం సింగరేణి నుంచి ఉవ్వెత్తున ఎగిసిగమ్యాన్ని ముద్దాడిందన్నారు. ఈసారి పురుడుపోసుకునే మహోద్యమంలో కేంద్ర ప్రభుత్వం కుప్పకూలక తప్పదని మంత్రి హెచ్చరించారు.



గురువారం గుజరాత్‌లోని సలంగ్‌పురధామ్‌లో భారీ హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## పూటకో మాట.. మాటకో కుట్ర

≫ వాటాకు పరిమితమైన కేంద్రం ఎలా ప్రైవేటీకరిస్తుందో బిఆర్ఎస్ చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి అడ్మినిస్ట్రేషన్‌పై అధికారంఉందన్నారు.సింగరేణిని ప్రైవేటుపరం చేయొద్దు, ప్రైవేటు పరం చేస్తానంటే బిజెపి పోరాడుతుందన్నారు. సింగరేణి మైన్స్‌ను ప్రైవేటుకు ఇచ్చింది బిఆర్ఎస్ పార్టీ అన్నారు. ఓ మైన్‌ను ఒవ్యక్తికి అడ్డికిపావుశేరు లెక్కన ఎలాఒప్పందం చేసుకున్నారో, సిబిఐదర్యాప్తుకు సిద్దంగా ఉన్నారా? అంటూ ప్రశ్నించారు. సింగరేని ప్రైవేటీకరణపై ప్రధాని రామగుండంలో స్పష్టంగా చెప్పారన్నారు. కల్వకుంట్ల కుటుంబానికి వ్యతిరేకంగాసింగరేణికార్మికులు పిడికిలి బిగించాలని,సింగరేణిని నష్టాలకు గురిచేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమే అన్నారు. సింగరేణి భూములను కొల్లగొట్టింది బిఆర్ఎస్ నాయకులే అన్నారు.

## మోడీ పర్యటనకు సిఎం కెసిఆర్ దూరం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్6:** ప్రధాని నరేంద్రమోడీ సికింద్రాబాద్ పర్యటన ఖరారైంది. ఈ మేరకు పిఎంవో ప్రధాని మోడీ పర్యటన షెడ్యూల్‌ను విడుదల చేసింది. 8న ఉదయం 11-30 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు మోడీ చేరుకోనున్నారు. మధ్యాహ్నం 11.45 నుంచి 12గంటల మధ్యలో సికింద్రాబాద్-తిరుపతి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను మోడీ ప్రారంభించనున్నారు. తర్వాత మధ్యాహ్నం 12.15 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో చేరుకొని అక్కడ జరిగే బహిరంగ సభను ఉద్దేశించి ప్రసగించనున్నారు. కాగా, ప్రధాని అధికారిక పర్యటన నేపథ్యంలో తెలంగాణ సిఎం కెసిఆర్‌కు ఆహ్వానం పంపారు. పరేడ్‌గ్రౌండ్స్‌లో సిఎం కెసిఆర్ ప్రసంగించేందుకు సమయం కూడా కేటాయించారు. ఇదిలా ఉండగా, ప్రధాని మోడీ పర్యటనకు సిఎం కెసిఆర్ దూరంగా ఉండనున్నారని సమాచారం. సిఎం కెసిఆర్‌కు బదులుగా ప్రోటోకాల్ ప్రకారం ప్రధానిని రిసీవ్ చేసుకునేందుకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదావ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లనున్నారు.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:06/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 158862
2nd Prize Rs.7000/- 39649
3rd Prize Rs.3500/-
06930 09885 29839 32246 48848
50727 58691 67202 79922 90946
4th Prize Rs.200/-
0321 0824 3394 3398 5654 6660 7735
8925 9497 9628
5th Prize Rs.100/-
1778 2106 5687 5938 6250 6864 7157
7271 8028 9331
6th Prize Rs.50/-
0106 1985 3553 4815 6058 7656 8780
0236 2040 3685 4842 6095 7821 8805
0623 2132 3844 4933 6254 7827 8871
0779 2177 3901 5088 6259 7914 9154
0915 2261 4310 5115 6538 8064 9207
0962 2306 4320 5192 6622 8150 9217
1004 2376 4330 5258 6801 8201 9411
1164 2483 4364 5469 6978 8290 9614
1496 2685 4429 5490 7191 8386 9615
1715 2714 4520 5516 7242 8399 9640
1742 2715 4563 5526 7247 8400
1794 2763 4681 5605 7317 8412
1838 2926 4700 5718 7370 8447
1854 3055 4740 5936 7385 8598
1945 3252 4811 5987 7545 8684

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 135134
2nd Prize Rs.7000/- 30026
3rd Prize Rs.3500/-
03122 06102 06682 15587 49506
71907 73176 76305 79128 93666
4th Prize Rs.200/-
0290 0468 1214 1336 4943 5384 6550
6930 8391 9210
5th Prize Rs.100/-
0070 1085 1400 1414 6053 6302 7613
8694 9452 9808
6th Prize Rs.50/-
0035 2129 3766 4881 6341 8115 9215
0148 2168 3827 4957 6368 8140 9229
0193 2339 3905 4986 6520 8143 9301
0439 2417 3906 5095 6686 8480 9372
0891 2537 3988 5219 6849 8513 9428
1141 2629 4075 5266 6978 8570 9687
1181 2826 4086 5298 7116 8648 9811
1487 2915 4103 5376 7290 8683 9849
1627 3307 4104 5391 7537 8878 9930
1646 3361 4175 5490 7629 8922 9995
1870 3420 4183 5979 7661 8972
1878 3481 4205 5998 7727 8992
1879 3652 4207 6113 7883 9086
1895 3677 4497 6129 7994 9099
1946 3714 4687 6255 8027 9170

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:06/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 249386
2nd Prize Rs.7000/- 41530
3rd Prize Rs.3500/-
00521 18420 19628 20798 28048
30519 40058 41992 57782 82434
4th Prize Rs.200/-
0077 0129 1406 3062 3659 4593 5278
7926 8807 8823
5th Prize Rs.100/-
0740 0827 4332 5592 6025 6233 7769
8677 9122 9331
6th Prize Rs.50/-
0107 1827 2813 5025 6347 8231 9173
0195 1894 3057 5053 6433 8243 9205
0250 2001 3091 5145 6509 8383 9466
0316 2033 3106 5389 6919 8399 9502
0631 2071 3177 5394 7083 8419 9574
0764 2146 3369 5412 7256 8514 9636
0814 2255 3531 5488 7370 8547 9693
0990 2276 3607 5596 7488 8549 9782
1003 2471 3713 5597 7539 8624 9808
1110 2551 3772 5643 7603 8645 9811
1304 2595 3917 5686 7703 8728
1465 2660 3958 5805 7956 8775
1563 2667 4094 5896 8017 8809
1737 2753 4511 5949 8129 8875
1819 2772 4582 6074 8153 8962

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 479148
2nd Prize Rs.7000/- 89516
3rd Prize Rs.3500/-
13294 38631 48182 48667 54362
55255 57291 83692 88643 94378
4th Prize Rs.200/-
0350 2268 2821 3326 3337 4349 4845
5393 5840 9396
5th Prize Rs.100/-
0077 0295 0670 2066 4062 6404 7264
8044 8341 9117
6th Prize Rs.50/-
0086 1809 3047 4343 5885 7571 9236
0095 2072 3196 4421 6157 7648 9251
0197 2089 3252 4434 6183 7706 9295
0248 2100 3284 4601 6201 7708 9338
0511 2168 3486 4772 6237 7846 9354
0632 2183 3547 4825 6343 7950 9460
0685 2210 3581 4933 6388 8118 9740
0864 2322 3611 4938 6391 8290 9866
0904 2484 3799 4955 6535 8371 9879
0912 2516 3931 5152 6608 8386 9956
1486 2527 3966 5243 6657 8412
1534 2624 3967 5411 6761 8426
1592 2918 4021 5427 7123 8956
1671 2924 4137 5772 7153 9158
1769 2928 4325 5862 7163 9187

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:06/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 972893
2nd Prize Rs.7000/- 46300
3rd Prize Rs.3500/-
03987 21513 23710 54072 55775
59197 63928 68622 69220 99553
4th Prize Rs.200/-
0431 0823 2023 4025 5101 5397 7430
7748 7752 8621
5th Prize Rs.100/-
2308 2409 4087 5005 5220 5574 5630
6205 6473 7897
6th Prize Rs.50/-
0087 1302 2465 3370 5115 6956 8882
0217 1374 2486 3707 5134 7092 8919
0328 1420 2508 3717 5339 7466 9090
0457 1548 2530 3827 5386 7483 9411
0523 1616 2597 3840 5425 7528 9461
0703 1724 2686 3878 5512 7638 9491
0874 1839 2723 3973 5741 7702 9610
0887 1849 2864 3978 5800 8363 9616
0918 1957 2918 4096 5970 8411 9814
0958 2080 3044 4305 6028 8455 9931
1101 2132 3057 4396 6093 8469
1112 2181 3060 4457 6302 8625
1121 2292 3071 4607 6384 8720
1147 2307 3173 4729 6392 8776
1241 2434 3324 4959 6826 8823

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 662875
2nd Prize Rs.7000/- 58163
3rd Prize Rs.3500/-
11796 15726 44854 52123 65994
71189 72121 82235 82591 86778
4th Prize Rs.200/-
0979 1600 2295 2484 3096 4969 5885
6100 6436 6582
5th Prize Rs.100/-
0091 1325 3846 4459 4910 5704 5928
7919 8576 9739
6th Prize Rs.50/-
0089 1726 3674 5445 6910 8252 9115
0135 2145 3715 5467 6955 8308 9264
0158 2239 3735 5630 6959 8322 9322
0336 2393 4003 5695 7231 8404 9397
0524 2776 4051 5827 7284 8549 9408
0621 2827 4428 5841 7299 8645 9767
0660 2924 4487 5890 7352 8652 9788
0766 2933 4538 6019 7414 8657 9839
0769 3045 4779 6154 7465 8691 9993
0882 3129 4815 6207 7472 8724 9998
0980 3445 4839 6527 7495 8824
1240 3454 5101 6531 7655 8846
1243 3478 5223 6539 7845 8958
1516 3494 5255 6592 8126 9051
1604 3635 5376 6760 8206 9058

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:06/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 113624
2nd Prize Rs.7000/- 54840
3rd Prize Rs.3500/-
08409 08453 27128 37989 44197
52893 72826 83504 87831 88155
4th Prize Rs.200/-
0678 2557 2611 3891 4155 4491 5086
5619 6049 8451
5th Prize Rs.100/-
2846 3988 4276 4302 4746 6089 6512
9432 9585 9936
6th Prize Rs.50/-
0035 1054 3016 4475 5790 7352 8744
0216 1197 3052 4512 5824 7387 8853
0258 1422 3059 4524 5953 7592 8926
0310 1462 3093 4574 5973 7593 8949
0415 1916 3216 4587 5991 7679 9029
0422 1969 3552 4814 6156 7699 9050
0540 1974 3586 4868 6209 7778 9110
0565 2165 3620 4960 6381 7784 9369
0628 2215 4066 4993 6396 7855 9453
0638 2350 4165 5048 6513 8032 9680
0782 2397 4238 5074 6532 8312
0911 2423 4293 5104 6613 8376
0954 2563 4304 5116 6791 8410
0967 2649 4321 5457 6826 8438
1048 2882 4402 5617 7210 8740

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 393259
2nd Prize Rs.7000/- 94777
3rd Prize Rs.3500/-
40449 45604 46644 64861 73495
75281 87964 88110 95891 98996
4th Prize Rs.200/-
0945 2858 3269 4139 5082 6315 8021
8134 8150 9234
5th Prize Rs.100/-
1681 2169 3216 3821 3876 4094 6637
8747 9084 9364
6th Prize Rs.50/-
0110 1801 3243 4908 6120 7142 9160
0120 1863 3477 4984 6142 7169 9191
0132 1895 3569 5122 6172 7281 9247
0182 2240 3581 5143 6448 7283 9328
0215 2302 3697 5297 6452 7495 9367
0264 2373 3777 5321 6552 7613 9369
0433 2531 4053 5392 6565 7679 9408
0441 2552 4070 5474 6576 7710 9556
0518 2560 4076 5660 6621 7750 9580
0593 2587 4218 5781 6650 7851 9721
1070 2617 4464 5836 6651 7959
1329 2677 4477 5885 6694 8512
1346 2703 4557 5936 6754 8832
1534 2788 4709 5980 6758 8835
1631 2872 4858 6096 6778 8881

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:06/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 549128
2nd Prize Rs.7000/- 85845
3rd Prize Rs.3500/-
01531 03354 26453 36546 52968
58594 68067 72497 75216 81587
4th Prize Rs.200/-
0128 0344 1153 1445 3162 3478 4003
5513 6252 7580
5th Prize Rs.100/-
2747 3595 4166 5384 5425 6395 7217
7322 7730 8923
6th Prize Rs.50/-
0060 1175 2562 4093 5490 6727 9075
0135 1201 2592 4366 5627 6747 9104
0257 1305 2751 4373 5644 6895 9195
0274 1329 2884 4440 5690 6952 9208
0309 1452 2890 4487 5879 7263 9218
0317 1457 3164 4634 5886 7329 9340
0362 1685 3466 4669 5963 7424 9672
0438 1771 3570 4749 6176 7539 9775
0678 1854 3670 4826 6180 8044 9865
0696 2212 3735 5036 6251 8381 9984
0699 2230 3816 5066 6313 8540
0732 2260 3948 5129 6410 8755
0743 2365 4011 5167 6493 8792
0811 2491 4086 5169 6532 8909
0963 2510 4092 5360 6625 9027

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 263673
2nd Prize Rs.7000/- 37493
3rd Prize Rs.3500/-
01770 04504 07682 33120 47542
67869 76924 86495 90263 91975
4th Prize Rs.200/-
0084 1721 2802 7212 7328 7444 7747
7871 8647 9507
5th Prize Rs.100/-
0026 0429 0606 1149 1629 2897 3893
4130 4800 6232
6th Prize Rs.50/-
0135 1139 3594 4891 6540 7757 9353
0246 1365 3639 5048 6714 7834 9428
0361 1528 3709 5101 6814 7977 9464
0446 1941 3762 5123 6950 8067 9541
0462 2354 3883 5311 7090 8151 9785
0464 2420 3933 5331 7248 8184 9826
0475 2491 3934 5498 7424 8229 9879
0619 2524 3994 5583 7436 8317 9891
0624 2589 4009 5842 7459 8484 9894
0636 2609 4109 5878 7521 8538 9910
0681 2931 4193 6063 7523 8689
0812 3080 4232 6087 7566 9084
0828 3222 4238 6242 7623 9132
0873 3245 4453 6285 7689 9139
0905 3421 4766 6498 7753 9264

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:06/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 893939
2nd Prize Rs.7000/- 14638
3rd Prize Rs.3500/-
17968 24715 34674 35485 46862
57413 64553 76942 86442 90645
4th Prize Rs.200/-
4266 5093 5771 6000 6376 6943 7082
7899 9633 9740
5th Prize Rs.100/-
1196 2976 3599 7216 8576 9081 9719
9776 9819 9851
6th Prize Rs.50/-
0026 1459 2384 4307 5698 7692 9339
0150 1493 2419 4604 5916 7851 9341
0408 1521 2573 4613 5920 7928 9351
0495 1594 2879 4630 5938 7995 9427
0749 1619 2990 4650 6103 8071 9545
0833 1641 3064 4707 6530 8072 9577
0839 1773 3128 4841 6560 8127 9713
0882 2025 3260 4871 6584 8250 9862
0985 2180 3349 5085 7148 8357 9867
1016 2197 3572 5157 7233 8552 9952
1068 2261 3641 5268 7365 8660
1070 2279 3670 5272 7385 8743
1282 2281 3975 5287 7484 8784
1371 2289 4044 5431 7517 9227
1402 2328 4293 5450 7555 9314

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 479126
2nd Prize Rs.7000/- 57894
3rd Prize Rs.3500/-
13654 25865 37967 45683 51586
69696 79423 89524 94662 95350
4th Prize Rs.200/-
0897 1246 3404 4380 4510 4683 4736
4787 5444 8048
5th Prize Rs.100/-
0063 0230 0920 1328 1590 4835 5013
8036 9570 9662
6th Prize Rs.50/-
0075 1415 3602 5071 6639 7991 9042
0373 1555 3608 5162 6660 8108 9294
0429 1774 3724 5345 6667 8114 9301
0460 2121 3873 5399 6731 8153 9302
0544 2130 4089 5475 6889 8159 9498
0546 2176 4150 5517 6893 8386 9577
0632 2369 4239 5523 6959 8396 9683
0729 2416 4249 5608 7006 8431 9736
0797 2475 4423 5745 7408 8482 9817
0828 2621 4426 5915 7543 8520 9921
0884 2668 4576 6198 7566 8552
0895 2784 4621 6329 7682 8559
1046 3042 4709 6352 7689 8737
1293 3465 4986 6430 7724 8894
1411 3490 4992 6520 7741 8980

# గుడ్ ఫ్రైడే క్రైస్తవులకు పరమ పవిత్రమైన రోజు: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్6:** ఏసు క్రీస్తు శిలువ వేయబడిన రోజు' గుడ్ ఫ్రైడే' (ఏప్రిల్ 7)న సందర్భంగా ప్రజల కోసం ఏసుక్రీస్తు చేసిన త్యాగాలను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్మరించుకున్నారు. శిలువ మీద తన దేహానికి శీలలు కొడుతున్న వారిని కూడా క్షమించుమని భగవంతున్ని వేడుకున్న మహోన్నత క్షమాగుణ సంపన్నుడు ఏసుక్రీస్తు అని సిఎం పేర్కొన్నారు. గుడ్ ఫ్రైడే క్రైస్తవులకు పరమ పవిత్రమైన రోజని సిఎం అన్నారు. సమస్త మానవాళి పట్ల ప్రేమ,నిస్సాహాయుల పట్ల జాలి,అవధులు లేని త్యాగం, సడలని ఓర్పు,శత్రువుల పట్ల క్షమాగుణం అనే గొప్ప లక్షణాలను కలిగి ఉండటం కరుణామయుడైన ఏసుక్రీస్తుకే సాధ్యమైందని సిఎం అన్నారు. ఈ లక్షణాలను ప్రతి వొక్కరూ పుణికి పుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మానవజాతికి శాంతి సహనం అహింస సౌభ్రాతృత్వాలను క్రీస్తు తన ఆచరణ ద్వారా సమస్త మానవాళికి సందేశంగా ఇచ్చాడని సిఎం కెసిఆర్ తెలిపారు. విభేదాలు తారతమ్యాలు లేకుండా మనుషులంతా వొక్కటిగా కలిసి వుండేందుకు ఏసుక్రీస్తు బోధనలు ఎంతగానో దోహదం చేస్తాయని సిఎం అన్నారు. గుడ్‌ఫ్రైడేను ప్రజలు దైవ ప్రార్థనలతో జరుపుకోవాలనీ,ప్రజల మధ్య శాంతి,సామరస్యం విలసిల్లాలని ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ ఆకాంక్షించారు.

## గురుకులాల్లో 9,231 పోస్టుల భర్తీ

≫ నుంచి వచ్చే నెల 24 వరకు స్వీకరిస్తారు. 434 లైబ్రేరియన్ పోస్టులున్నాయి.వీటికి సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 24 నుంచి వచ్చే నెల 24 వరకు స్వీకరిస్తారు. 275 ఫిజికల్ డైరక్టర్స్ పోస్టులు. వీటికి సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 24 నుంచి వచ్చే నెల 24 వరకు స్వీకరిస్తారు. 134 డ్రాయింగ్ టీచర్స్ అండ్ ఆర్ట్ టీచర్స్ పోస్టులున్నాయి. వీటికి సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 24 నుంచి వచ్చే నెల 24 వరకు స్వీకరిస్తారు. 92 క్రాఫ్ట్ టీచర్స్ పోస్టులకు.. 124 మ్యూజిక్ టీచర్ పోస్టులుండగా.. వాటికి సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 24 నుంచి వచ్చే నెల 24 వరకు స్వీకరిస్తారు. ఇక 4,020 టీజీటీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు పేర్కొనగా.. ఆయా పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులను ఈ నెల 28 నుంచి వచ్చే నెల 27 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీలకు వేర్వేరుగా ఉద్యోగ ఖాళీలకు సంబంధించిన వయో పరిమితి, విద్యార్హతతోపాటు ఇతర వివరాలతో కూడా పూర్తి నోటిఫికేషన్లను దరఖాస్తు ప్రారంభం రోజు నుంచి ఆయా గురుకులాల అధికారిక వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉంటాయని మల్లయ్య భట్టు స్పష్టం చేశారు. అయితే కొన్ని పోస్టుల్లో కొన్ని మార్పులు, చేర్పులు ఉండే అవకాశం ఉందని పేర్కొంది. నోటిఫికేషన్ వెలువడిన తరువాత పూర్తి స్పష్టత వస్తుందన్నారు.

# సంజయ్‌కి బెయిలు

≫ ఇరికించారని ఆయన తరుపున లాయర్లు వాదించారు. రేపు ఆయన అత్త గారి దశ దిన కర్మ ఉందని ఆ కార్యక్రమానికి ఆయన హాజరుకావాల్సి ఉందని తెలిపారు. ఈ నెల 8న ప్రధాని మోడీ తెలంగాణకు వస్తున్నారని, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఈ కార్యక్రమానికి హాజరు కావల్సి ఉందని కోర్టుకు విన్నవించుకున్నారు. మరో వైపు పదవ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో ఈ నెల 4న వరంగల్ సీపీ మీడియాతో చేసిన వ్యాఖ్యలను కూడా సంజయ్ తరుపు లాయర్లు కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఇది పేపర్ లీక్ కాదని స్వయంగా సీపీ ప్రకటించిన వీడియోలను సైతం న్యాయవాదులు కోర్టుకు సమర్పించారు. 4న ఇది పేపర్ లీక్ కిందకు రాదని ప్రకటించిన పోలీసులు 5వ తేదీన ఈ కేసులో బండి సంజయ్‌ను ఏ1గా ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్న వాట్సాప్ చాట్ సమయాన్ని సైతం కోర్టు దృష్టికి తెచ్చిన లాయర్లు పరీక్ష ముగిసే సమయంలో బండి సంజయ్ సెల్ ఫోన్‌కు వచ్చిన పేపర్ లీక్ ఎలా అవుతుందని, ఇందులో కుట్ర కోణం ఏముందని వాదించారు.మరో వైపు ప్రభుత్వం తరుపున కూడా లాయర్లు అదే స్థాయిలో వాదనలు వినిపించారు. ఈ దశలో బండి సంజయ్‌కు బెయిల్ ఇస్తే కేసులో సాక్ష్యాలు తారుమారయ్యే అవకాశం ఉందని వాదించారు. ఈ కేసులో ఆయన ఫోన్ కూడా మిస్ అయిందని, దాని ఆధారంగా మరింత సమాచారం బయటకు రావాల్సి ఉందని వాదించారు. బండి సంజయ్‌ను పోలీసు కస్టడీకి ఇస్తే తప్ప ఈ కేసులో పూర్తి ఆదారాలు బయటకు వచ్చే అవకాశాలు లేవని వాదించారు. కాగా ఇస్తే బెయిల్ అయినా ఇవ్వండి లేదా తమ బెయిల్ పిటిషన్‌ను కొట్టివేయండి తప్ప వాయిదా మాత్రం వేయవద్దని సంజయ్ వైపు లాయర్లు కోర్టుకు విన్నవించుకున్నారు. వరుసగా కోర్టుకు మూడు రోజుల పాటు సెలవులు ఉన్న నేపథ్యంలో ఈ పిటిషన్ తీర్పును వాయిదా వేయవద్దని కోరారు. ఇక్కడ బెయిల్ పిటిషన్ కొట్టివేస్తే తమకు హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్నందున ఏదో ఒక నిర్ణయం ఈ రోజే ప్రకటించాలని న్యాయవాదులు పట్టుబట్టడంతో తీర్పును రాత్రి పది గంటల వరకు వాయిదా వేసిన కోర్టు 10:06 గంటల సమయంలో తన కీలక తీర్పును వెల్లడించింది.రూ. 20వేల పూచికత్తుతో ఇద్దరు వ్యక్తులు జామిన్‌లుగా ఉండాలని, ఈ కేసు విచారణలో బండి సంజయ్ పోలీసులకు పూర్తిగా సహకరించాలని, దేశం విడిచి వెళ్లవద్దన్న షరతులతో కూడిన బెయిల్‌ను జిల్లా న్యాయస్థానం మంజూరు చేసింది. బండి సంజయ్‌కు బెయిల్ మంజూరు చేస్తూ హన్మకొండ కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ బెయిల్ పత్రాలు మాత్రం శుక్రవారం కరీంనగర్ జైలుకు చేరనున్నాయి. ఈ కేసులో రాత్రి 10:06 గంటలకు న్యాయమూర్తి సంజయ్‌కు బెయిల్ మంజూరు చేయగా కోర్టు పత్రాలు అర్ధరాత్రి తర్వాతే సంజయ్ తరుపు లాయర్లకు అందే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నానికి బండి సంజయ్ జైలు నుండి విడుదల కానున్నారు.



గురువారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ విజయ్ చౌక్ వరకు నిర్వహించిన 'తిరంగా మార్చ్' దృశ్యం

## పచ్చదనం నిండిన ఆరోగ్య తెలంగాణ

### సిఎం కెసిఆర్ ఆకాంక్ష



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్6:** ప్రజారోగ్య పరిరక్షణ,వైద్యారోగ్య రంగాభివృద్ధి దిశ గా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పటిష్టమైన చర్యల తో నేడు తెలంగాణ రాష్ట్రం 'ఆరోగ్య తెలంగాణ'గా అవతరించిందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖరరావు అన్నారు. పచ్చని పంటలు చక్కని వాతావరణంతో ప్రకృతి రమణీయతతో అలరారు తున్న తెలంగాణలో రాష్ట్ర ప్రజలంతా ఆయురా రోగ్యాలతో జీవించాలని 'ప్రపంచఆరోగ్య దినోత్స వం'(ఏప్రిల్ 7) సందర్భంగా సిఎం కెసిఆర్ ఆకాం క్షించారు. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ సాధిం చిన పురోగతిని,అమలు చేస్తున్న పలు పథకాలను తద్వారా ప్రజలకు అందుతున్న వైద్యం, మెరుగు పడుతున్న ప్రజల ఆరోగ్యం గురించి సిఎం కెసిఆర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే కరువైన నాటి ఉమ్మడి పాలన నాటి గడ్డు పరిస్థితుల నుంచి నేడు తెలంగాణలో జిల్లాకో వైద్య విద్యా,పారా మెడికల్,నర్సింగ్ కాలేజీలను స్థాపించుకునే దశకు చేరుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం వైద్యారోగ్య రంగంలో సాధించిన ప్రగతి దేశంలోని ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని సిఎం అన్నారు. మెడికల్ కాలేజీల సీట్లు భారీగా పెంపు,ప్రభుత్వ దవాఖానలు,మెడికల్,నర్సింగ్ కాలేజీల్లో అవసరాలకు అనుగుణంగా సిబ్బంది నియామకం చేపట్టడం ద్వారా వైద్యం సామాన్యుడికి చేరువయిందన్నారు. సాధారణ బెడ్లు,ఆక్సిజన్ బెడ్లు,వెంటిలేటర్ బెడ్ల సంఖ్య పెంపు, ప్రతి ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరికరాలు,మందులు, ల్యాబో రేటరీల ఏర్పాటుతో ప్రజావైద్యంలో గుణాత్మక మార్పు చోటు చేసుకున్నదన్నారు. హైదరాబాద్ సహా వరంగల్ లాంటి ముఖ్యపట్టణాల్లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్ల(టిమ్స్) నిర్మాణంతో ప్రభుత్వ వైద్య సేవల్లో కార్పొరేట్ వైద్యం అందబోతున్నదన్నారు. హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పటల్‌ను అదనంగా 2500 పడకలతో విస్తరించడంతో పాటు వరంగల్‌లో అన్ని వైద్య సదుపాయాలు ఒకేచోట లభ్యమయ్యే విధంగా మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నట్లు సిఎం తెలిపారు. నాణ్యమైన వైద్యసేవలు,వైద్య సదుపాయాల విస్తరణ, నిరంతర పర్యవేక్షణతో పాటు దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకునుఇ అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమ పథకాలు,కెసిఆర్ కిట్,కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లు,ఆరోగ్య లక్ష్మి, అమ్మ ఒడి, ఆరోగ్య మహిళ(ప్రత్యేక మహిళా క్లీనిక్‌లు) వంటి పథకాలు తెలంగాణ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక భాగస్వామ్యం వహిస్తున్నాయని సిఎం తెలిపారు. అజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన హెల్త్ ఫిట్‌నెస్ కాంపెయిన్‌లో 3 కేటగిరీల్లో అవార్డులు ప్రకటించగా, తెలంగాణ రాష్ట్రం 3 కేటగిరిల్లోనూ అవార్డులు సాధించడంతో పాటు నీతి అయోగ్ విడుదల చేసిన 4వ ఆరోగ్య సూచీల్లో 3 స్థానాన్ని సాధించిన విషయాన్ని సిఎం కెసిఆర్ గుర్తు చేసుకున్నారు.అదే విధంగా కేంద్ర ఆర్థిక సర్వే 2022-23 ప్రకారం దక్షిణ భారతదేశంలో ప్రజావైద్యంపై చేస్తున్న ఖర్చులో ప్రభుత్వ వాటా ఎక్కువగా ఉన్న రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం 2వ స్థానంలో నిలవడంతో పాటు,వైద్యం కోసం చేసే ఖర్చులో ప్రజలపై తక్కువ భారం పడుతున్న రాష్ట్రాల్లో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం 3వ స్థానంలో నిలవడం... ప్రజారోగ్యంపై ప్రభుత్వానికున్న నిబద్ధతను స్పష్టం చేస్తున్నదని తెలిపారు.

## వారం - వర్జ్యం

7-4-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
పాడ్యమి ఉ.09-59; చిత్త మ.01-23
వర్జ్యం రా.07-04 ల 08-41
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం. వ్యాపారులకు పోటీ అధికం.

**వృషభం:** రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**సింహం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** విద్యార్థులకు శ్రమ అధికం. వృత్తి రంగాల్లో వున్నవారికి రుణాలు లభిస్తాయి.

**తుల:** విద్యార్థులకు విజయం లభిస్తుంది. శత్రువులపై విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగులకు ధన లాభం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**ధనుస్సు:** సోమరితనం దరిచేరనివ్వకండి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**మకరం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కుంభం:** ప్రయాణం లాభిస్తుంది. కోర్టు వ్యవహారాలకు హాజరు కావాల్సి వస్తుంది.

**మీనం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. వ్యాపారులకు పోటీ ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ఈటలకు నోటీసులు

≫ రాజేందర్ స్పందించారు. విచారణకు రావాలని పోలీసుల నుంచి నోటీసులు అందాయని.. తమ న్యాయవాదులతో మాట్లాడి తదుపరి నిర్ణయం తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. పదో తరగతి హిందీ ప్రశ్నపత్రం లీకేజీకి సంబంధించిన రిమాండ్ రిపోర్టులో బండి సంజయ్ నిందితుడు నెం.1గా,రెండో నిందితుడిగా బూర ప్రశాంత్ ఉన్నారు. కాగా రెండో నిందితుడైన ప్రశాంత్ ఇటు బండి సంజయ్‌తో పాటు ఈటల రాజేందర్‌కు,ఆయన ఇద్దరు పిఏలైన రాజు,నరేంద్రలకు కూడా హిందీ ప్రశ్న పత్రం వాట్సాప్ ద్వారా పంపాడు. దీంతో వారి పేర్లను కూడా రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఈటలకు నోటీసు జారీ చేశారు. ఆయన స్టేట్ మెంట్‌ను పోలీసులు నమోదు చేయనున్నారు. ఇదిలా ఉండగా, ముందస్తు షెడ్యూల్ కార్యక్రమాల కారణంగా 7వ తేదీన హాజరు కాలేనని, ఈనెల 10న హాజరవుతానని తెలియజేస్తూ వరంగల్ డీసీపీకి ఈటల లేఖ రాశారు.

## రూ.15 కోట్లు ఇచ్చా..

≫ పిళ్లై వాటిని నలుపు రంగు రేంజ్ రోవర్ స్పోర్ట్స్ మోడల్(రిజిస్ట్రేషన్ నెంబర్ 6060)లో పెట్టారని చెప్పారు.ఆ కారు విండ్‌షీల్డ్‌పై ఎమ్మెల్సీ అనే స్టిక్కర్ కూడా ఉందని తెలిపారు. ఆ సమయానికి ఆ కారు టిఆర్ఎస్ పార్టీ ఆఫీసు పార్కింగ్ ప్రాంతంలో ఉందని అన్నారు. ఆ బిఆర్ఎస్ నేతకు,తనకు మధ్య జరిగిన చాట్ తన వద్ద ఉందని వెల్లడించారు. చాట్ స్క్రీన్ షాట్ల ద్వారా ఆమ్ ఆద్మీపార్టీ-టిఆర్ఎస్ మధ్య ఉన్న ఆర్థిక,వ్యాపార బంధాలు స్పష్టమవుతున్నాయని పేర్కొన్నారు. త్వరలోనే ఈ చాట్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. డబ్బు అందుకున్న బిఆర్ఎస్ నేత చేసిన చాట్ స్క్రీన్ షాట్లు కూడా ఉన్నాయని వివరించారు. చాట్ స్క్రీన్ షాట్లు కేవలం స్టార్టర్లు మాత్రమేనని, అసలుకథ ఇంకా చాలా ఉందని వెల్లడించారు. తాను మాట్లాడే ప్రతిమాటకు తనదగ్గర సాక్ష్యాలు,ఆధారాలు ఉన్నాయని,అవసరమైతే నార్కో అనాలిసిస్,పాలీగ్రాఫ్ టెస్టులను ఎదుర్కోవడానికి కూడా తాను సిద్ధమని సుకేశ్ చంద్రశేఖర్ అన్నారు. కేజ్రీవాల్ అవినీతి బండారం మొత్తం బయటపడుతుందని వ్యాఖ్యానించారు.

## పెనువిషాదం!

≫ ఊపిరాడక ప్రాణాలు విడిచాడు. వారం పది రోజులు నిర్వహించాల్సిన జాతరను కేవలం మూడు రోజుల నిర్వహిస్తామని అధికారులు ప్రకటించడంతో తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో సలేశ్వరం లింగమయ్య సన్నిధిలో పెనువిషాదం చోటు చేసుకుంది. లింగమయ్యను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు రద్దీని చూసి స్వామివారిని దర్శించుకోకుండానే వెనుదిరిగి వెళ్లిపోయారు. వరుసగా మూడు రోజులు సెలవుదినాలు కావడంతో భక్తులు పెరిగే అవకాశం ఉందని అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# వైభవంగా హనుమాన్ శోభయాత్ర

**రామమందిరంలో ప్రత్యేక పూజలు చేసిన కమిషనర్ సి.వి.ఆనంద్**

**భారీగా తరలివచ్చిన హనుమాన్ భక్తులు**



**హైదరాబాద్ (గోషామహల్), ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** హన్‌మాన్ జయంతిన్ని పురస్కరించుకుని విశ్వ హిందూ పరిషత్,తెలంగాణ భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గురువారం చారిత్రాత్మకమైన గౌలిగూడ రామమందిరం నుంచి వీరహన్‌మాన్ శోభయాత్రను భజరంగ్‌దళ్ అఖిల భారత సంయోజక్ నీరజ్ దోనేరియా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం ధర్మం సంస్కృతి సంప్రదాయాలను సంరక్షించడానికి విశ్వహిందూ పరిషత్ 1964 నుండి విశేష ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రస్తుతం దేశంలో అనేక రకాల సమస్యలు ఉన్నాయని, సమస్యలన్నిటికి పరిష్కారం హిందుత్వం ఒకటే పరిష్కారమన్నారు.హిందూ దుందుబి మోగించాలని,హిందు యువకులు శక్తివంతులు కావాలని,దేశంలో ఎక్కడ ఆరాచకాలు,జరిగిన దుర్మార్గాలు జరిగిన తీవ్రవాదం పెరిగిపోయిన వాటిని ఎదుర్కొవడానికి యువకులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. రానున్న రోజుల్లో శౌర్యజాగరణ యాత్ర ద్వారా దేశంలోని, ప్రతిగ్రామంలో యువ కులను చైతన్య వంతం చేయాలన్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ హనుమాన్ జయంతి అందరిలో సమసమాజ భావన నిర్మాణం చేయడానికి అనేక సంవత్సరాలుగా ఈ యాత్రని విశ్వహిందూ పరిషత్ కొనసాగిస్తుందన్నారు.భాగ్యనగరంలో హిందువులు ఎదుర్కొంటున్న అన్నింటికి పరిష్కార మార్గం హిందు చైతన్యమేనన్నారు.తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి ముడుపు యాదిరెడ్డి, ఉపాధ్యక్షులు మేడిపల్లి మోహన్‌రావు,సురేందర్ రెడ్డి, పండరినాథ్,రామరాజు,విరేశ లింగం, కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ రామమందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామమందిరం నుంచి బయలు దేరిన బైక్ శోభయాత్ర పుత్లీబౌలి,కోఠి ఆంధ్రాబ్యాంకు చౌరస్తా,రాంకోఠి సావర్కర్ విగ్రహం మీదుగా నారాయణగూడ చౌరస్తా, దీపక్ టాకీస్ మీదుగా, చిక్కడపల్లి, ఆర్‌టిసి క్రాస్‌రోడ్డు, అశోక్‌నగర్‌బైబిల్ హౌజ్, మహంకాళీదేవాలయం,ప్యారడైజ్‌ల మీదుగా తాడ్‌బన్ హన్‌మాన్ మందిరం వరకు శోభయాత్ర కొనసాగింది. హనుమాన్ శోభయాత్ర ఊరేగింపు అడుగుడుగునా భారీ పోలీసు బలగాల మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసింది. హనుమంతుడి ప్రతిమలను వాహనాలపై ఆలకరించుకుని జైశ్రీరామ్, జైశ్రీరామ్ అంటూ చిన్నారులు, పెద్ద జయజయకారాల మధ్య శోభ యాత్రలో పాతనగరంతో పాటు గోషామహల్, నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాలలోని పలు వాడలలో నుంచి యువకులు, కాషాయ జెండాలను పట్టుకుని ద్విచక్రవాహనాలపై వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.ముందు జాగ్రత్త చర్యగా అడుగుడుగునా భారీ పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు.స్వయంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ శోభయాత్రను పర్యవేక్షించారు. డిసిపిలు,టాస్క్‌ఫోర్స్ బలగాలతో పాటు ట్రాఫిక్‌పోలీసులు, ఏసిపిలు, సిఐలు, ఎస్‌ఐలు తమ సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు.

**పలుచోట్ల స్వాగత వేదికలు**

హనుమాన్ జయంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలి వస్తున్న శోభయాత్ర స్వాగతం పలికారు. జైశ్రీరాం, జైశ్రీరాం అంటూ నినాదాలతో ఈ ప్రాంతం పూర్తిగా దద్దరిల్లి పలికారు.రకరకాలైన భాజభంత్రీలతో యువకుల కేరింతలు, నృత్యాలు ఊరేగింపులో అట్టహాసంగా కనిపించాయి.అదే విధంగా రహదారుల ఇరువైపుల్లా పలు స్వచ్ఛందసంస్థలు ప్రసాదాలు, మంచినీటి ప్యాకెట్లను భక్తులకు అందచేశారు.భక్తుల సౌకర్యార్థం,పోలీసు,జిహెచ్‌ఎంసి,జలమండలి,విద్యుత్,వైద్య తదితర విభాగాలు ప్రత్యేకంగా శిభిరాలను ఏర్పాటు చేశాయి.ఇందులో ముఖ్యంగా జలమండలి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి సౌకర్యం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడింది. పోలీసుశాఖ కూడా పెద్ద ఎత్తున్న సిబ్బందిని మోహరింపచేసి ఊరేగింపులో సంఘ విద్రోహక శక్తులు చొరబడికుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

# నాలుగు దశాబ్దాలుగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న బిజెపి



**ఎంతో మంది నాయకులు తూటాలకు బలయ్యారు..**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్‌కుమార్**

**కరీంనగర్ జైల్ నుంచి లేఖ విడుదల చేసిన సంజయ్**

**కరీంనగర్, ప్రభాతవార్త :** బిజెపి పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ జిల్లా కేంద్ర కారాగారం నుండి లేఖ విడుదల చేశారు. ముందుగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. బిజెపి స్థాపించి నేటికి 43 ఏళ్లయ్యిందని, ఈ నాలుగు దశాబ్దాల కాలంలో బిజెపి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొందన్నారు. పార్టీ కోసం ఎంతో మంది తమ జీవితాలనే త్యాగం ఏశారని, మరెందరో తమ ప్రాణాలను అర్పించారన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ మొదలు వాజ్‌పేయి వరకు ఎంతో మంది మహా నేతలు తమ సర్వస్వాన్ని పార్టీ కోసం ధారపోశారన్నారు.
మన రాష్ట్రంలో డిఎన్ రెడ్డి మొదలు చలపతి రావు, రామారావు, టైగర్ నరేంద్ర లాంటి ఎంతో మంది జీవిత కాలమంతా పార్టీ కోసం పనిచేశారన్నారు. జితేందర్ రెడ్డి లాంటి వాళ్లు నక్సలైట్లకు ఎదురొడ్డి పార్టీ కోసం పనిచేసి తూటాలకు బలయ్యారన్నారు. ఎంతో మంది నేలను ఏళ్ల తరబడి జైళ్లో పెట్టినా వారు అదరలేదు.. బెదరలేదని, సిద్ధాంతం కోసం, ప్రజల కోసం పోరాడారని అన్నారు. మిగిలిన రాజకీయ పార్టీల మాదిరిగా బిజెపికి అధికారం ఒక్కటే లక్ష్యం కాదన్నారు. మహోన్నతమైన భారతీయ సమాజం నిర్మాణమే బిజెపి అంతిమ లక్ష్యం అన్నారు. స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి చెప్పినట్లుగా ఆ లక్ష్య సాధన కోసం జీవితకాలం పట్టినా ఫరవాలేదన్నారు. చివరకు ప్రాణం పోయినా ఫర్వాలేదని, వచ్చే జన్మలోనూ ఆ లక్ష్య సాధన కోసమే పనిచేద్దామని పార్టీ శ్రేణులకు బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే గిట్టని పార్టీలు, పాలకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని మనమీద ఎన్నో కుట్రలు, కుతంత్రాలకు ఒడిగడతాయని, తనపై మోపిన పేపర్ లీకేజీ కేసు ఆ కుట్రలో భాగమే అన్నారు. టిఎస్‌పిఎస్‌సి లీకేజీలో వైఫల్యాలను, ప్రభుత్వ తప్పిదాలను, ఐటి శాఖ మంత్రిగా ఉన్న కెసిఆర్ కుమారుడి పాత్రను ఎత్తి చూపుతూ 30 లక్షల మంది నిరుద్యోగుల కుటుంబాల పక్షాన గళమెత్తుతూ అలుపెరుగకుండా బిజెపి చేస్తున్న ఉద్యమాలను నిలువరిచేందుకు, కార్యకర్తలను నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకే కెసిఆర్ ప్రభుత్వం తమపై టెన్త్ పేపర్‌లీకేజీ కుట్రకేసు మోపి జైలుకు పంపిందన్నారు.

# ప్రభుత్వానికి ఎలాంటి ఎమోషన్స్ లేవు..

**బిఆర్ఎస్‌కు బలగం సినిమా చూపించాలి**

**కరీంనగర్ ఎంపి బండి సంజయ్ భార్య అపర్ణ**



మీడియాతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ భార్య అపర్ణ

**కరీంనగర్, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఎమోషన్స్ లేవని, మానవ సంబంధాల విలువ తెలియాలంటే బలగం సినిమా చూపించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ భార్య అపర్ణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ జిల్లా జైలులో ఉన్న బండి సంజయ్‌ను ఆమె ములాఖత్ ద్వారా కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తాను జైలులో ఉన్న సంజయ్‌ను కలిసినప్పుడు తన వెన్నంటి నడుస్తున్న కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోడి పర్యటన సక్సెస్ చేయాలని కోరడంతో పాటు రాష్ట్రంలోని 35 లక్షల మంది నిరుద్యోగుల కోసం పోరాటం చేస్తున్నానని సంజయ్ ఉద్వేగభరితంగా మాట్లాడారని అపర్ణ తెలిపారు. అంతిమంగా గెలిచేది న్యాయమేనని, తప్పకుండా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేయడంతో పాటు ప్రజా సంక్షేమం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న బిజెపి కార్యకర్తలందరిని సంజయ్ అభినందించారన్నారు. బండి సంజయన్‌ను కలిసిన వారిలో ఆయన పెద్దన్న బండి శ్రవణ్, కరీంనగర్ లోక్‌సభ ఇంఛార్జి బోయినపల్లి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమొద్దు

**ఇది కార్పొరేట్లకు సహకరించే కుట్ర**

**మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్**

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** తెలంగాణలో పరీక్ష పేపర్ లీకుల వరుస ఘటనలు నిరుద్యో గుల్లో, విద్యార్థుల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నాయని మావోయిస్టు తెలంగాణ కమిటి ఆందోళన వ్యక్తం చేసింది. కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాయడంలో భాగంగానే విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించింది. ఈ మేరకు మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరిట మీడియాకు గురువారం పత్రికా ప్రకటన అందింది. మొన్న టీఎస్‌పీఎస్సి గ్రూప్-1 ప్రిలిమ్స్ పేపర్స్ లీకు, నిన్న పదో తరగతి తెలుగు పరీక్ష పేపర్ లీకు, నేడు హింది పరీక్ష పేపర్ లీకు, ఉట్నూర్‌లో పదో తరగతి జవాబు పత్రాల మాయం ఇలా రోజుకొక్కటి చొప్పున లీకులు జరుగుతున్నా పట్టించుకోకుండా నిరుద్యోగులు, విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేస్తున్నారని ఆరోపించింది. గ్రూప్-1 ప్రిలిమ్స్ సహా మొత్తం ఆరు పరీక్షలకు సంబంధించిన 15 ప్రశ్నాపత్రాలు లీక్ అయిన విషయాన్ని సిట్ తన విచారణలో తేల్చి చెప్పిన విషయాన్ని ఆ పార్టీ గుర్తుచేసింది.ఇంతా భారీ స్థాయిలో ప్రశ్న పత్రాల లీకేజి, పదో తరగతి ప్రశ్న పత్రాలు వరుసగా లీక్ అవుతుండడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా బాధ్యత రాహిత్యం, అలసత్వానికి ప్రదర్శిస్తుందని ఆరోపించింది. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే నిరుద్యోగ సమస్య తీరుతుందని తెలంగాణ ఉద్యమంలో ఎందరో విద్యార్థులు ప్రాణత్యాగం చేశారని, అనేక మంది కేసులపాలై జైలుకెళ్లడమే కాక లాఠీ చార్జీలకు తూటాల దెబ్బలకు ఎదురొడ్డి పోరాడారని గుర్తు చేసింది. ప్రజల వీరోచిత పోరాటాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ ఏర్పడినప్పటికి తెలంగాణ వచ్చాక నిరుద్యోగ సమస్య మరింత పెరిగిందే కాని తగ్గలేదని ఆవేదన వ్యక్తం చేసింది. తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉండగా ఎన్నికల గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో 80 వేల ఉద్యోగాలు ఇస్తామని కేసీఆర్ మోస పూరిత ప్రకటన చేసి ఇప్పటికి నోటిఫికేషన్లు ప్రకటించకుండా కాలం గడుపుతున్నాయని విమర్శించింది. ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వ్రాసి అర్హత సాధించిన నాలుగు లక్షల మంది విద్యార్థులు టీఆర్టి నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్న విషయం ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేసింది. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశ్న పత్రాలు, పదో తరగతి తెలుగు ప్రశ్న పత్రం లీక్ కావడం, హింది ప్రశ్న పత్రాలు లీకు కావడం పరీక్ష రాసిన జవాబు పత్రాల బండిల్స్ పోవడం అనే వరుస సంఘటనలు ప్రభుత్వ రంగ విద్యాలయాలపై బీఆర్ఎస్ ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతుందని ఆ పార్టీ ఆరోపిచింది. టీఎస్ పిఎస్సి నిర్వహించిన పరీక్షలలో ఎన్నో ఆశలు పెట్టుకున్న నిరుద్యో గులకు లీకేజి వ్యవహారం నివాశ నిస్పృహాలకు దారితీసిందని ఆ ప్రకటనలో పేర్కొంది. తెలంగాణ సమాజాన్నే గందరగోళ పరుస్తున్న ఈ ఘటనలపై ప్రభుత్వం యొక్క కనీస జవాబుదారి తనం లేకపోగా ప్రశ్న పత్రాలు లీక్ అవడం అనేది సాధారణ మైందే అంటు నిర్లజ్జగా ప్రకటిం చుకోవడం సిగ్గుచేటని విమర్శించింది.
పేపర్ లీకుల వ్యవహారంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి అసలైన దోషులను కఠినంగా శిక్షించే వరకు విద్యార్థులు, నిరుద్యోగ యువత పోరాడాలని ఆ పార్టీ పిలుపునిచ్చింది.

# నిజామాబాద్ జిల్లాలో దారుణం!

**300 మంది గ్రామ బహిష్కరణ.. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి న్యాయం చేయాలని విజ్ఞప్తి**

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** నిజామాబాద్ జిల్లాలో అత్యంత దారుణ సంఘటన చోటుచేసుకుంది. ఒకరు, ఇద్దరు కాదు ఏకంగా 300 మందిని గ్రామం నుంచి వెలివేశారు. దీంతో జిల్లా వ్యాప్తంగా కలకలం సృష్టించిన ఈ సంఘటనపై పూర్తి వివరాల్లో వెళ్తే..వేల్పూరు మండలం రామన్నపేట గ్రామం పరిధిలోని సుమారు 300 మంది ముదిరాజ్‌లను సంఘ బహిష్కరణ చేశారంటూ నిజామాబాద్ ప్రెస్‌క్లబ్‌లో సంఘం ప్రతినిధులు లింబాద్రి, రుక్మిణిలు వెల్లడించారు. రామన్నపేట గ్రామంలోని కప్పలవాగు నుంచి సంగేమ్ కిషన్ తండ్రి రాజన్న అనే వ్యక్తి ఇసుకను అక్రమంగా జెసిబితో లోడింగ్ చేస్తూ ట్రాక్టర్లతో పాటు భారీ వాహనాలతో తరలిస్తున్నారని తెలిపారు. దీని వల్ల తమవారు ప్రమాదాలకు గురవుతున్నారని,ముదిరాజ్‌లు నివసించే గల్లీ నుంచి ఇసుకను తరలించవద్దని అధికారులను కోరడంతో తమను గ్రామ బహిష్కరణ చేశారని వాపోయారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**రెవిన్యూ (భూ సేకరణ) శాఖ**

**ఫారం-VII**

కలెక్టర్/సంయుక్త కలెక్టర్/స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)/స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ) (చట్టం-30/2013)లోని సెక్షన్ 19(1) లోని సబ్ రూల్-(1) రూల్ 25 ప్రకారం)

**రూఢీ ప్రకటన**

కలెక్టర్ ఫైల్ నెం.జ/450/2022 — తేది: 03.04.2023
నెం.బి/214/2022 — తేది: 23.03.2023
[illegible] 11/2023 — తేది: 03.04.2023

[illegible]

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |

(నెం.చట్టం 30/2013)లోని 15వ విభాగం ననుసరించి నిర్దీత గడువులోపల ఎటువంటి అభ్యంతరములు రానందున పై ఎగువ షెడ్యూల్ దాఖల భూములను ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించి పై రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టములోని 19(1) విభాగముననుసరించి జారీ చేయనైనది.
భూసేకరణకు తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజములు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూసేకరణ చేయు భూములు యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో కార్యాలయ పనివేళలలో రాజస్వ మండలాధికారి, భువనగిరి గారి కార్యాలయములో మరియు తహసీల్ కార్యాలయము, యాదగిరిగుట్ట మండలములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/- భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండలాధికారి, భువనగిరి — సం/-జిల్లా అదనపు కలెక్టర్ యాదాద్రి భువనగిరి — సం/-జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR. RO.NO: 25/LA/PP/Advt/Pub/2023-24



**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

TN No: 01/2023-2024/SE(WS)/EE-III(WS)/DB-III
Dt: 06.04.2023
No. of Works = 1 Value of Work - Rs.118.80 Lakhs
Downloading Starting Date: 07.04.2023
Tender Closing Date: 21.04.2023
Further Details at http://tender.apeprocurement.gov.in
O/o EE-III(WS) Cell No.81878 97599
For Commissioner



**తెలంగాణ ప్రభుత్వం**
**దేవాదాయ-ధర్మాదాయ శాఖ**

**శ్రీ జోగుళాంబా బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానము & శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానము**
అలంపూరు గ్రా॥ & మం॥ జోగుళాంబ గద్వాల జిల్లా
ఫోన్ నం. 08502-241327

**శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానము**
కాశీపురం గ్రా., అలంపూరు మం., జోగుళాంబ గద్వాల జిల్లా
ఫోన్ నం. 08502-241327

లేఖ నెం: 15, 3 & 4/E.O/SJBBSGD, SSNSD & SASD/2023 — తేది: 05.04.2023

**ఆలయముల వ్యవసాయ భూముల కౌలు బహిరంగ వేలము ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు & వ్యవసాయదారులకు తెలియజేయునది ఏమనగా పై తెలిపిన మూడు ఆలయములకు చెందిన సింగవరము, తక్కశిల, బుక్కాపురం, చందాపూర్ మరియు కాశీపురం గ్రామములందు గల వ్యవసాయ భూములు తేది: 17.04.2023 ఉ.10.00 గం.లకు అలంపూరు శ్రీ బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానము నందు మరియు అలంపూరు, ఇమాంపురం, భైరంపల్లి, చిన్నపోతులపాడు, భైరాపురం, కర్నూలు జిల్లా కల్లూరు, జి.శింగవరము గ్రామములందు గల వ్యవసాయ భూములు తేది: 18.04.2023 ఉ.10.00 గం.లకు అలంపూరు శ్రీ బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణము నందు బహిరంగ వేలము ద్వారా కౌలుకు ఇవ్వబడును. ఆసక్తి గలవారు ఒక సర్వే నంబరుకు రూ.50,000/- (అక్షరాల యాభై వేల రూపాయలు) చొప్పున డిపాజిట్ డి.డి. (The Executive Officer, SJBBS Temple, Alampur) రూపకముగా చెల్లించి ఇట్టి వేలములో పాల్గొనవచ్చును. ఇతర వివరములు మరియు వేలము షరతులకై ఫోన్ నం.08502-241327 లేదా దేవస్థాన కార్యాలయము నందు సంప్రదించగలరు.

DIPR.No.78-PP/CL/Advt/1/2023-24, తేది: 06.04.2023 — సం/- కార్యనిర్వహణాధికారి



**తెలంగాణ రాజ పత్రం**
**The Telangana Gazette**
**PART -1 EXTRAORDINARY PUBLISHED BY AUTHORITY**

District Gazette No.A3/07/2023 — తేది: 01.04.2023

రెవిన్యూ (భూసేకరణ) శాఖ
**కలెక్టర్, ఖమ్మం వారి రూఢీ ప్రకటన**
**ఫారం-VII**

(భూ సేకరణ పునరుపాది కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం - 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11 (1) మరియు సబ్-రూల్(1) ఆఫ్ రూల్ (19) అనుసరించి)

కలెక్టర్, ఖమ్మం ఫైల్ నెం.జి1/1027/2018 — తేది: 31.03.2023
ఆర్.డి.ఓ., ఖమ్మం ఫైల్ నెం. సి1/4690/2018 — తేది: 27.03.2023

తెలంగాణా ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, ఖమ్మం ఆదేశానుసారం ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలంలో ఖమ్మం గ్రామము, చింతకాని మండలంలో చింతకాని గ్రామము మరియు ఎర్రుపాలెం మండలంలో రేమిడిచెర్ల గ్రామములో గల మొత్తము విస్తీర్ణం య.2.20¼ గుంటలు ఈ దిగువ చూపిన భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా కొండపల్లి నుండి కాజీపేట సెక్షన్ మధ్య మూడవ లైన్ నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినైనది.
కావున ఈ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలంలో ఖమ్మం గ్రామము, చింతకాని మండలంలో చింతకాని గ్రామము మరియు ఎర్రుపాలెం మండలంలో రేమిడిచెర్ల గ్రామములో గల మొత్తము విస్తీర్ణం య.2.20 ¼ గుంటలు భూమి ఈ క్రింద చూపిన విధంగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

**షెడ్యూల్**

గ్రామము: ఖమ్మం — మండలం: ఖమ్మం అర్బన్ — జిల్లా: ఖమ్మం

| క్ర. సం | 2 | 3 | 4 | 5 | 6 | భూమి పట్టాదారు,/ తండ్రి పేరు లేదా ఇతర పేరు భూమి అనుభవదారు, ఆసకిదారు పేరు మరియు తండ్రి పేరు | 8 | హద్దులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |

గ్రామము: చింతకాని — మండలం: చింతకాని — జిల్లా: ఖమ్మం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |

గ్రామము: రేమిడిచెర్ల — మండలం: ఎర్రుపాలెం — జిల్లా: ఖమ్మం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |

[illegible]

DIPR No.: 18/LA/PP/ADVT/AGENCY/2023-24



**తెలంగాణ ప్రభుత్వం**
**రెవిన్యూ (భూ సేకరణ) శాఖ**

**రూఢీ ప్రకటన**
**ఫారం-7**

కలెక్టర్/సంయుక్త కలెక్టర్/స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)/స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ) (చట్టం-30/2013)లోని సెక్షన్ 19(1) లోని సబ్ రూల్-(1) రూల్ 25 ప్రకారం)

జి1/2974/2022 — తేది: 27.03.2023
ఫైల్ నెం. సి/04/2020 — తేది: 06.03.2023

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా, కట్టంగూర్ మండలం పరడ గ్రామంలో భూమి విస్తీర్ణం ఎ.6.16 గుం. భూమి ప్రజాప్రయోజనార్థం ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్ట్ యందుగల ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాలువ (U.S.L.I.S) డి-8 ఆర్.యం.సి. కి.మీ. 8.364 నుండి 8.480 మరియు 8.834 నుండి 9.089 మరియు 9.938 నుండి 10.027 మరియు 10.060 నుండి 10.523 వరకు కాలువ ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినారు.
కావున ఈ ప్రాజెక్టు క్రింద నల్లగొండ జిల్లా, కట్టంగూర్ మండలం ఈదులూరు గ్రామంలో విస్తీర్ణం ఎ.6.16 గుం.లు భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం రూఢీ ప్రకటన జారీచేయనైనది.

**షెడ్యూల్**

గ్రామము : పరడ — మండలం : కట్టంగూర్ — జిల్లా : నల్లగొండ

| క్ర. సంఖ్య | సర్వే నెం. | భూమి స్వభావం | ఖుష్కి /తరి | భూసేకరణలో పోవు విస్తీర్ణం ఎ.గుం. | భూమిని కోల్పోయే రైతు పేరు | నిర్మాణాలు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 287 | పట్టా | మెట్ట | 0.14 | [illegible] | 1 |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |

[illegible]

ప్రతిపాదిత భూసేకరణ తలపెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.
పై విషయములో తెలుపబడిన భూసేకరణ చేయబడు భూమి యొక్క ప్లాన్ ఏదేని పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో ప్రత్యేక ఉప కలెక్టర్, ఆర్ & ఆర్ & ఎల్.ఏ., యూనిట్-2, నల్లగొండ కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ భూ.సే., ఆర్ & ఆర్ & ఎల్.ఏ యూనిట్-2, నల్లగొండ — సం/-అదనపు కలెక్టర్ నల్లగొండ — సం/-జిల్లా కలెక్టర్ నల్లగొండ

DIPR. RO.NO: 15/LA/PP/Advt/Pub/2023-24



**తెలంగాణ ప్రభుత్వం**
**ఫారం-VII**

**రూఢీ ప్రకటన (Declaration)**

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

G2/1125/2022 — తేది: 16.03.2023.
గజిట్ నం.21/23

నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని అయ్యవారిపల్లి గ్రామము వద్ద ప్యాకేజి నెం.30 ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అప్పంపేట బ్రాంచి కెనాల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.25.00గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అప్పంపేట బ్రాంచి కెనాల్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥ 25.00 గుం॥ భూమి ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అప్పంపేట బ్రాంచి కెనాల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారంగా గలవు.

గ్రామము : అయ్యవారిపల్లి — మండలం : ఉప్పునుంతల — జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్. డి. | పట్టా/ ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/ | భూ సేకరణకు ప్రతిపాదించిన | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |

మొత్తం 25.00

[illegible]

DIPR.RO.No: 14/LA/PP/Advt/Pub/2023-24

వార్త

ప్రకృతి ఒక విధంగాను, విజ్ఞానం మరొక విధంగాను ఎప్పుడూ, ఏనాడూ పొరపాటున కూడా చెప్పవు.

-ఎడ్మండ్ బర్క్

## ఉపేక్షిస్తే ఉపద్రవమే!


కాలానుగుణంగా చోటుచేసుకుంటున్న మార్పులు అవసరాలను ఎదుర్కొని పరిష్కారాలవైపు ఎలా అడుగులు వేయాలని రాజనీతిజ్ఞులు ఆలోచిస్తుంటే పరిష్కారంవైపు చూస్తూనే అందులో రాజకీయపరంగా ఎలా ప్రయోజనం పొందాలని రాజకీయ నాయకులు తపనపడుతుంటారు. ఇదేదో ఇప్పటికిప్పుడు ప్రారంభం కాలేదు. ఏనాటి నుంచో ఉన్నా తమ వ్యూహాలు, అభిప్రాయాలు ఆనాటి రాజకీయ నేతలు తమ అంతరంగాల్లోనే దాచుకొని విశాలహృదయంతో సమస్యలను పరిష్కారంవైపు అడుగులీడుతున్నట్లు కన్పించేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అధికారపక్షంలో ఉన్నవారిని ఇబ్బంది పెట్టేందుకు ప్రతిపక్ష నేతలు ప్రయత్నిస్తుంటే, అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలో ఉన్నవారిని ఇరుకున పెట్టేందుకు ఏ అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా మత్తు పదార్థాల వ్యాపారం రోజురోజుకు శృతిమించిపోతున్నది. ఈ వ్యాపార వినియోగాన్ని ఎలా ఉపయోగించుకోవాలని ఎవరికి వారు రాజకీయ కోణంలో ప్రయత్నం చేయడం దురదృష్టకరం. వాస్తవంగా చూసినా మాదకద్రవ్యాల వ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. రోజురోజుకు పెరిగిపోతున్నది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాల్లోకి ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదక ద్రవ్యాలు ప్రస్తుతం రెండు వేలకోట్ల టన్నుల వరకు సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనా. లక్షలాది కోట్ల వ్యాపారానికి ఎగబాకింది. ఇంకా విస్తరిస్తూనే ఉంది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అమ్మకాల జోరు పెరుగుతున్నది. డార్క్‌నెట్ ద్వారా డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠాలోని ఇద్దరు సభ్యులను ఇటీవల పోలీసులు పట్టుకున్నారు. డార్క్‌నెట్ ద్వారా దేశవ్యాప్తంగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని ఆర్డర్లు తీసుకొని క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్న విషయం వెలుగుచూసింది. పోలీసులకు దొరకకుండా విక్కర్ మీ యాప్, హాలిపాష్ లాంటి రకరకాల పేర్లతో తమ వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నారు. డ్రగ్స్ వినియోగంలో విద్యార్థులు ఎక్కువగా ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలడం ఆందోళన కలిగించే అంశం. కొరియర్ సంస్థలు ఖచ్చితంగా స్కానింగ్ యంత్రాలను ఏర్పాటుచేసి కవర్లను పరిశీలించి డ్రగ్స్ ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని నిబంధనలు ఉన్నా చాలా సంస్థలు పాటించే పరిస్థితుల్లో లేవు. హైదరాబాద్ నగరాన్ని తీసుకున్నా సరాసరి రోజు పదిలక్షలకుపైగా కొరియర్లు వస్తుంటాయని, వాటన్నింటిని స్కానింగ్ చేయడం ఆచరణ సాధ్యమయ్యేపని కాదనే వాదనను కొట్టివేయలేం. హైదరాబాద్‌కో, తెలంగాణకో కాదు. నేడు ప్రపంచవ్యాప్తంగా డ్రగ్స్ వ్యాపారం కొన్ని కొరియర్ల ద్వారా విస్తరిస్తున్నదనే వార్తలు వెలువడుతున్నాయి. మత్తుపదార్థాల నేరాలకు సంబంధించి ఐక్యరాజ్యసమితి కార్యాలయం (యుఎన్‌ఒడీసీ) ఇటీవల వెలువరించిన నివేదిక ప్రకారం డార్క్‌నెట్ విపణిలో తొంభైశాతంపైగా విక్రయాలు డ్రగ్స్‌కు సంబంధించినవే. ఇటీవల కాలంలో ఆకాశమార్గాన తీసుకురావడంలో కొన్ని ఇబ్బందులు ఎదురుకావడం, పెద్దఎత్తున తరలించడం సాధ్యంకాకపోవడంతో సముద్రాలు, డార్క్‌నెట్ ద్వారా మత్తుపదార్థాల అక్రమరవాణా పెరిగినట్లు అధికార వర్గాలు అంగీకరిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి దాడులు నిఘా పెరిగేకొద్దీ వారి నుంచి తప్పించుకునేందుకు ఈ మత్తు పదార్థాల వ్యాపారులు రకరకాల మార్గాలను అన్వేషిస్తున్నారు. అమెరికా, నెదర్లాండ్స్, పోలాండ్, ఇజ్రాయిల్, యునైటెడ్ కింగ్‌డమ్ తదితర దేశాలనుంచి డ్రగ్స్‌ను కొన్ని కొరియర్ సర్వీసుల ద్వారా భారత్‌లోకి పంపుతున్నారు. వాటిని అంతసులభంగా గుర్తించకుండా గుళికలు,పూసలు, బిళ్లలుగా మార్చి పాలపొడి, పౌడర్ డబ్బాల ద్వారా తరలిస్తున్నారు. ఇతర దేశాల్లో ఎలా ఉన్నా భారత్‌లో డ్రగ్స్ వ్యాపారం వినియోగం చేస్తూ పట్టుబడినప్పుడు చేసే హడావుడి, శ్రద్ధ ఆ తర్వాత కేసులు పరిశీలించి, పరిశోధించి పటిష్టమైన సాక్ష్యాలతో కోర్టులో రుజువు చేసి శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారు. అందుకే పట్టుబడి నామమాత్రపు శిక్షలతో జైలుకు వెళ్లిన వారు బయటకు వచ్చి అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. మొత్తం మీద ఈ రక్కసి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాఠశాలలకు విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువు తున్న బాల బాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారంటే ఏ స్థాయి వరకు వచ్చిందో ఊహించు కోవచ్చు. వాస్తవంగా చూస్తే ఈ పరిస్థితి ఇంత తీవ్రం కావడానికి పొగమంచులా విస్తరించడానికి కారకులెవరు? కారణం ఏమిటి? పరిశీలిస్తే ముందుగా ఇందులో తప్పు పట్టాల్సింది, నిందించాల్సింది కేంద్ర పాలకులను, ఆ తర్వాత రాష్ట్రపాలకులనే. అధికారంలో ఏ పార్టీ ఉన్నా నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు.రెండు, మూడు దశాబ్దాలుగా ఈ రక్కసి దేశంలో విస్తరి స్తుంటే నిఘా విభాగం అధికారులు ఏం చేస్తున్నట్లు? అసలు ఈ మత్తుమందు నిరోధించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం సంగతి దేవుడెరుగు. కనీసంరాష్ట్రాల్లో ఉన్న సంబంధిత శాఖల మధ్య పరస్పర సమన్వయం, సహకారాలలో లోపం డ్రగ్స్‌వ్యాపారులకు కలిసివస్తున్నది. అందుకే ఈ రక్కసిని కట్టడి చేసేందుకు రాష్ట్రాల సమన్వయంతో కేంద్ర ప్రభుత్వం నడుం బిగించాలి. సాంకేతిక మార్గాలను అన్వేషించాలి. వీటన్నింటి కంటే మించి చట్టాల్లో ఉన్న లోటుపాట్లను, లొసుగులను సవరించి అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా జాతి భారీ మూల్యం చెల్లించకతప్పదు. ఈ యజ్ఞంలో బాధ్యతంతా పాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు అందరూ కలిసికట్టుగా నడుం బిగించాలి.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పెంట్రో

పొరపాట్లు జీవితంలో ఒక భాగమే. విద్య,వ్యాపారం, క్రీడలు దేంట్లోనైనా మనం నేర్చుకునేది మన పొరపాట్ల నుండే.



బెటీ


# గృహహింస నివారణకు ఏదీ మార్గం?

**అవనిపైన ఉన్న అన్ని దేశాలలో నేడు స్త్రీలపై హింస నిత్యకృత్యమైంది. భారత్‌లో స్త్రీల పట్ల క్రైం రేటు అమెరికా లాంటి దేశాలతో పోలిస్తే తక్కువే అయినా, గృహహింస ను గుర్తించడంలో మన సమాజంలో చైతన్యం లోపించింది. ప్రేమ వల్లో, భయం వల్లో, భర్తను మార్చుకోవచ్చనో, ఎక్కడికి వెళ్లలేకనో స్త్రీలు తమ పట్ల జరుగుతున్న హింసపై పెదవి విప్పడం లేదు. కొన్నిసార్లు పిల్లల భవిష్యత్తు కోసం రాజీ పడుతున్నారు. 2005 నాటి గృహహింసా నిరోధక చట్టం ప్రకారం ఒక స్త్రీ తన భర్త బంధువులు,కుటుంబ సభ్యుల నుండి ఎదుర్కొనే భౌతిక, లైంగిక, ఆర్థిక, ఉద్రేకపూర్వక, మానసిక హింసను 'గృహ హింస'గా చెప్పవచ్చు.**



తండ ప్రభాకర్ గౌడ్

గృహహింస, లైంగిక వేధింపుల గురించి మాట్లాడటం చాలా కష్టమైన విషయం. కానీవీటి గురించి ఎలాగైనా మాట్లాడండి అంటారు మారిస్కాహార్గటే. ఇటీవల విడుదలైన 'ఉమెన్ అండ్ మెన్ ఇన్ ఇండియా -2022' సర్వే ఫలితాలను గమనిస్తే గృహహింస పట్ల మన సమాజం పాటిస్తున్న ఉద్దేశపూర్వక నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పవచ్చు. సర్వే ప్రకారం 2021లో మహిళలపై దాడులకు సంబంధించి దేశంలో నమోదైన కేసుల సంఖ్య 21.22 లక్షలు. ఇందులో భర్త, అతని బంధువుల నుండి వేధింపులు కేసులు 1,36,234, అత్యాచార ఘటనలు 31,677, కిడ్నాప్‌లు 75,369, లైంగిక వేధింపులు 89,200, వరకట్న వేధింపులు 13,508, నమోదైన మొత్తం కేసులలో రాష్ట్రాల వారీగా అసోం, తెలంగాణ, ఢిల్లీలు తొలి మూడు స్థానాలలో ఉన్నాయి. ఆలుమగలకు స్వర్గసీమగా ఉండాల్సిన గృహం నిత్యహింసతో నేడు నరకానికి నకలుగా మారుతోంది. అవనిపైన ఉన్న అన్ని దేశాలలో నేడు స్త్రీలపై హింస నిత్యకృత్యమైంది. భారత్‌లో స్త్రీల పట్ల క్రైం రేటు అమెరికా లాంటి దేశాలతో పోలిస్తే తక్కువే అయినా, గృహహింసను గుర్తించడంలో మన సమాజంలో చైతన్యం లోపించింది. ప్రేమ వల్లో, భయం వల్లో, భర్తను మార్చుకోవచ్చునో, ఎక్కడికి వెళ్లలేకనో స్త్రీలు తమ పట్ల జరుగుతున్న హింసపై పెదవి విప్పడం లేదు. కొన్నిసార్లు పిల్లల భవిష్యత్తు కోసం రాజీ పడుతున్నారు. 2005 నాటి గృహహింసా నిరోధక చట్టం ప్రకారం ఒక స్త్రీ తన భర్త బంధువులు,కుటుంబ సభ్యుల నుండి ఎదుర్కొనే భౌతిక, లైంగిక, ఆర్థిక, ఉద్రేకపూర్వక, మానసిక హింసను 'గృహ హింస'గా చెప్పవచ్చు. గృహహింసకు గురవుతున్న బాధితులకు భర్త, భర్తతరపు బంధువులు, కుటుంబ సభ్యులు,మాజీ భర్తలు లేదా భాగస్వాముల నుండి కష్టాలు, హింస ఎదురవుతున్నాయి. ఈ హింస అనేక రూపాలలో కనిపిస్తోంది. మొదట చిన్న చిన్న మాటల ద్వారా తిట్టడం, విమర్శించడం, తదుపరి నేరుగా గాయపరచడం, ఆరోగ్యాన్ని దెబ్బతీసేలా కొట్టడం, స్త్రీ భద్రతకు హాని కలిగించడం, శారీరక వైకల్యం ప్రాప్తించేలా కొట్టడం మానసిక వేధింపులు, లైంగిక దాడి, ఆసిడ్‌దాడులు, చేతిలో ఉన్న పరికరాలు, వస్తువులతో కొట్టడం, కాల్చడం, పరువు హత్యలు, అంతిమంగా చంపడం వరకు అనేక రూపాలలో గృహహింస కనిపిస్తుంది. రాజ్యాంగంలోని 14వ నిబంధన స్త్రీ, పురుషులు సమానులు అని చెబుతున్నా స్త్రీలపై హింస, ఆధిపత్యం తరాలుగా కొనసాగుతూనే ఉంది. దీనికి అనేక సామాజిక, చారిత్రక, సాంస్కృతిక ప్రవర్తనా పరమైన కారణాలున్నాయి. కోపం, దురుసుప్రవర్తన, ఆర్థిక ఇబ్బందులు, పేదరికం, స్త్రీ పురుష హోదాలో తేడాలు, భార్యను నియంత్రించాలనే స్వభావం, సారాయి, మద్యం, డ్రగ్స్ సేవించడం, పనిఒత్తిడి మానసిక కుంగుబాటు, వివాహేతర సంబంధాలు కుటుంబ పోషణ బాధ్యత వహించకపోవడం, భాగస్వామిపై నమ్మకం లేకపోవడం, తరాలుగా వస్తున్న పితృస్వామ్య ఆధిపత్య భావజాలం, భార్య తన మతాచారాలు పాటించలేదనే కారణం, కొడుకు కావాలనే కోరిక, వరకట్న సమస్య, పరువు హత్యలు, ఆస్తితగాదాలు, వారసత్వంపై తలెత్తే సమస్యలు, దత్తత సమస్యలు, వృద్ధాప్యంలో పోషణ సమస్య, అనారోగ్యానికై గురవడం, లాంటి అనేక కారణాల వల్ల స్త్రీలు గృహహింసకు గురవుతున్నారు. ఐక్యరాజ్యసమితి జనాభా నిధి ప్రకారం భారతీయ మహిళల్లో మూడింట రెండువంతుల మంది గృహహింసకు గురవుతున్నారు. దేశంలోని 15 నుండి 49 సంవత్సరాల మధ్య వయస్సుగల 70 శాతం మంది వివాహిత మహిళలు భర్తల చేతిలో దెబ్బలు తినడం, లైంగిక దాడులు గురవుతున్నారు. దేశంలోని 55 శాతం మంది మహిళలు గృహహింసకు గురవుతున్నారు. 1995



నైనాసాహ్ని తాందూర్ హత్యకేసు, ఇటీవలి న్యూఢిల్లీ, శ్రద్ధావాకర్ హత్య దేశంలోని గృహహింసపై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛా హక్కుకు విఘాతం కలగడంతో పాటు స్త్రీల మరణాలకు గృహహింస కారణమవుతుంది. భర్త, కుటుంబ సభ్యుల దాడులు, హింస వల్ల గాయలు కావడం, ఆస్పత్రులపాలు కావడం, వైకల్యం ప్రాప్తించడం, ఆరోగ్యం దెబ్బతినడం, పనికి వెళ్లలేకపోవడం, స్నేహితులకు దూరంకావడం, మానసిక కుంగుబాటు,హింసను మరచిపోవడానికి మద్యం, డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలకు అలవాటుపడటం, అసురక్షిత, అక్రమ లైంగిక సంబంధాలకు అలవాటుపడటం వంటి ప్రభావాలు కలుగుతున్నాయి. భారతీయ శిక్షాస్మృతిలోని 498ఎ కింద గృహహింస లేదా వరకట్నం వేధింపులు మొదలగు వానిపై ఒకే నివాసంలో ఉంటున్న భర్త, భర్తతరపు బంధువులపై బాధితులు కేసు పెట్టవచ్చు. 2018లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కేసులో కక్షిదారులుగా నేరారోపణలు ఎదుర్కొంటున్న భర్త తరపు బంధువులు, పెద్ద మనుషులపై భార్య కేసు వేసినట్లయితే వారు ప్రతి వాయిదాకు తప్పనిసరి రానవసరం లేదు. కేసులోని ప్రధాన నిందితుడు అన్ని నడపవచ్చు. 2005 నాటి గృహ హింసా నిరోధక చట్టాన్ని గృహహింసా నిరోధించడానికి చేసిన పటిష్ట చట్టంగా చెప్పవచ్చు. 2006 నుండి అమలవుతున్న ఈ చట్టం ప్రకారం ప్రతి జిల్లాలో ఒక రక్షిత అధికారి, ఒక కౌన్సిలర్, ఒక న్యాయవాదిని, ఒక పోలీసు అధికారిని నియమిస్తారు. గృహహింస దరఖాస్తు అందిన మూడు రోజుల్లోనే ఇరుపక్షాల వాదన తొలిసారి వినటం, 60 రోజులలో తుది తీర్పు వెలువరించేలా వేగంగా విచారణ చేపడుతున్నారు. ప్రొటెక్షన్ అధికారి మొదట కౌన్సిలింగ్ చేసి సర్దుబాటుచేసే ప్రయత్నం చేస్తారు.వినకపోతే న్యాయమూర్తికి కేసు పంపుతారు.ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌లు, సఖీ సెంటర్లు, భరోసా కేంద్రాలు, షీటీంలు,తదితర వేదికల ద్వారా గృహహింసా నిరోధానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది. గృహ హింసపట్లస్త్రీలలోను, సమాజంలోను తగిన చైతన్యం లోపించింది. ఏది గృహహింస అన్న నిర్వచనం అర్థం చేసుకోవడంలో స్త్రీలకు స్పష్టత రావాల్సి ఉంది. కొద్దిపాటి హింస ఒకే, ఆమోదించతగినదే. వారసత్వంగా వస్తున్నదే. చూస్తున్నదే అన్న భావన సమాజంలో ఉంది. ఒకవేళ కొద్దిగా చదువుకొని స్వతంత్ర వ్యక్తిత్వం గల స్త్రీలు ఎదురు తిరిగి ప్రశ్నిస్తే ఇతర సమాజం ఇంటిగుట్టు బయటేసినట్టుగా తప్పుగా చూస్తున్నారు. భర్తపై కేసుపెడితే ఆనక ఇంట్లో ఉండటం కష్టం. ఇక పిల్లల పోషణ, నివాసం సమస్యగా మారుతుంది. చట్టం ప్రకారం 498ఎ కింద అదే ఇంట్లో స్త్రీ ఉండేలా జిల్లా అధికారులు ఏర్పాటుచేయాలి. కాని ఎక్కడా ఇది అమలు కావడం లేదు. కేసు నమోదు చేశాక తగిన సహాయం అందకపోవడం, కేసుల సుదీర్ఘకాలం నడవడం ఈలోగా బెదిరింపులు, హత్యలు దాడులు జరుగుతున్నాయి. గృహహింస నిరోధానికి ఇప్పుడున్న చట్టాలకు మరింత పదును పెడుతూ నూతన మార్పులు కూడా తేవాలి. స్కాండినేవియన్ దేశాలలాగ గృహహింసను పసిగట్టి, వెంటనే కేసు నమోదు చేసే ప్రత్యేక పోలీసు అధికారులను నియమించాలి. ఈ పోలీసులు ప్రతినెలలో ఒకసారైనా ప్రతి ఇంటిని సందర్శించి గృహహింస జరుగుతుందా లేదా అన్నది రూఢీ చేసుకుని రిపోర్టు తయారు చేయాలి.గట్టిగా అరుస్తూ బెదిరించడం, కేకలు వేయడం, వస్తువులు విసరడం, స్త్రీలపైహింస ఆనవాళ్లు కనిపించడం ఇరుగు పొరుగు వారు హింసా ఆనవాళ్లు చెప్పడం అనుమానాస్పద శారీరక వైకల్యం మరణాలు సంభవించడం అకస్మాత్తుగా అనారోగ్యం పాలుకావడం తదితర విషయాలను పసిగట్టి తన విచక్షణ మేరకు వెంటనే పోలీసు అధికారి కేసు నమోదు చేసేలా చట్టంలో మార్పులు చేయాలి. దీని అమలుకు ఎక్కువ సంఖ్యలో పోలీసు అధికారులను నియమించాలి.గృహహింస కేసుల్లో బెయిల్ రద్దు చేయడం, ఫాస్ట్‌ట్రాక్ మహిళా కోర్టుల ఏర్పాటు,నిర్ణీత కాలవ్యవధిలో తుది తీర్పు వెలువరించడం, ఉద్యోగినుల కోసం సెలవుదినాల్లో విచారణ చేపట్టడం, గృహహింసను గుర్తించి ఎదుర్కొనే ధైర్యం, ఆత్మవిశ్వాసం, వచ్చేలా బాలికలను చిన్ననాటి నుంచే నేర్పించడం, స్త్రీలను గౌరవించేలా అబ్బాయిలకు ఇంట్లోపాఠశాలల్లో నేర్పించడం, గృహహింసపై పాటిస్తున్న నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టి వెంటనే పోలీసులకు చెప్పేలా,ప్రశ్నించేలా ప్రజల్లో చైతన్యం వచ్చేలా ప్రచారం చేయడం చేయాలి.మీ ఇల్లు ఎంత బాగున్నా,మీరు ఎంత తెలివైనవారైనా, మీరు గృహహింసకు గురికావచ్చు.భాగస్వామి గృహహింసప్రారంభిస్తే వెంటనే నో చెప్పాలి. ప్రారంభంలోనే నిరోధించాలి. ప్రతి విషయాన్ని చర్చలద్వారా పరిష్కరించుకుందామని చెప్పాలి. సున్నితంగాఉండాలని,దుర్భాషలాడకూడదని పదేపదే చెప్పి చూడాలి.స్త్రీ, పురుషులు సమానులని నిజమైన పురుషులు స్త్రీలను బాధించరని, నిజమైన ప్రేమ ద్వేషాన్నికోరుకోదని బలమైన వాదన వినిపించాలి. నిశ్శబ్దం, సహించడం మరింత హింసకు దారితీస్తుంది. ●

# నేడు వైద్యం ఎందుకింత ఖరీదవుతోంది?

డాక్టర్ తాతా సేవకుమార్

మనదేశంలో నేడువైద్యం చాలా ఖరీదైపోయింది. అమెరికన్ డాలర్‌తో పోల్చుకుంటే ఇతర దేశాల కంటే నేటికీ మనదేశంలోనే వైద్యం చౌక అనిపించవచ్చు కానీ మనదేశ ప్రజలకు మాత్రం వైద్యం ఇప్పుడు బహుభారంగా మారిందనే చెప్పాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా వైద్యరంగం అనేది సేవా రంగమా, వ్యాపార రంగమా అని తేల్చి చెప్పడం లేదు. సందర్భానుసారంగా ఆయా రంగాలను వాడుకోవడం జరుగుతోంది. ఏదేమైనా ఆరోగ్యరంగం, దాని ఆధారిత రంగాలైన ఫార్మారంగం, ఇంజక్షన్లు సూదుల దగ్గరనుండి నేటి అత్యాధునిక ఎంఆర్ఐ స్కాన్ల వంటి యంత్రాలవరకు, కాటన్ స్వాబ్ నుండి కట్లు కట్టే గాజువస్త్రం వరకు జిఎస్‌టిలతో కలిసి చాలా ఖరీదు అయిపోతున్నాయి. గతంలో మందులపై జిఎస్టీ ఐదు శాతం మాత్రమే ఉండేది. మోడీప్రభుత్వం 12 శాతానికి పెంచింది. ఇప్పుడు మళ్లీ మందుల రేట్లు పెంచే ప్రయత్నం చేస్తుంది. సూదులు, సిరంజిలు, డయాగ్నోస్టిక్ కిట్స్, దూది మొదలైన వాటిపై 12 నుంచి 18 శాతం జిఎస్టీ వసూలు చేయడం జరుగుతుంది. గతంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్యకళాశాలలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పుడు ప్రైవేట్ రంగంలో అన్ని రాష్ట్రాల్లో వైద్యకళాశాలలు పెరిగిపోయాయి. ప్రభుత్వ వైద్య కళాశాలలలో ఫీజు ఆయారాష్ట్రాలలో సంవత్సరానికి 15 నుంచి 20వేల వరకు ఉంటే, ప్రైవేట్ వైద్య కళాశాలలో కన్వీనర్ కోటా అయిన అన్ని ఫీజులు కలిపి లక్షకుపైగానే వసూలు చేయడం జరుగుతుంది. ఇక బి కేటగిరి సీట్లు లక్షల్లో ఉంటే ఎన్నారై సీట్లకు కోట్లల్లో ఫీజులు ఉంటున్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో సీట్లు పొందిన వారు సరే, లక్షలకు లక్షలు కట్టి చదివిన వారు మళ్లీ వృత్తిలో ఆ లక్షలు సంపాదించుకోవాలనుకోరా? అందుకే మన దేశంలో ఎన్ని అవకాశాలు ఉంటే అన్ని అవకాశాల్ని, అక్రమమా, సక్రమమా అని చూడకుండా వినియోగించుకోక మానరు. అప్పుడు వైద్యం ఖరీదుగాక ఏమవుతుంది? లక్షలు పెట్టి చదివిన వారిని సంపాదించుకోవద్దని అనగలమా?ప్రభుత్వమే ఆలోచించాలి. ప్రైవేట్ వైద్య కళాశాల నిర్వహణ మాత్రం అంత తేలిక కాదు. ప్రైవేట్ వైద్యకళాశాలలో అవసరమైనంత మంది ఆచార్యులు దొరకటం లేదు. దొరికిన వారుకూడా ఎంతకాలం ఆ కాలేజీలో ఖచ్చితంగా పనిచేస్తారన్నదిచెప్పలేని విషయం.



ప్రస్తుతం ఎన్ఎంసి రూల్స్ కాస్త కఠినంగా ఉన్నాయి కనుక ఆ ధోరణికి కొంచెం కళ్లెం పడిందని చెప్పవచ్చు. ఐదు సంవత్సరాల్లోనే చదువుకు అయిన ఖర్చు హాస్పిటల్ ఎస్టాబ్లిష్ చేయడానికి అయిన ఖర్చు, హాస్పిటల్ పరికరాలకు అయిన ఖర్చు సంపాదించుకోవాలని ఏ వైద్యునికైనా ఉంటుంది. కాబట్టే అవకాశాలున్న ఏ ఒక్క అవకాశాన్ని వదలకుండా ఎడాపెడా సంపాదించాలనుకుంటున్నారు. వారికి కళ్లముందు పెట్టిన ఖర్చు కనబడుతోంది. కానీ రోగుల ఆర్థిక పరిస్థితి కనిపించడం లేదు. రోగులు కూడా ఏదో చిన్న ఆరోగ్యసమస్య వచ్చినా తోలుతే ఆయా స్పెషలిస్టులు, సూపర్ స్పెషలిస్టుల దగ్గరకే వెళ్లడం జరుగుతుంది. ఫ్యామిలీ డాక్టర్ లాగా పరీక్షలు లేకుండా, వ్యాధిని కచ్చితంగా నిర్ధారించకుండా వైద్యంచేయడం వారికి వైద్యశాఖపరంగాసాధ్యం కాదు. అందుకు అనుమానిత వ్యాధులు అన్నింటికీ పరీక్షలు తప్పనిసరి అవుతాయి. దీనినే ఎవిడెన్స్‌బేస్డ్ ట్రీట్మెంట్ అంటారు. పరీక్షలు చేయకుండా వ్యాధి నిర్ధారించకుండా చికిత్సచేస్తేరోగులు ఊరుకునే పరిస్థితుల్లో లేరు. వినియోగదారుల చట్టంలో వైద్యుల్ని వైద్యసేవల్ని చేర్చాక పరీక్షలు మరీ తప్పని సరి అయ్యాయి. వ్యాధి ఏదో వైద్యునికి తెలిసినా, పరీక్షల్లో నిర్ధారణ చేయకుండా వైద్యం చేయడం సాధ్యంకావడంలేదు. ఒకవేళ వైద్యులు పరీక్షలు రాయకపోయినా రోగులే తమకు ఫలానా పరీక్షలు చేయాలని అడిగిమరీ రాయించుకునే వారు లేకపోలేదు. చిన్నతలనొప్పి కూడా సిటీస్కాన్, ఎమ్మారై అడుగుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వైద్యవిద్య దగ్గర నుండి ప్రతిదీ వ్యాపారమయమైన నేపథ్యంలో వైద్యసలహా,వ్యాధినిర్ధారణ పరీక్షలు,మందులు ప్రభుత్వ విధిస్తున్న వివిధరకాల పన్నులు, క్లినిక్‌లు, హాస్పిటల్లో రిజిస్ట్రేషన్ ఖర్చులు మొత్తం అన్నిరకాల ఖర్చులు రోగుల నుండి వైద్యులకు, వైద్య ఆధారిత అనుబంధ విభాగాలకు ప్రభుత్వానికి రావాలి. అందువల్లనే వైద్యం బాగా ఖరీదైపోయిందని చెప్పవచ్చు. ఇటీవల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వెల్నెస్, ఫ్యామిలీ ఫిజిషియన్ క్లినికల్ వల్ల కాస్త పేద ప్రజలకు లాభం చేకూర్చవచ్చు. వైద్యం ప్రతిఒక్కరికి అనివార్యం. దాన్ని సాధ్యమైనంత వరకు పేదలకు సైతం అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. వైద్యవిద్య నుండి ప్రభుత్వాలు విధిస్తున్న జిఎస్టీ, ఇతర పన్నులు, విద్యుత్ రాయితీలు ఇస్తే వైద్యానికి అవుతున్న ఆర్థిక భారాన్ని కొంతవరకైనా తగ్గించవచ్చు. నేడు వైద్యానికి అవుతున్న ఖర్చులవల్ల లక్షలాది మంది దారిద్ర్య రేఖకు దిగువనకు చేరువవుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా హెచ్చరిస్తోంది. తొలుత ప్రభుత్వాల వైఖరిలో మార్పురావాలి. వైద్యులు కూడా వైద్యం అంటే సామాజిక బాధ్యత అని, వ్యాపారం కాదని గుర్తించాలి. ●

# సిద్ధాంత వైరుధ్యాల నడుమ 'హిందూత్వం'

జయసూర్య

వినాయక దామోదర సావర్కార్ ప్రస్తావన భారతీయ జనతాపార్టీ దేశాధిపత్యం చేపట్టిన ప్రస్తుతంలో తరచు రాజకీయ రంగంలో చర్చనీయాంశంగా భారత ప్రజలకు ఆసక్తిదాయకమైంది. గాంధీ, సావర్కార్‌ల స్వాతంత్ర్య పోరాట చరిత్రలో సిద్ధాంత వైరుధ్యం కారణంగా కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు, సావర్కార్ పట్ల ప్రతికూల, అనుకూల వైఖరిలు ప్రదర్శిస్తున్నారు. గాంధేయ వారసత్వం పుణికి పుచ్చుకొన్న రాహుల్ గాంధీ, పార్లమెంట్ సభ్యత్వం రద్దు, భారత జాతీయ కాంగ్రెస్ బిజెపి నాయకత్వంపై 'హిందుత్వ' మిషగా విరుచుకు పడుతూ సావర్కార్‌ను, తెరపైకి తెస్తోంది. గాంధీ జీవితమంతా హిందూయిజం అభిలషించినట్టే, సావర్కార్ జీవితాంతం హిందుత్వం (ప్రాతిపదికన హిందూ రాష్ట్రం (దేశం) వాంఛించారు. కేవలం హిందూమత సిద్ధాంత జీవన విధానాల ఔన్నత్య విలు వలకు ప్రాధాన్యత ఇస్తూ సత్యం, అహింస మతసహనం అన్ని మతాల సహజీవన లౌకిక, సర్వోదయం కోరుకున్నారు. మత ప్రమేయం లేని రాజ్యం, రాజ్యాంగ నిర్మాతలు నిర్దేశించారు.బ్రిటిష్ పాలనను పారద్రోలడానికి నాటి జాతి ఏకమై సంఘటి తమైంది. బ్రిటిష్ ప్రభుత్వం ద్విజాతి సిద్ధాంతం తలకెత్తుకొని, పాకిస్థాన్ ఏర్పాటు కారణంగా అఖండ భారతావనిని హిందుత్వ ప్రాతిపదికన ఒకే దేశంగా నిర్మించుకోవా లనే ఆశయంతో ఉన్న హిందుత్వ వాదానికి అవరోధమైంది. అఖండ భారత్ చీలిపోయింది. తప్పలేదు. గాంధీ, సావర్కార్‌లు ఇద్దరూ నిష్కళంక దేశభక్తులే. కాని స్వాతంత్ర్యసమర చరిత్ర పరిశీలిస్తే 1910నుంచే ఇద్దరూ పోరాటపంథాపై విభేదిస్తున్నారు. గాంధీజీ, సావర్కార్‌లు 1909 అక్టోబరు 24న లండన్‌లో ఒకే వేదికపై,మాతృదేశ విముక్తి లక్ష్యంతో కలుసుకొని భిన్న ధృవాలుగా స్వాతంత్ర్య సాధనా కార్యాచరణలు నాడే స్పష్టం చేశారు. సత్యం, అహింస గాంధీజీ ఆయుధాలుగా స్వాతంత్ర్య పోరాటానికి సారధ్యం వహించి జాతిపితగా గుర్తింపు పొందారు. వినాయక దామో దర సావర్కార్, హిందుత్వ దేశ లక్ష్య సాధన కోసం సాయుధ తిరుగుబాటు పోరాట దీప్తితో హిందుత్వపితగా అత్యంత త్యాగ, సాహస పోరాటాలకు సారధ్యం వహించారు. స్వాతంత్ర్యానంత రం కూడా హిందు రాష్ట్ర (దేశ)ఆవిర్భావ లక్ష్యంతో అవిశ్రాంతంగా త్యాగశీలిగా గుర్తింపు పొందారు.గాంధీజీ రచన 'హింద్ స్వరాజ్' ను సావర్కార్ రచన '1857 స్వరాజ్య సంగ్రామం' రెండూ భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో బ్రిటిష్ ప్రభుత్వ నిషేధానికి గురి అయినా భిన్నదృక్పథాలకు నాడే ఆజ్యం అందించాయి. బ్రిటిష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురి అయినా దేశ విభజన వరకు ఒకే లక్ష్యసాధనలో అహింస అయినా సాయుధమైనా సుమారుగా నాలుగు దశాబ్దాలు స్వరాజ్య సాధనా లక్ష్యానికి అంకిత మయ్యాయి.స్వాతంత్ర్య వీర సావర్కార్ తొలిగా 1908లో మరాఠీలో రాసిన '1857 స్వరాజ్యం సంగ్రామం' భారత విప్లవ పోరాటానికి స్ఫూర్తిని చైతన్యాన్ని అందించింది. అమర్ షహీద్ భగత్‌సింగ్ ఆ గ్రంథాన్ని బ్రిటిష్ ప్రభుత్వం కళ్లుగప్పి సాహసం తో మళ్లీ ప్రచురింప చేసారంటే సావర్కార్ జీవన తొలిదశ స్వాతంత్ర్య సాయుధ విప్లవ వీరులను ఎంతప్రభావితం చేసిందో తెలుస్తోంది. 24ఏళ్ల వయసులో సావర్కార్ రాసిన ఆ గ్రంథం, అభినవ భారత్, గదర్, అజాద్ హింద్ ఫౌజ్ వంటి సమర యోధుల విప్లవ కరదీపికగా చరిత్ర సృష్టించింది. అండమాన్ ద్వీపాంతర వాస క్రూరశిక్షలు అనుభవించిన అజ్ఞాత పోరాట యోధుడైన వీరసావర్కార్,తాత్విక, సామాజిక రాజకీయ చారిత్రక సంఘర్షణలతో 24ఏళ్ల తర్వాత హిందుత్వ రాజ్యభావోద్దీపితుడై అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షునిగా 1937 నుండి ఆరేళ్లు, హిందుస్తాన్ ఆవిర్భావానికి పోరాటం కొనసాగించారు. హిందూ జాతీయ ప్రవక్తగా సంఘ సంస్కర్తగా మూఢనమ్మకాలు, అంటరానితనంపై పోరాటం చేశారు. కానీ భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం సావర్కార్ సిద్ధాం తాలను తిరస్కరించింది. స్వాతంత్ర్యానంతరం సుదీర్ఘకాలం దేశాధిపత్యం చేజిక్కించుకున్న భారత జాతీయ కాంగ్రెస్, తనదైన ఆశయాలతో దేశానికి సారధ్యం వహించింది. 1883 మే 28న జన్మించిన సావర్కార్ 1966 ఫిబ్రవరి 26న మరణించారు.ఆయన సజీవంగా ఉండగానే దేశ విభజన సృష్టించిన విషాద పరిణామాలు చూశారు.పాకిస్థాన్, చైనాల వెన్నుపోటు యుద్ధోన్మాదాన్ని తీవ్రంగా ఖండించారు. 21వ శతాబ్దం ద్వితీయ దశకంలో ప్రస్తుతభారతావని ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో పురోగమిస్తోంది. భారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా కూడా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటోంది. 83 సంవత్సరాలు జీవించి స్వాతంత్ర్యానంతర రాజకీయ స్థితిగతు లను సుమారు 19 ఏళ్లు స్వయంగా పరిశీలించే అవకాశం వినాయక దామోదర సావర్కార్ పొందారు. గాంధీజీ హిందూ యిజం, సావర్కార్ హిందుత్వం రెండింటి చారిత్రక నేపథ్యంలో రాహుల్ వెర్సస్ మోడీ రాజకీయం ఎన్నికల రణక్షేత్రంవైపు దూసుకుపోతోంది. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

## ప్రజావాక్కు



### విపక్షాల ఐక్యతాయత్నాలు

వచ్చేయేడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికార బిజెపిని ఓడించాలన్న ఆకాంక్ష అన్ని ప్రతిపక్ష పార్టీల్లో బలంగానే కనిపిస్తోంది.అయితే ప్రతిపక్షాల ఐక్యతాయత్నాలు అన్నీ బలహీనంగాఉన్నాయి.ఇప్పటికే రాష్ట్రాలలో అనూహ్యంగా బలంపెంచుకొని సంపూర్ణ విజయం దిశగా అడుగులు వేస్తున్న బిజెపిని ఓడించాలంటే ప్రతిపక్షాలన్నీ ఏకంకాక తప్పదు అన్న అభిప్రాయం సర్వత్రా ఉంది.కానీ ఆచరణలోకి వచ్చేసరికి తమ రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు మాత్రంకాంగ్రెస్‌తో ఎలాంటిసంబంధానికైనా ససేమిరా అంటున్నాయి. విపక్షాల ఐక్యత కోసం కృషి చేయకుండా ఎవరికి వారే యమునా తీరే అన్న చందాన వ్యవహరిస్తున్నాయి. ఎనిమిది పార్టీలకు చెందిన తొమ్మిదిమంది నాయకులుకలిసి ప్రధానమంత్రికి లేఖ రాయడంతో మూడో ప్రత్యామ్నాయం కోసం కృషి మొదలైందన్న భావం మొలకెత్తింది. అయితే కాంగ్రెస్‌ను భాగస్వామ్యం చేయకుండా జరుగుతున్నమూడో ఫ్రంట్ ప్రయత్నాలు సఫలంకాలేదని గత అనుభవాలు తెలియచేస్తున్నాయి. బీహార్‌ముఖ్యమంత్రి చేస్తున్నప్రయత్నాలను మమత, అఖిలేష్, కేజ్రీవాల్‌వంటినేతలు తమవైఖరితోతుంగలోకి తొక్కుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రశ్నపత్రాల లీకేజీ

ఇది చాలా దుర్మార్గం. పదవ తరగతి పరీక్షా పేపర్లు లీక్‌కు సంబంధించిన నేరాల్లో నేరానికి పాల్పడ్డ ఉపాధ్యాయులు, ఉద్యోగుల్ని కఠినాతికఠినంగా శిక్షించాలి.భావిభారత పౌరుల జీవితాలతో ఆటలాడుకుంటూ డబ్బుకు కక్కుర్తిపడి అవినీతికిపాల్పడుతూ నేరాలుచేసే ఉద్యోగులను తక్షణం ఉద్యోగాల నుండి తొలగించడమే కాకుండా వారికి ప్రభుత్వం నుండి రావలసిన భవిష్యనిధిని ఇతర ఆర్థిక సహకారాలను ప్రభుత్వం రద్దు చేయాలి. ఇటువంటి కఠినమై నశిక్షలు అమలు కానినాడు విద్యావ్యవస్థ కుప్పకూలిపోతుంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### అసత్యప్రచారం

తాను చాయ్‌వాలానని గుజరాత్‌లోని ఒక రైల్వే స్టేషన్‌లో చాయ్ అమ్ముకుంటూ తిరిగానని మోడీ చెబుతుంటారు. అయితే ఆయన టీ అమ్ముతుండగా చూసిన వాళ్లెవరూ లేరు. తాను టీ అమ్మానని చెబుతున్న ప్రాంతంలో ఆ సమయంలో అసలు రైల్వేస్టేషనే లేదని వార్తలు ఉన్నాయి. ఈ విషయంలో ప్రజలకు అనుమానాలు కూడా చాలా ఉన్నాయి. కాని వారి అనుమానాలు ఎప్పటికీ నివృత్తికావు.

-నందూరి శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రజల్లో అసంతృప్తి మాటేంటి?

ఎమ్మెల్యేల్లో నేతల్లో అసంతృప్తి ఉంటే మీరు చూసుకోవాలి కదా అని ముఖ్యమంత్రి పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలతో అన్నారు. నేతల్లో అసంతృప్తి కంటే ప్రజల్లో వ్యతిరేకత రోజు రోజుకి పెల్లుబుకుతోంది. ఇందుకు ప్రధాన కారణం జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా పాదయాత్రలో ఇచ్చిన హామీలు ఏవీ సరిగ్గా అమలు కాకపోవడం. యేటా జాబ్ క్యాలెండర్ అన్నారు. పాడి రైతులకు, రైతులకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారు. విద్యుత్, మద్యం, ఇలా ప్రతి అంశం మీద చెప్పింది ఒకటి, చేస్తుంది అందుకు పూర్తిగా భిన్నం. ఇసుక దోపిడీ యధేచ్ఛగా కొనసాగుతుంటే నంగనాచి కబుర్లు చెబుతున్నారు. పన్నులభారం పెంచి మధ్యతరగతి నడ్డివిరిచారు.రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### చైనా దబాయింపు చెల్లదు

భారత్ పట్లచైనా దబాయింపు దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తోంది. ఈసారి అరుణాచల్‌ప్రదేశ్‌లో పదకొండు ఊళ్లకు తన సొంత పేర్లు తగిలించి అవి మావే అంటూ మ్యాప్‌లు తయారు చేసింది. ఈ బారసాల కార్యక్రమం ఇప్పుడే మొదలైంది కాదు. ఎప్పటినుంచో వివిధ రకాలఎత్తులతో భారత్‌కి సవాలు విసురుతూనే ఉంది. ఇరు దేశాల మధ్య ఉన్న అంతర్జాతీయ సరిహద్దు రేఖ,మెక్‌మహాన్ సరిహద్దుని తాను గౌరవించనని, అరుణాచల్ ప్రదేశ్ వాస్తవానికి తనదక్షిణ టిబెట్ అనిచెప్పడం దాని రివాజు. అందుకనే భారత్ ప్రముఖులు ఎవరైనా ఆ రాష్ట్ర పర్యటన చేస్తే తన అభ్యంతరం వ్యక్తం చేస్తూనే వస్తోంది. ఒకవైపు భారత్‌కి సరిహద్దులో ఇబ్బందులు సృష్టిస్తూ, మరోవైపు స్నేహహస్తం చాచడం చైనా వైఖరి. ఆ వైఖరికి తగ్గట్టుగా భారత్ దీటుగా స్పందించడం ముదావహం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### చాలా గ్రహాలు ఉన్నాయి!

వైకాపా విముక్తఆంధ్రప్రదేశ్ మా ఎజెండా అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అంటున్నారు. నిజానికి ఒక్క వైకాపానే కాదు, మేధావుల ముసుగులో చాలా మంది అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టించడం చూస్తున్నాం. అలాగే వివిధ కుల సంఘాల నేతలు కులం కార్డుతో పైరవీలు చేయడం, పెడితే పెళ్లి కూడు చందంగా తయారయ్యారు. వీరివలన ఆయా కులాల్లోని పేదలకు ఒరిగేది ఏమీలేదు.ఇటువంటి దుష్టశక్తుల వికృత చేష్టలపై ప్రజలను అప్రమత్తం చేయాలి. అప్పుడే సమాజం, రాష్ట్రం బాగుపడతాయి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## అణుయుద్ధం అంచుల్లో ఉన్నాం: ఉత్తర కొరియా



**ప్యాంగ్యాంగ్, ఏప్రిల్ 6:** అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాలతో కొరియా ద్వీపకల్ప వాతావరణం గరంగరంగా ఉంటోంది. వీటిని ఎప్పటికప్పుడు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్న ఖండిస్తూనే ఉన్నారు. దీనికి తోడు ప్రతిగా క్షిపణి ప్రయోగాలు కూడా నిర్వహిస్తున్నారు. తాజాగా ఉత్తరకొరియా తీవ్ర హెచ్చరికలు చేసింది. అమెరికా-దక్షిణ కొరియా విన్యాసాల ద్వారా ఉద్రిక్తతలు పెంచుతున్నాయని, అణుయుద్ధం అంచుకు నెడుతున్నాయని మండిపడింది. ఈ రెచ్చగొట్టే చర్యలకు తగినస్థాయిలో సమాధానం ఉంటుందని ఉత్తరకొరియా స్పందించింది. ఉత్తరకొరియాకు వ్యతిరేకంగా అమెరికా, దాని మిత్రదేశాల నిర్లక్ష్య సైనిక ఘర్షణలు, కొరియా ద్వీపకల్ప ప్రాంతాన్ని వినాశకర అణు యుద్ధం అంచుకు నడిపిస్తున్నాయి. ఈ ప్రాంతంపై వేలాడుతున్న అణుయుద్ధ మేఘాలు సాధ్యమైనంత త్వరగా తొలగిపోవాలని అంతర్జాతీయ సమాజం కోరుకుంటోంది. యుద్ధ విన్యాసాల వల్ల ఈ ప్రాంతం ఆయుధ సామగ్రితో నిండిపోయింది. అది ఏ క్షణమైనా పేలిపోతుంది అని వ్యాఖ్యానించింది. వాటిని దురాక్రమణకు సన్నాహాలుగా అభివర్ణించింది. యుఎస్, దక్షిణ కొరియా భారీ సైనిక విన్యాసాలపై కిమ్ పదునైన వ్యాఖ్యలతో అలజడి సృష్టించారు. అసలైన యుద్ధానికి సిద్ధంగా ఉండాలంటూ సైన్యాన్ని ఆదేశించారు. ఇరు దేశాల మధ్య యుద్ధ క్షేత్ర సమన్వయాన్ని మెరుగుపర్చుకోవడం, అమెరికా తన మిత్రపక్షాల రక్షణకు ఎంత అండగా ఉండనుందో చాటచెప్పడానికే ఈ విన్యాసాలను నిర్వహిస్తున్నట్లు దక్షిణ కొరియా గతంలో వెల్లడించింది.



## మంత్రిని బలి తీసుకున్న కరోనా

**జార్ఖండ్, ఏప్రిల్ 6:** జార్ఖండ్ విద్యాశాఖ మంత్రి జగన్నాథ్ మెహతో కన్నుమూశారు అనారోగ్యంతో చెన్నైలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న 56యేళ్ల మెహతో గురువారం ఉదయం మరణించారు. నవంబరు 2020లో కొవిడ్ బారినపడిన తర్వాత జగన్నాథ్ మెహతో ఊపిరితిత్తుల మార్పిడి చేయించుకున్నారు. జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) సీనియర్ నాయకుడి మరణాన్ని ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ధృవీకరించారు. ఇది కోలుకోలేని నష్టం. మా టైగర్ జగన్నాథ్ దా ఇక లేరు. ఈ రోజు జార్ఖండ్ ఒక గొప్ప ఉద్యమకారుడిని, పోరాట యోధుడిని, కష్టపడి పనిచేసే ప్రజాదరణ కలిగిన నాయకుడిని కోల్పోయింది. జగన్నాథ్ మెహతో చెన్నైలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. చనిపోయిన వారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని, ఈ కష్ట సమయాన్ని భరించే శక్తిని ఆ కుటుంబానికి ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. కాగా గిరిదిహ్‌లోఇన డుమ్రీ అసెంబ్లీ స్థానానికి ప్రాతినిధ్యం వహించిన మెహతో గత నెలలో రాష్ట్ర బడ్జెట్ సెషన్‌లో అనారోగ్యం పాలవడంతో ఆయనను వెంటనే విమానంలో చెన్నైకి తరలించిన విషయం విదితమే.

## కోపంలో మొబైల్‌ఫోన్ మింగేసిన యువతి

**భోపాల్, ఏప్రిల్ 6:** ఇంట్లో పిల్లలు అలగడం, కోపడడం మనం చూస్తూనే ఉంటాం. ఈ క్రమంలో చిన్నారులు తొందరపడి ఏది పడితే అది చేస్తూ ఉంటారు. కొందరు తమను తామే గాయపరుచుకుంటే, ఇంకొందరు ఇతరులకు గాయం చేస్తుంటారు. ఏదేమైనా ఆ తర్వాత పరిణామాలను మాత్రం వాళ్లు ఊహించరు. సరిగ్గా ఈ తరహా ఘటనే మధ్యప్రదేశ్‌లో చోటు చేసుకుంది. సోదరుడిపై కోపంతో ఓ యువతి ఏకంగా ఫోన్ మొత్తాన్ని మింగేసింది. వివరాల్లోకి వెళితే, మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాలో 18 యేళ్ల యువతి తన సోదరుడితో చైనా మొబైల్ ఫోన్ విషయంలో గొడవ మొదలైంది. వీరిద్దరి మధ్య మొదలైన ఈ సమస్యకు ఎంతసేపటికి పరిష్కారం లభించలేదు. దీంతో ఆ యువతికి పట్టరని కోపం వచ్చింది. ఆవేశంలో గొడవకు కారణమైన ఫోన్‌ను తీసుకుని ఆ యువతి అమాంతం మింగేసింది. కోపంతో సెల్‌ఫోన్ మింగిన వెంటనే ఆమెకు విపరీతమైన కడుపునొప్పి, నిరంతరం వాంతులు అవుతూ ఉన్నాయి. దీంతో కుటుంబసభ్యులు హుటాహుటిన ఆమెను గ్వాలియర్స్‌లోని జయరోగ్య ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు అల్ట్రాసౌండ్, ఇతర పరీక్షలు నిర్వహించి యువతి కడుపులో మొబైల్ ఫోన్ ఉందని తేల్చారు. ఆ తర్వాత వైద్యుల బృందం ఆపరేషన్ చేసి ఆమె కడుపులో ఉన్న మొబైల్ ఫోన్‌ను విజయవంతంగా బయటకు తీశారు. వైద్యులు దాదాపు రెండు గంటల పాటు ఎమర్జెన్సీ సర్జరీ చేసి యువతి కడుపులోంచి మొబైల్‌ను బయటకు తీశారు. ప్రస్తుతం ఆమె నిలకడగా ఉందని జయరోగ్య ఆసుపత్రి వైద్యులు తెలిపారు.



## విదేశీ జైళ్లలో 8437 మంది భారతీయులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** విదేశీ జైళ్లలో సుమారు 8437 మంది భారతీయ ఖైదీలు మగ్గుతున్నారని విదేశాంగశాఖ, హోంశాఖలు జాబితా రూపొందించాయి. అత్యధికంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 1966 మంది భారతీయులు ఖైదీలుగా మగ్గిపోతున్నట్లు తేలింది. వీరిలో కొందరు విచారణ ఖైదీలున్నారు. ఆ తర్వాత సౌదీ అరేబియాలో 1362 మంది, నేపాల్‌లో 1222 మంది ఖైదీలుగా ఉన్నట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. కేంద్ర సహాయ మంత్రి వి.మురళీధరన్ మాట్లాడుతూ తమ వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భారతీయ ఖైదీలు, విచారణఖైదీలు విదేశీ జైళ్లలోప్రస్తుతం 8437 మంది ఉన్నట్లు తెలిపారు. కొన్ని దేశాల్లో కఠినమై,న చట్టాలు అమలులో ఉన్నందున స్థానిక అధికారులు కూడా ఈ సమాచారాన్ని సాధించలేక పోతున్నారని అన్నారు. 31 దేశ్శాలతో భారత్ శిక్షపడిన వ్యక్తులను బదలీచేసేందుకు ఒప్పందాలుచేసుకుందని, దీనివల్ల విదేశీ జైళ్లలో ఉన్న భారతీయులు భారత్‌కు వచ్చేందుకు వీలువుతుందని, అయితే వారి శిక్షాకాలం భారత్‌లో అనుభవించాల్సి ఉంటుందన్నారు.

31 దేశాలపరంగా ఒప్పందాలుజరిగిన వాటిలో ఆస్ట్రేలియా, బహ్రెయిన్, బంగ్లాదేశ్ బోస్నియా, హెర్జెగోవినా, బ్రెజిల్, బల్గేరియా, కంబోడియా, ఈజిప్టు, ఎస్తోనియా, ఫ్రాన్స్, హాంకాంగ్, ఇరాన్, ఇజ్రాయిల్, ఇటలీ, కజకిస్తాన్, కొరియా, కువైట్, మాల్దీవులు, మారిషస్, మంగోలియా, ఖతార్, రష్యా, సౌదీ అరేబియా, సోమాలియా, స్పెయిన్, శ్రీలంక, థాయిలాండ్, టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బ్రిటన్, వియత్నాం దేశాలతో ఈ ఒప్పందాలుచేసుకున్నట్లు విదేశాంగమంత్రి వివరించారు. యూరోపియన్ కూటమిలోని దేశాలతో కూడా ఖైదీల బదలీలకు ఒప్పందంచేసుకుందని, వీటిద్వారా వారి సొంతదేశాలకు వెళ్లినప్పటికీ అక్కడ శిక్షాకాలం పూర్తిచేయాల్సి ఉంటుందని మురళీధరన్ వివరించారు.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ కేసులు

### 68.45 కోట్లకు పెరిగిన బాధితులు- 68.35 లక్షలకు చేరిన మృతులు

**జెనీవా, ఏప్రిల్ 6:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. భారత్‌లోనూ ఇదే తీరు కనిపిస్తోంది. గురువారం నాటికి మొత్తం ప్రపంచ వ్యాప్తంగా 68.45 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.35 లక్షలమంది చనిపోయారు. మరో 39,780 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.74 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.80 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6427 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.90 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తరఅ మెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 16.23 లక్షలమరణాలు సంభవించాయి. మరో 7038 కేసుల పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.14 కోట్లవరకూ నమోదుకాగా మరో 27.78 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.54 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.41 లక్షలమంది చనిపోయారు. మరో 15,521 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,185 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6,31,166 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,58,670 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,647 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్ప దేశాల్లో 1.40 కోట్లకుపైగా నమోదుకాగా 26,715 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,52,725 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆయా దేశాలు హెల్త్‌బులిటెన్లు విడుదలచేసాయి.

## హైకోర్టు జోక్యంతో ఇల్తిజాముఫ్తీకి పాస్‌పోర్టు జారీ



**శ్రీనగర్, ఏప్రిల్ 6:** జమ్ముకాశ్మీర్ నాయకురాలు మాజీ ముఖ్యమంత్రి పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీకుమార్తె ఇల్తిజా ముఫ్తీ ఎట్టకేలకు రెండేళ్ల కాలపరిమితి కలిగిన పాస్‌పోర్టు సాధించుకుంది. విదేశాల్లో ఆమె ఉన్నత చదువులు చదువుకునేందుకు దరఖాస్తుచేసుకుంటే సిఐడి అధికారులు ఆమెకు వ్యతిరేకంగా నివేదిక ఇచ్చినట్లు ఆమె ఆరోపించారు. 35 ఏళ్ల ఇల్తిజా జమ్ముకాశ్మీర్ హైకోర్టును ఆశ్రయించారు. ఉన్నతచదువులకోసం విదేశాలకు వెళ్లాలనుకుంటున్నానని, అందుకు అనుగుణంగా తన ప్రయాణ పత్రాలకు అవసరమైన క్లియరెన్సులు ఇవ్వకుండా జాప్యంచేస్తున్నారని ఆమె తెలిపారు. తన పాస్‌పోర్టు జనవరి రెండవ తేదీ కాలం తీరిందని, కొత్త పాస్‌పోర్టుకు ముందుగానే దరఖాస్తుచేసానని ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. ఇందుకు సంబంధించి ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు, అదనపు సొలిసిటర్‌జనరల్‌ఇల్తిజాలకు లేఖరాస్తూ ఇల్తిజా ఉన్నత చదవులకు పాస్‌పోర్టు జారీచేసామని, ఏప్రిల్ ఐదవ తేదీనుంచి 2025 ఏప్రిల్ నాల్గవ తేదీవరకూ చెల్లుబాటు అవుతుందని వెల్లడించింది. స్పెషల్ డైరెక్టర్‌జనరల్ ఆఫ్‌పోలీస్ సిఐడి విభాగం అధికారులు ఆమెకు పాస్‌పోర్టు జారీకి సుముఖంగా లేరని అందువల్లనే జాప్యంజరిగిందన్నారు. పాస్‌పోర్టు అధికారి దవీందర్‌కుమార్ ఒక సమగ్రనివేదికను సిఐడినుంచి కోరితే వారు ఇవ్వలేదని, ముందుగా ఇచ్చిన నివేదికనే ఇచ్చారని పాస్‌పోర్టు అధికారులు తెలిపారు. యుఎఇలో మాస్టర్స్ డిగ్రీచేసేందుకు వెళుతున్న ఇల్తిజాకు ఇపుడు పాస్‌పోర్టు జారీ అయిందని కుమార్ కోర్టుకుసైతం తెలిపారు. సిఐడి ఇచ్చిన ముందు నివేదిక పూర్తిగా అవాస్తవాలతో కూడి ఉందని, నా హక్కులను హరించివేస్తున్నారని, ప్రతికూల నివేదికలు ఇచ్చి నాకు పాస్‌పోర్టు రాకుండా అడ్డుకున్నారని ఇల్తిజా ఆరోపించారు. గడచిన ఏడాది మార్చిలో కూడా మెహబూబా ముఫ్తీ పాస్‌పోర్టు కాలపరిమితి తీరింది. ఆమె 80 ఏళ్ల తల్లి గుల్షన్ నజీర్‌కు కూడా పాస్‌పోర్టు జారీకి సిఐడి నివేదిక ప్రతికూలంగా ఇచ్చింది. మెహబూబా దరఖాస్తు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. అయితే ఆమె తల్లికి మాత్రం ప్రయాణపత్రాలను మంజూరుచేసారు. అదికూడా హైకోర్టు ఆదేశాలతోనే జరిగిందని ఇల్తిజా చెప్పుకొచ్చారు.

# నియంతృత్వంవైపు నడిపిస్తున్న ప్రధాని మోడీ ధోరణులు



### విపక్షాల ఐక్యత సమావేశంలో మల్లికార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** మోడీ ప్రభుత్వం నిర్వహించిన రెండో విడత బడ్జెట్ సమావేశాలు అర్థవంతమైన చర్చలులేకుండా అర్ధాంతరంగా ఏకపక్షంగా ముగించారని, ఇదే వైఖరిని అధికారపక్షం కొనసాగిస్తే దేశం నియంతృత్వంపు వెళుతుందని 19 ప్రతిపక్ష పార్టీలనాయకులు హెచ్చరించారు. కాంగ్రెస్, టిఎంసి, బిఆర్ఎస్, సమాజ్‌వాదిపార్టీలతోసహా మొత్తం 19 పార్టీలు గురువారం ఢిల్లీలో మీడియా సమావేశం ర్వహించారు. పార్లమెంటునుంచి విజయ్‌చౌక్‌వరకూ పాదయాత్రను నిర్వహించారు. తర్వాత కనిస్టట్యూషన్ క్లబ్‌లో మీడియాతోమాట్లాడారు. కాంగ్రెస్ అద్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఇతర నాయకులు విపక్ష పార్టీల ఐక్యతను మరింత ముందుకు తీసుకెళ్లాలనినిర్ణయించారు. ఆదాని అంశంపై జెపిసి డిమాండ్‌ను పక్కదోవ పట్టించేందుకే మోడీప్రభుత్వం విపక్షాలపై సాకులు రుద్దుతోందని, సభకు అంత రాయం కలిగి స్తున్నట్లు చెప్పు కొస్తోందని ఆ రో వి ంచారు. టిఎంసి, బిఆర్ ఎస్, ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్‌వాది పార్టీలు ఈసారి ఒకేవేదికపైకి వచ్చాయి. అంతకుముందు జరిగిన సందర్భాల్లో ఈపార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయలేదు ఇపుడు ఆదాని వ్యవహారంలో ప్రభు త్వం అను సరిస్తు నన తాత్సా రవైఖరికి నిరసన గానే 19 పార్టీలు ఒకేతాటిపైకి వచ్చినట్లు సీనియర్‌నేతలు వెల్లడించారు. 50 లక్షలకోట్ల బడ్జెట్‌ను కేవలం 12 నిమిషాల్లోనే ఆమోదించారని, నిరంతరం ప్రతిపక్ష పార్టీలను విమర్శించడమే పనిగాపెట్టుకున్న బిజెపినేతలకు కీలకమైన బడ్జెట్‌పై చర్చించే ఆసక్తిలేదన్నారు. ఎప్పుడు నోటీసు ఇచ్చినా విపక్షాలను మాట్లాడేందుకు అనుమతించడంలేదని, తన 52ఏళ్ల ప్రజాజీవితంలో మొదటిసారి వింత అనుభవం ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ సంఘటనలు గతంలో ఎప్పుడే జరగలేదని మోడీ హయాంలోనే జరుగుతోందన్నారు. భారత్‌జోడో యాత్ర తర్వాత బిజెపి రాహుల్ గాంధీ అంటేనే భయపడుతోందని తమిలనాడునేత టిఆర్‌బాలు విమర్శించారు. మొట్టమొదటిసారి అధికారపక్ష సభ్యులు సభను కొన సాగనీయకుండా అడ్డుకోవడంజరిగిందని అన్నారు. బిఆర్ఎస్ ఎంపి కేశవరావు మాట్లాడుతూ పార్టీలకు విధివిదానాలు వేరుగా ఉంటాయని అయితే అవన్నీ కలిసి ఒకేవేదికపైకి వచ్చాయని, మమ్మల్ని వేరుచేయాలన్న ప్రయత్నాలు అన్నీ బెడిసికొట్టాయని, ఇపుడు అన్ని విపక్ష పార్టీలు పటిష్టవేదికగా మారాయని అన్నారు. రేపు ఏంజరుగుతుందన్నది మాకు వదిలేయండి ఎంత సమిష్టిగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఎదుర్కొంటారో మీరే చూస్తారు అని ప్రకటించారు. 18నుంచి 19 పార్టీలు ఆదాని అంశాన్ని లేవనెత్తాయని, రెండున్నరేళ్లలోనే 12 లక్షలకోట్లకు ఎలా ఎదిగిందని వారు సమాధానం ఇవ్వాలన ఇపట్టుబట్టారు. జెపిసి దర్యాప్తు జరిపించాల్సిందేనని పేర్కొన్నారు. ఆదాని అంశంలో ప్రభుత్వం కుంటిసాకులు చెపుతోందని, ఆదానికి మోడీకి ఏదో రహస్యం దాగి ఉందని ఖర్గే అన్నారు. ఎప్పుడు పార్లమెంటులో ఆదాని అంశం లేవనెత్తినా రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలంటే బిజెపి సభ్యులు ముందుకువచ్చారని గుర్తుచేసారు. జెపిసి దర్యాప్తునకు ఆదేశిస్తే విపక్షపార్టీల ఎంపిలకు అందుకు సంబంధించిన పత్రాలు చూసేందుకు వీలవుతుందన్నారు. రాహుల్ అనర్హత వేటుపై స్పందించిన అన్ని పార్టీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆదాని అంశంపైనా, కులగణన చేపట్టాలన్న డిమాండ్లతో ప్రతిపక్షాలు ముందుకు వెళతాయన్నారు. భవిష్యత్తు కార్యాచరణపై అన్ని పార్టీల అధ్యక్షులతో చర్చలుజరిపి నిర్ణయిస్తామని, ముందు కులగణన మా అజెండాలో కీలకమని అన్నారు. సిపిఐ, సిపిఎం, ఆర్జేడి, ఐయుఎంఎల్, జెడియు పార్టీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5328, మృతి 6 మంది

### దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,47,39,054

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5328 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,39,054 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,82,538 మంది కోలుకోగా 25,587 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,929కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,46,870కి చేరగా, 79,94,545 మంది వరకు కోలుకున్నారు. 1,48,451మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,42,466కి చేరింది. అందులో 67,62,594మంది కోలుకున్నారు. 71,643మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,78,661కి చేరింది. అందులో 40,36,856 మంది కోలుకున్నారు. 40, 328మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,97,744కి చేరింది. అందులో 35,58,478 మంది కోలుకున్నారు.

# బిజెపిలో చేరిన ఎకె ఆంటోని కుమారుడు

### ఒక్క కుటుంబంకోసం కాదు దేశం కోసం పనిచేస్తా

### పియూష్ గోయల్ సమక్షంలో పార్టీలోచేరిన అనిల్ కె ఆంటోని



**తిరువనంతపురం, ఏప్రిల్ 6:** కాంగ్రెస్ పార్టీనుంచి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించిన కొన్నరోజులకే కాంగ్రెస్ వృద్ధనేత, గాంధీ కుటుంబానికి విధేయుడుగా ఉన్న ఎకె ఆంటోని కుమారుడు అనిల్ ఆంటోని భారతీయ జనతాపార్టీలో చేరారు. అనిల్ ఆంటోని తండ్రియుపిఎ హయాంలో రక్షణశాఖ మంత్రిగా కూడాపనిచేసారు. కేంద్ర మంత్రులు పియూష్‌గోయాల్; వి మురళీధరన్‌ల సమక్షంలో ఆయన పార్టీలోచేరారు. గురువారం అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కూడా ధర్మాన్ని అనుసరించి వ్యవహాటిస్తున్నారని, ఒక కుటుంబం కోసం కాదని, దేశం కోసం పనిచేయాలన్నదే తన ధర్మమని అనిల్ పేర్కొన్నారు. ఆంటోని తిరువనంతపురానికి వచ్చిన తర్వాత ఈ తండ్రీ కుమారులిద్దరూ వేరపడినట్లు తెలుస్తోంది. ఎకె ఆంటోని రాజ్యాసభ పదవీకాలం పూర్తికావడంతో ఆంటోని తిరువనంతపురానికి చేరుకున్నారు. బిజెపిలో చేరిన అనిల్ మాట్లా డుతూ తన రాజకీయ కెరీర్ వృద్ధికి తన తండ్రి ఎంతమాత్రం ఉప యోగపడలేదని అన్నారు. ఆంటోని కుమారుడి వైఖరికి పూర్తిగా అసంతృప్తికి గురయినట్లు తెలిపారు. అయితే అనిల్‌మేజర్ అయినందున ఏంచేయాలన్న నిర్ణయం తీసుకునే హక్కు స్వేచ్ఛ ఆతడికి ఉన్నాయన్నారు. 36 ఏళ్ల అనిల్ కె ఆంటోని నాలుగురోజులక్రితమే బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలను ఢిల్లీలో కలిసి చర్చలుజరిపారు. జనవరిలోనే ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసారు. బిబిసి డాక్యుమెంటరీపై విమర్శలుచేసారు. పార్టీనుంచి రాజీనామాచేస్తూ ప్రధానిమోడీనే లక్ష్యంగాచేసుకుని ఈ డాక్యుమెంటరీ తీసారన్నారు. పార్టీకి సంబంధించిన అన్నివిభాగాల పదవులనుంచి వైదొలుగుతున్నట్లు సోషల్‌మీడియాలో చెప్పిన ఆంటోని ఇపుడు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. రాహుల్ గాంధీ పట్ల అపారమైన గౌరవాభిమానాలున్నాయని, అయితే ఆయన చుట్టూ ఉన్న నాయకులతో ఎప్పటికైనా ముప్పు ఉంటుందన్నారు. కేరళ యూనిట్ కాంగ్రెస్ తనను పక్కనపెడుతోందని, 2017లో పార్టీలో చేరినప్పటినుంచి కేరళ కాంగ్రెస్ యూనిట్ తనను పట్టించు కోలేదన్నారు. రాష్ట్ర నాయకత్వానికి తనపై సైబర్ విమర్శలు చేస్తున్నట్లు ఫిర్యాదులుచేసినా పట్టించుకోలేదన్నారు. అందువల్లనే నేను పార్టీలోచేరి తప్పుచేసినట్లు భావించానని అన్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లో శశిథరూర్‌కే మద్దతిచ్చానని అన్నారు. చంఎచాలు, సైకోపంత్‌లు కొందరితోనే పనిచేసేందుకు పార్టీ కట్టుబడి ఉందని విమర్శలుచేసారు. గడచిన కొన్నేళ్లుగా పార్టీనుంచి వెల్లువలా నేతలు బయటికిపోతున్నా టాప్ నాయకత్వం గమనించడంలేదని అన్నారు. అనేకమంది సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు, ఎంతో నైపుణ్యం ఉన్న యువత కూడా పార్టీని వీడుతున్నారని అయినా హైకమాండ్‌కు ఈవలసలు చేరడంలేదన్నారు.

## ఆక్స్‌ఫామ్ స్వచ్ఛంద సంస్థపై సిబిఐ దర్యాప్తునకు సిఫారసు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** ప్రపంచస్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎన్‌జిఒ సంస్థ ఆక్స్‌ఫామ్ భారతీయ యూనిట్ విదేశీ నిధుల క్రమబద్ధీకరణ చట్టం నిబంధనలు ఉల్లంఘించిందని కేంద్ర హోంశాఖ సిబిఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఆక్‌సఫామ్ ఇండియా తన విదేశాలనుంచి వచ్చిన నిధులను విభిన్న సంస్థలకు బదలాయించిందని, ఇతర ఎన్‌జిఒలకు సైతం పంపిణీచేసిందని, ఎఫ్‌సిఆర్ఎ కింద రిజిష్టరు అయినా కూడా ఇలాంటి బదలీఉ జరక్కూడదని ఇందుకు సంబంధించి చట్టసవరణ జరిగిందని హోంశాఖ వెల్లడిస్తోంది. ఎఫ్‌సిఆర్ఎ చట్టానికి 2020 సెప్టెంబరు 29న సవరణలు జరిగాయని, ఇవన్నీ అమలుకు వచ్చిన తర్వాతనే ఆక్స్‌ఫామ్ విదేశీ నిధులను పలుసంస్థలకు బదలాయించిందని హోంశాఖ అనుమానించింది. ఆక్స్‌ఫామ్‌కు వచ్చిననిధులను చట్టంలో ఉన్న లొసుగులను ఆధారంచేసుకుని ఇతర రిజిస్టరు అయిన సంస్థలకు బదలాయించిందని, లాభదాయక సంప్రదింపుల మార్గంలో ఈ నిధుల బదలాయింపు కొనసాగిందన్నారు. ఆక్స్‌ఫామ్ ఇండియా భారత్‌లో సామాజిక కార్యకలాపాలకు రిజిస్టరు అయింది. ఢిల్లీ కేంద్రంగా ఉన్న మేధావుల కేంద్రం పోలిసీ రీసెర్చ్ సెంటర్‌కు నిధులు బదలాయించింది. తన అనుబంధ విభాగాలు, కమిషన్ ఫోరమ్‌లోపనిచేస్తున్న సభ్యుల ద్వారా పంపిణీచేసిందని అంచనా. ఆక్స్‌ఫామ్ ఇండియా టిడిఎస్ గణాంకాలు చూస్తుంటే 12,71,188 రూపాయలు సిపిఆర్‌కు 2019:20లో చెల్లించినట్లు రిటర్నుల్లో చూపించింది. ఆక్స్‌ఫామ్ ఇండియాకు రూ.1.50 కోట్ల విదేశీ నిధులు తన విదేశీ నిధుల ఖాతాకు రాబట్టింది. అయితే ఎఫ్‌సిఆర్ఎ ఖాతాకు రావాల్సిన నిధులు నేరుగా విదేశీ ఖాతాలో జమచేసుకుందని హోంశాఖపరిశీలనలో తేలింది. తద్వారా ఎఫ్‌సిఆర్ఎ నిబంధనలు ఉల్లంఘించి నట్లు తెలుస్తోంది. గతనెల 20వ తేదీ హోంశాఖ సిబిఐ దర్యాప్తునకు ఆదేశించింది. మానవహక్కుల కార్యకర్త హర్ష్ మందిర్, మరో ఎన్‌జిఒ వ్యవస్థాపకుడు అమన్ బిరాదరిలపై దర్యాప్తునకు ఆదేశించింది. గత ఏడాది జనవరి 22వ తేదీ ఆక్స్‌ఫామ్ లైసెన్సును సస్పెండ్‌చేసింది. దీనితో హోంశాఖవద్ద సంస్థ రివిజన్‌పిటిషణ్ దాఖలుచేసింది. చట్టాలను ఉల్లంఘించిందని మార్చి ఒకట వతేదీ ఆరునెలలపాటు సస్పెండ్‌చేసింది. విదేశీ విరాళాలు అందుకుంటున్న స్వచ్ఛంద సంస్థలన్నీ కూడా విధిగా హోంశాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలి. ఆదివాసిలు, దళితులు, ముస్లింలు, అసంఘటిత రంగ కార్మికులు, మహిలలు, బాలికల రక్షణకోసం పనిచేస్తున్నామని, హింసలేని జీవితాలు కొనసాగించేవిధంగా కృషిచేస్తున్నట్లు ఆక్స్‌ఫామ్ ప్రకటించింది. 2018నుంచి 2022 మధ్యకాలంలో 1827 ఎన్‌జిఒల లైసెన్సులను రద్దుచేసినట్లు తేల్చింది. 2023 మార్చి 10వ తేదీన మరో 16,383 సంస్థల లైసెన్సులు రద్దుచేసింది. అంతేకాకుండా 44,549 కోట్ల విదేశీ నిధులు ఇప్పటివరకూ భారతీయ ఎన్‌జిఒలు గడచిన మూడేళ్లలోనే సాధించుకోగలిగాయి. 2019:20లో 16,306.04 కోట్లు, 2020:21లో 17,058.64 కోట్లు, 2021:22లో 22,085 కోట్లు విరాళాలు సేకరించినట్లు రాజ్యసభకు హోంశాఖ గతనెలలోనే నివేదిక ఇచ్చింది. ఆదాయపుపనన్నుశాఖ సిపిఆర్, ఆక్స్‌ఫామ్ ఇండియాలపై ఇప్పటికే సర్వేలునిర్వహించింది.



## ముగిసిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

### లోక్‌సభ 45 గంటలు, రాజ్యసభ 31 గంటలు

### షెడ్యూల్‌కన్నా అతి తక్కువ సమయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ముగిశాయి. ప్రతిపక్షాల ఆందోళనలతో వాయిదాల పర్వం కొనసాగింది. దాంతో, ఉభయసభల్లో ఏ అంశంపైనా చర్చ జరగకుండానే రెండో విడత సమావేశాలు ముగిశాయి. షెడ్యూల్‌కన్నా తక్కువ సమయమే పని చేశాయి. మలివిడత బడ్జెట్ సమావేశాల్లో లోక్‌సభ మొత్తంగా 45 గంటలు, రాజ్యసభ 31 గంటలు పని చేశాయని ఓ థింక్‌ట్యాంక్ సర్వే వెల్లడించింది. పార్లమెంట్ రెండో విడత సమావేశాలు మార్చి 13న ప్రారంభమయ్యాయి. అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ పరిశోధక సంస్థ ఇచ్చిన నివేదిక అంశం ఉభయసభలను కుదిపేసింది. అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుకు ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉభయసభల్లో ఆందోళనలకు దిగాయి. దాంతో, సభలు స్తంభించిపోయాయి. షెడ్యూల్ ప్రకారం మలివిడత లోక్‌సభ సమావేశాలు 133 గంటలు నిర్వహించాల్సి ఉండగా, కేవలం 45 గంటలు(34.28 శాతం) మాత్రమే జరిగాయి. రాజ్యసభను 130 గంటలు నిర్వహించాల్సి ఉండగా, 31 గంటలు(24 శాతం) మాత్రమే పని చేసిందని పిఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ డేటా తేల్చింది. లోక్‌సభలో 4.32 గంటలు, రాజ్యసభలో 1.85 గంటలు ప్రశ్నోత్తరాల కోసం కేటాయించారు. గురువారం ఉదయం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా బడ్జెట్ సమావేశాలు ముగిసినట్లు ప్రకటిస్తూ సభను నిరవధికంగా వాయిదా వేశారు. 14.45 గంటలపాటు సాధారణ బడ్జెట్‌పై చర్చించగా, 145మంది ఎంపీలు అందులో పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై 13.44 గంటలపాటు చర్చించగా, 143మంది ఎంపీలు పాల్గొన్నట్లు వెల్లడించారు. ఈ సమావేశాల్లో మొత్తం 8 బిల్లులను ప్రవేశపెట్టగా.. ప్రతిపక్షాల ఆందోళనల నడుమ ఆరు బిల్లులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

## రూ.50 లక్షల కోట్ల బడ్జెట్‌ను 12 నిమిషాల్లోనే ఆమోదిస్తారా!: ఖర్గే



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువల గురించి చాలా మాట్లాడుతుందే తప్పా. పాటించదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. పార్లమెంటు హౌస్ నుంచి విజయ్ చౌక్ వరకు నిర్వహించినో తిరంగా మార్' అనంతరం మీడియా సమావేశంలో ఖర్గే మాట్లాడారు. బడ్జెట్ సెషన్‌ను సాఫీగా నడవనీయకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆరోపించారు. పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండానే 12 నిమిషాల్లోనే రూ.50 లక్షల కోట్ల బడ్జెట్‌ను ఆమోదించింది. పైగా ప్రతిపక్ష పార్టీలు సహకరించడం లేదని ఆరోపించింది అని బిజెపి ప్రభుత్వంపై ఖర్గే మండిపడ్డారు. అధికార పార్టీ ప్రతినిధులే పార్లమెంటులో గందరగోళం సృష్టించారని ఆరోపించారు. ప్రతిపక్షాలకు సభలో మాట్లాడేందుకు అనుమతించలేదని, తన 52యేళ్ల ప్రజాజీవితంలో ఎప్పుడూ ఇలా జరగలేదని పేర్కొన్నారు. అదానీ వ్యవహారంలో సంయుక్త పార్లమెంటరీ సంఘం విచారణకు ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ఖర్గే ఈ సందర్భంగా ప్రశ్నించారు. దీని వెనుక ఏదో మతలబు దాగుందని, అందుకే జెపిసి విచారణకు అంగీకరించడం లేదని ఆరోపించారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ రెండో జాబితా

### ఖర్గే కుమారుడుసహా 42 మందికి టికెట్లు

**బెంగళూర్, ఏప్రిల్ 6:** కర్నాటక అసెంబ్లీకి పోటీ చేసే 42మంది అభ్యర్థుల రెండో జాబితాను కాంగ్రెస్ గురువారం విడుదల చేసింది. మొదటి జాబితాలో 124 నియోజకవర్గాలకు కాంగ్రెస్ తమ అభ్యర్థులను ఖరారు చేసిన విషయం తెలిసిందే. రెండో జాబితాలో ఇటీవలే ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన నలుగురికి టికెట్లు కేటాయించింది. వారిలో ముగ్గురు బిజెపి నుంచి, ఒకరు జెడిఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. బుధవారమే రెండో జాబితాను విడుదల చేయాల్సి ఉండగా, టికెట్ల కోసం పోటీ తీవ్రంగా ఉండటంతో ఒకరోజు ఆలస్యమైందని చెబుతున్నారు. ఆ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్, మాజీ సిఎం సిద్ధరామయ్య వర్గాల మధ్య పోరు తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇరువురు నేతలు తమకు అనుకూలురైనవారికి టికెట్లు ఇప్పించుకునేందుకు లాబీయింగ్ చేస్తున్నారు. బిజెపికి రాజీనామా చేసి ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన బాబూరావు చించన్‌సూర్‌కు గురుమిత్కల్ స్థానం టికెట్ ఇచ్చారు. బేలూర్ నుంచి బి.శివరామ్‌కు, మాండ్య నుంచి రవికుమార్‌కు, ఉడుపి నుంచి ప్రసాద్‌రాజ్ కచన్‌కు, తుముకూర్ సిటీ నుంచి ఇక్బాల్ అహ్మద్‌లకు టికెట్లు కేటాయించారు. మాజీ సిఎం సిద్ధరామయ్యకు వరుణ, డికె శివకుమార్‌కు కనకపుర, మల్లికార్జునఖర్గే కుమారుడు ప్రియాంక్‌ఖర్గేకు చితాపూర్(ఎస్‌సి రిజర్వ్‌డ్) స్థానం కేటాయించారు. బిజెపికి రాజీనామా చేసి, కాంగ్రెస్‌లో చేరిన పుట్టన్నకు రాజాజీనగర్ టికెట్ కేటాయించారు.



బసవతారకం ఆసుపత్రిలో 24 పడకల నూతన డేకేర్ వార్డును చైర్మన్ నందమూరి బాలకృష్ణతో కలిసి ప్రారంభిస్తున్న గవర్నర్ తమిళిసై

# కేన్సర్ రోగులకు సాంత్వన చేకూర్చడంలో

# బసవతారకం సేవలు అభినందనీయం

## గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** కేన్సర్ రోగులకు సాంత్వన చేకూర్చడంలో బసవతారకం ఇండో–అమెరికన్ ఆసుపత్రి చేస్తున్న కృషి, అందిస్తున్న సేవలు అభినందనీయమని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. ఈ మేరకు గురువారం బంజారాహిల్స్‌లోని బసవతారకం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 24 పడకల నూతన డేకేర్ వార్డును చైర్మన్ నందమూరి బాలకృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ రాకుండా ముందుగానే నివారించే చర్యలు చేపట్టాలని, అందుకోసం వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యురాలిగా హాస్పిటల్‌లో పేషెంట్లు విరివిగా రావాలని కోరుకోనని అయితే ఈ ఆ హాస్పిటల్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ వైద్యం అంది వారికి వ్యాధి నయంచేసి ఇంటికి పంపించడానికి ప్రయత్నంచేస్తే సంతోషం కలుగుతుందన్నారు. ఒక హాస్పిటల్ నడ పడం ఎంత కష్టమో వైద్యురాలిగా తనకు తెలుసని, అటువంటిది ఇంతపెద్ద హాస్పిటల్‌ను అందులోనూ 25 శాతం మందికి తక్కువ ధరలు, ఉచితంగా వైద్యం అందిస్తూ నడపడమే యాజమాన్యం చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. తన తండ్రి ఎన్టీఆర్ ఆశయాలకు అనుగు ణంగా హాస్పిటల్ నడుపుతూ గొప్ప సేవలు అందిస్తున్నారని చైర్మన్ బాలకృష్ణను గరవ్నర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిఎస్‌పిఎస్సీ చైర్మన్, సభ్యులను ఎందుకు తొలగించటం లేదు?

## ఎస్ఎస్‌సి పేపర్ లీక్ దోషులను శిక్షించాల్సిందే

## వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ఎస్ఎస్‌సి పేపర్ లీక్ దోషులను శిక్షించాల్సిందేనని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. గురువారం ఈమేరకు ట్వీట్ చేశారు. కానీ ఎస్ఎస్‌సి పేపర్ లీక్ దర్యాప్తు మీద పెట్టిన శ్రద్ధ టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ మీద ఎందుకు పెట్టడం లేదన్నారు. బిఆర్ఎస్ పెద్ద తలకాయాలు బయటపడతాయనా? అన్నారు. బంది పోట్ల రాష్ట్ర సమితి నేతల కండ్లకు, చెవులకు 30 లక్షల మంది నిరుద్యోగుల కన్నీటి రోదన కనపడటం, వినపడటం లేదా అన్నారు. ఎస్ఎస్‌సి పేపర్ బయటకు వచ్చేంతగా తలుపులు తెరిచారు. అంటే మీద దిక్కుమాలిన పాలన కాదా అన్నారు. పేపర్ బయటకు రాగానే ముగ్గురు టీచర్లను డిస్మిస్ చేసి బలి చేసిన మీరు, టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగులు, బోర్డు సభ్యులు, చైర్మన్‌లు వెంటనే ఎందుకు తొలగించలేదన్నారు ఇందులో బిఆర్ఎస్ బడా నేతల హస్తం ఉందనా? లేక వాళ్లంతా మీ తొత్తులనా? ఎస్ఎస్‌పి పేపర్ లీకుల్లో స్వయానా ప్రతిపక్ష నేతల హస్తం ఉందని తేల్చిన నీ పోలీసు వ్యవస్థ అన్నారు. టిఎస్‌పిఎస్‌సి లీకుల స్కాంలో దాగి ఉన్న నీ ఇంటి దొంగలను బయట పెట్టకపోతే రానున్న ఎన్నికల్లో నీ ప్రభుత్వానికి నిరుద్యోగులు ఘోరి కట్టడం తథ్యం అన్నారు.

# అటవీ ఆక్రమణల పట్టాలపై కుట్ర

## సిఎం కెసిఆర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** అటవీ భూముల ఆక్రమణకు పట్టాలు చేసే క్రమంలో ఒక కుట్ర జరుగుతోందని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చింది. దీనిపై విచారణ కమిటీని వేసి అర్హులైన వారికి మాత్రమే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి గురువారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ఒక లేఖ రాశారు. దాన్ని మీడియాకు విడుదల చేస్తూ చట్టాన్ని పక్కన పెట్టి అటవీ భూముల పంపకాన్ని చేపట్టడం సరికాదని, ఇందువల్ల తెలంగాణలో అడవులు అంతరించిపోవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. అటవీ హక్కుల చట్టాన్ని, సుప్రీంకోర్టు ఉత్తర్వులను పక్కనపెట్టి రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ కొత్తగా దరఖాస్తులను తీసుకుని అటవీ ఆక్రమణలను పట్టాలు చేయాలని నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా అటవీ ఆక్రమణ 2005 కంటే ముందు జరిగిందని చెబితే చాలని ఒక విచిత్రమైన వాదనను తెరపైకి తెచ్చిందని పేర్కొన్నారు. 2005 నుండి ఇప్పటి వరకూ దాదాపు 11.5 లక్షల అటవీ భూమి ఆక్రమణకు గురికాగా అదంతా ఈ సంవత్సరానికి ముందే జరిగిందనే కుట్ర జరుగుతోందని అభ్యంతరం వ్యక్తం చేశారు. భూ పంపకం ద్వారా ఎన్నికల్లో లబ్ది చేకూరవచ్చునోమో కాని దీర్ఘకాలికంగా పర్యావరణానికి చాలా నష్టం జరుగుతుందని తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి తీసుకునే అన్ని చర్యలను స్వాగతిస్తున్నామని, అదే సమయంలో అటవీ హక్కుల చట్టానికి, కోర్టు ఉత్తర్వులకు లోబడి మాత్రమే పట్టాలు ఇవ్వాలని స్పష్టం చేశారు.

# రూ.10 వేల కోట్లకుపైగా ఫుడ్ ప్రాసెసింగ్ మూలధనం

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022–23 ఆర్థికసంవత్సరంలో తెలంగాణలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో స్థిర మూలధనం 10 వేల కోట్ల రూపాయలను దాటే అవకాశం ఉంది. ఎనిమిదేళ్ల క్రితం ఈ రంగంలో స్థిర మూలధనం 4,436 కోట్ల రూపాయలు ఉండగా, ఇది ఇప్పుడు 53 శాతం పెరిగి రూ. 6,812 కోట్ల రూపాయలకు చేరుకున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. అలాగే 2,500 కోట్లకు పైగా పెట్టుబడులతో పలు మెగా ప్రాజెక్టులు అండర్ ఇంప్లిమెంటేషన్‌లో ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తం గా 7,150 ఎకరాల్లోన 21 ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను ఏర్పాటు చేయడం జరిగింది.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మూడో చార్జిషీట్ దాఖలు చేసిన ఇడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 6:** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఈడీ మరో చార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టులో అనుబంధ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కుంటున్న మాగుంట రాఘవ,గౌతమ్ మల్హోత్ర,రాజేశ్ జోషిలపై ఈడీ చార్జ్‌షీట్ వేసింది. ఫిబ్రవరి 7వ తేదీన గౌతమ్ మల్హోత్ర,8న రాజేశ్ జోషి, 10న మాగుంట రాఘవను అరెస్ట్ చేసినట్లు ఈ చార్జ్‌షీట్‌లో ఈడీ తెలిపింది. ఈ అనుబంధ చార్జ్‌షీట్‌పై ఈనెల 14న సిబిఐ ప్రత్యేక కోర్టు విచారణ జరపనుంది. కేసు దర్యాప్తును సంబంధించి ఈ అనుబంధ చార్జ్‌షీట్‌లను పరిగణలోకి తీసుకోవాలో లేదో అనే విషయాన్ని సిబిఐ ప్రత్యేక కోర్టు తేల్చనుంది.

# గూండాయిజం చేస్తోన్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు

## బండి సంజయ్‌పై పిడియాక్ట్ నమోదు చేయాలి

## బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు గుండాయిజం చేస్తున్నాయని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులు జీవితాలతో, బిజెపి పార్టీ పదో తరగతి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని ఆంగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు గురువారం బిఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మెసేజ్ రిసీవ్ చేసుకోవడం నేరం కాదని ..కానీ కుట్ర చేయడం నేరమన్నారు. అందులో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ భాగం కావడం ఘోరమైన తప్పు అని అందుకే బండి సంజయ్‌పై పిడియాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈరాష్ట్రంలో రాజకీయం చేసే అర్హత బిజెపి వాళ్లకులేదని తెలంగాణ విద్యార్థులు, నిరుద్యోగులు, వారి తల్లిదండ్రులు పేపర్ లీకేజీల వల్ల ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదోతరగతి ప్రశ్నాపత్రం లీక్ అయ్యిందని అందులో ముగ్గురు అధికారులను సస్పెండ్ చేశారు. వరంగల్‌లో హిందీ పేపర్ లీక్‌కావడం ..ప్రశ్నాపత్రాన్ని దాదాపు రెండువందల మందికి షేర్ చేశారని అన్నారు. విచారణలో 120 ఐపిసి కింద బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్ట్ చేశారని ఆర్ఎస్‌పి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కుట్రతో పదోతరగతి ప్రశ్నాపత్రం లీక్ చేసి ఆందోళనకు గురిచేసే ప్రయత్నం చేశారని అన్నారు. ఈఘటపై వరంగల్ సిపి రంగనాథ్‌ను అభినందిస్తున్నానన్నారు. ఇందులోనే ఇంత కుట్రల చేస్తే రాబోయే రోజుల్లో మతకల్లోలాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. బండి సంజయ్ ఇప్పుడే కాదు అనేక సందర్భాల్లో కూడా అనేక వ్యాఖ్యలు చేశారని ఆయనపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత కెసిఆర్‌కు లేదు

## మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** నగరంలో ఏర్పాటు చేస్తున్న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత సిఎం కెసిఆర్‌ఉ లేదని మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అంబేద్కర్ జయంతి, వర్ధంతిలను అధికారికంగా జరపడం ఆనవాయితీని కెసిఆర్ మరిచిపోయాడన్నారు. ఏ రోజు కెసిఆర్ అంబేద్కర్‌ను గౌరవించలేదన్నారు. ఏ రోజు వర్ధంతిలో పాల్గొనలేదన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని వాడుకుని దళితలను దగా చేయాలని చూస్తున్నారన్నారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, కెసిఆర్ రాజ్యాంగం నడుస్తుందన్నారు. నేరెళ్ల సంఘటన నుంచి మరియమ్మ లాకప్‌డెత్ వరకు ఎంతో మంది దళితులపై దాడులు జరిగినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. దళితులకు మూడు ఎకరాలు ఇస్తా అని దగా చేశాడని, దళితులను ఉచిత కరెంటు స్కీంను ఎత్తేసాడన్నారు. తొమ్మిది సంవత్సరాల పాపాలను అంబేద్కర్ విగ్రహంతో కడుక్కోవాలని చూస్తున్నారని, అంబేద్కర్‌ను ఓట్ల కోసం కెసిఆర్ వాడుకుంటున్నాడన్నారు. విగ్రహం ఏర్పాటును వ్యతిరేకించడంలేదని, విగ్రహా ఆవిష్కరణ దళితులతో చేయించాలని అంటున్నామన్నారు. ఈనెల 14వ తేది వరకు దళితులకు జరిగిన అన్యాయంపై దళితులపై చైతన్యం చేసేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఎన్నికలు వస్తేనే దళిత బంధు గుర్తుకు వస్తుందా అంటూ ప్రశ్నించారు. ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతం మాట్లాడుతూ కెసిఆర్ దళిత ద్రోహి అన్నారు. కెసిఆర్ దళితులకు చేసిన ద్రోహంపై ఈనెల 14న చార్జ్‌షీట్ విడుదల చేస్తామన్నారు. దళితులకు క్షమాపణ చెప్పి 125 అడుగుల విగ్రహం ఆవిష్కరించాలన్నారు. దళితులకు ఇందిరమ్మ భూములను కెసిఆర్ లాక్కున్నారన్నారు. కొంతమంది టిఆర్ఎస్ కార్యకర్తలతో దళితబంధు ఇస్తున్నారన్నారు.

# విద్యార్థి, నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటం



కార్యాచరణ ప్రకటిస్తున్న ప్రొఫెసర్ కోదండరాం, మల్లు రవి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

## 18న ఇందిపార్క్ వద్ద 'నిరుద్యోగుల గోస' నిరసన దీక్ష

## టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజి ఐక్యపోరాట కమిటీ


**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** గ్రూప్1 పేపర్ లీకేజీకి కారకులైన టిఎస్‌పిఎస్సీ బోర్డు చైర్మన్ ,సభ్యులను వెంటనే తొలగించాలని అఖిలపక్షం నేతలు డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్సీ పోరాట కమిటీ పేరుతో ఐక్యపోరాటం చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో పోరాట కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లురవి అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం పేపర్ లీకేజీ అంశంపై అఖిలపక్షం కార్యాచరణను ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేపర్ లీకేజీలో విద్యార్థులకు న్యాయం జరిగేదాకా ఐక్యపోరాటం చేస్తామని తెలిపారు. ప్రశ్నాపత్రాలు లీకేజీ తీవ్రమైన సమస్య అని ,దీనిపై గట్టిగా పోరాటం చేయాలని నిర్ణయించామన్నారు. సిఎంకు లేఖలు రాసినా, గరవ్నర్ దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈనేపథ్యంలో నిరుద్యోగులకు అఖిలపక్షమే భరోసా ఇవ్వాలని నిర్ణయించిందని అందులో భాగంగానే ఈనెల 18న ఇందిరాపార్క్ వద్దునిరుద్యోగుల గోస " పేరుతో నిరసన దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఈదీక్షకు విద్యార్థులు, మేధావులు అన్నిపార్టీల నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. త్వరలోనే అన్ని జిల్లాలు, అన్ని కోచింగ్‌సెంటర్లు, యూనివర్సిటీలు, లైబ్రరీలు తిరిగి విద్యార్థులు, నిరుద్యోగులను కలిసి భరోసా కల్పించి చైతన్యపరుస్తామని తెలిపారు. ప్రస్తుత టిఎస్‌పిఎస్సీ బోర్డును తక్షణమే రద్దు చేసి కొత్తబోర్డును నియమించిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలన్నారు. అలాగే ఉమ్మడి ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రపతి,ముఖ్యమంత్రి, గవర్నర్‌కు లేఖలు రాస్తామన్నారు. తెలంగాణ ఉద్యమంతో సంబంధం ఉన్నవారు తమతో కలిసి వచ్చేవాళ్లతో కలిసి ముందుకు సాగుతామనానరు. బిఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో నెలరోజు నుంచి రకరకాల కుట్రలు జరుగుతున్నాయన్నారు. కెటిఆర్‌కు ఏం సంబంధం ఉందని పేపర్‌లీకేజీపై మాట్లాడుతున్నాడని ఆయన టిఎస్‌పిఎస్సీకి, సిట్‌కు పిఆర్ఓనా అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేత మల్లురవి మాట్లాడుతూ టిఎస్‌పిఎస్సీలో పేపర్‌లీకులు అయినట్లు సిట్ చెప్పిందని దీంతో 30లక్షల మంది నిరుద్యోగులు నష్టపోయారన్నారు. ప్రభుత్వం చేస్తున్న పొరపాట్లను ప్రతిపక్షాలు ప్రశ్నిస్తాయని ఈకేసును సిట్‌తో కాకుండా సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్, సిపిఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకురాలు రమాదేవి,సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు చలపతిరావు, టిజెఎస్ యువజనవిభాగం అధ్యక్షులు సయ్యద్‌సలీంపాషా, చరణ్‌యాదవ్, దయాకర్, పవన్ మల్లాడి, వివిధ ప్రజా,యువజన ,విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కామన్ ఎంట్రన్స్‌లకు కొనసాగుతున్న దరఖాస్తుల ప్రక్రియ

## ఇప్పటివరకు 3.39 లక్షల మంది దరఖాస్తు

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ ఉన్నత విద్యాకోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షల దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతోంది. ఇంజినీరింగ్‌తోపాటు వివిధ వృత్తివిద్యా కోర్సుల్లో 2023–24 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం కామన్ ఎంట్రన్స్ టెస్ట్(సెట్స్)లను రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఇప్పటికే సెట్స్‌కు సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇప్పటివరకు కామన్ సెట్స్‌కు 3,39,980 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అందులో అత్యధికంగా ఎంసెట్–2023కి 2,66,680 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎంసెట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి తుదిగడువు అపరాధ రుసుం లేకుండా ఈ నెల 10 వరకు అవకాశం ఉంది. ఎంసెట్ పరీక్షలను మే 10 నుంచి 14 వరకు నిర్వహించనున్నారు. ఇసెట్‌కి 15,285 మంది దరఖాస్తు చేసుకున్నారు. అపరాధ రుసుం లేకుండా మే 2 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. పరీక్షను మే 20న నిర్వహిస్తారు. ఐసెట్‌కు సంబంధించి ఇప్పటివరకు 20,150 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను మే 6 వరకు స్వీకరిస్తారు. పరీక్షను మే 26, 27 తేదీల్లో నిర్వహించనున్నారు. పిజి ఇసెట్ పరీక్షకు 3,846 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 30 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. పరీక్షలను మే 29 నుంచి జూన్ 1 వరకు నిర్వహిస్తారు. లాసెట్, పీజీ లాసెట్‌కు ఇప్పటివరకు 24,583 మంది దరఖాస్తు చేసుకున్నారు. అపరాధ రుసుం లేకుండా ఈ నెల 20 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. పరీక్షలను మే 25న నిర్వహించనున్నారు. ఎడ్‌సెట్ పరీక్షకు 8,820 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను ఈ నెల 20 వరకు అపరాధ రుసుం లేకుండా స్వీకరిస్తారు. మే 18న ఎంట్రన్స్ పరీక్షను నిర్వహిస్తారు. పిఇసెట్ పరీక్షకు ఇప్పటివరకు 616 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను మే 6 వరకు స్వీకరించనున్నారు. పరీక్షలను జూన్ 1 నుంచి 10 వరకు నిర్వహించాలని ఇప్పటికే తెలంగాణ ఉన్నత విద్యా మండలి షెడ్యూల్‌ను ప్రకటించింది. వివిధ ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఉన్నత విద్యా మండలి అధికారులు సూచించారు.

# రాష్ట్రంలో అరాచక పాలన



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీజీవన్‌రెడ్డి

## టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజిలో మంత్రి కెటిఆర్‌ను విచారించాలి

## లీకేజి చర్చ కనుమరుగు చేసేందుకు బండి సంజయ్ అరెస్ట్ తెరపైకి

## కవిత అరెస్టు విషయంలో ఉదాసీనత ఎందుకు?

## ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని రాష్ట్రంలో జరుగు తున్న సంఘటనలు కప్పిపుచ్చడానికే ఎంపి బండి సంజయ్‌ని అరెస్టు చేయడం స్పష్టంగా తెలుస్తుందని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరాభవన్‌లో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. టిఎస్‌పిఎస్సీలో రాజశేఖర్‌రెడ్డి, ఆంధ్ర ఉద్యోగి ఎలా చొరబడ్డారు. ప్రభుత్వ పెద్దల అండదండలతోనే ఎటువంటి అర్హత పరీక్షలు లేకుండా చొరబాటు జరిగిందని అన్నారు. రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ జగన్మోహన్‌రావు మంత్రి కెటిఆర్‌కు అత్యంత సన్నిహితుడు, ఆత్మీయుడు. మంత్రి కెటిఆర్ ఇటీవల సిరిసిల్ల సమావేశంలో మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని వందకు పైగా ఒక్కరికి మాత్రమే మార్కులు వచ్చాయని అన్నారని,సిట్ విచారణలో మాత్రం 30 మందికి పైగా 100 మార్కులు వచ్చినట్లు ప్రచారం జరుగుతుంది.ఈ విషయమై మంత్రి కెటిఆర్ శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.

### ఆంధ్ర ఉద్యోగి టిఎస్‌పిఎస్సీలోకి ఎలా చొరబడ్డాడు?

రాజశేఖర్ రెడ్డి టిఎస్‌పిఎస్సీలో నియామకంపై రాజకీయ ప్రమేయం ఉందని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు.ప్రభుత్వాన్ని ఎవరు ప్రశ్నించకూడదనేదే లక్ష్యంగా కనబడుతోంది.రేపు తనకు నోటీసులు వచ్చినా ఆశ్చర్యం లేదని జీవన్‌రెడ్డి అన్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రశ్నపత్రాల లీకేజి మాట్లాడడంతోనే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయని అన్నారు.

# సిలబస్‌ను మార్చవచ్చు.. చరిత్రను మార్చలేరు

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** సిలబర్‌ను మార్చవచ్చు కానీ, చరిత్రను మార్చలేరని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పాఠ్యాంశాలను మార్చినంత మాత్రన చరిత్రను ఎవరూ దాచి పెట్టలేరు అన్నారు. విద్యార్థులను అన్ని విషయాలను, వాస్తవాలు అంతర్జాలాలలో అందుబాటులో ఉంటుందనే విషయాన్ని మరిచిపోవద్దన్నారు. సిలబస్‌లో ఆదారీనిపై హిడెన్ బర్గ్ వెల్లడించిన పత్రాలు చేర్చాలన్నారు. 11, 12 తరగతుల సిలబస్ నుంచి గాంధీజీ పాఠాలను తొలగించి ఎన్‌సిఇఈఆర్‌టి 2014 నుంచి ఇప్పటి వరకు దేశంలో జరిగిన ఆర్థినేరాలను, ఆదానీ వ్యవహారంపై హిడెన్‌బెర్గ్ వెల్లడించిన పత్రాలను సిలబస్‌లో చేర్చాలన్నారు. రూ.1000 నోట్లను ఆకస్మికంగా రద్దు చేయడంతో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను, కరోనా పేరుతో ఏ మాత్రం వ్యవధి ఇవ్వకుండా విధించిన లాక్‌డౌన్ వల్ల కార్మికులు తమ కుటుంబాలను చేరుకోవడానికి వందలాది మైళ్ల నడిచిన వెళ్లిన దృశ్యాలు, పడిన వెతలను సిలబస్‌లో చేర్చాలన్నారు. మహాత్మాగాంధీ ప్రబోధించిన హిందూ, ముస్లింల ఐక్యమత్యం, కొద్ది కాలం ఆర్ఎస్ఎస్‌పై నిషేదం అనే పాఠ్యాంశలాలను తొలగించడమంటే, భవిష్యత్తులో అధికారంలో ఉన్న పార్టీ కార్యాచరణ దేశంలో జరగబోయే పరిణామాలను అద్దం పడుతుందన్నారు. విద్యార్థుల సిలబస్ కక్షపూరితంగా, పక్షపాతంగా రూపొందించవద్దన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు రాజకీయ సంకుచిత్వతంతో కాకుండా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలన్నారు.



# ఒబిసి రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో పోరాటం చేస్తాం

## ఆర్.కృష్ణయ్య బృందానికి ఖర్గే, ఏచూరీ హామీ

**హైదరాబాద్, ఏప్రిల్ 6,ప్రభాతవార్త:** చట్టసభల్లో ఓబిసిలకు జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పించేందుకు రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో బిజెపి ప్రభుత్వంపై పోరాటం చేస్తామని ఏఐసిసి అధ్యక్షులు ,పార్లమెంటరీ పార్టీనేత మల్లిఖార్జున ఖర్గే ,సిపిఎం జాతీయ నేత సీతారాం ఏచూరీలు బిసి ఉద్యమ జాతీయ నేత రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య బృందానికి హామీ ఇచ్చారు.ఈమేరకు ఢిల్లీలో వారిని కలిసి బిసిఉద్యమానికి మద్దతు తెలపాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏరానపటు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా బిసి సంఘాలు పోరాటం చేస్తున్న బిజెపి ప్రభుత్వం నిమ్మకు నీంత్తినట్లు వ్యవహరిస్తుందని ఆర్.కృష్ణయ్య ఖర్గే,ఏచూరీలతో పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం ఓబిసిల పట్ల వివక్ష చూపుతుందని బడ్జెట్ కేటాయింపుల్లో మొత్తంబడ్జెట్‌లో ఒక్కశాతం కూడా నిధులు కేటాయించకపోవడం తీవ్ర అన్యాయమని దీనిపై పార్లమెంట్‌లో కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆర్.కృష్ణయ్య కోరారు. ఈప్రతినిధి బృందంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, భూపేష్‌సాగర్, కె.రాము భూషయ్య, వేముల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# జనగామలో గంటల వ్యవధిలోనే భార్యాభర్తల ఆత్మహత్య

## భార్య మృతితో మనోవేదనకు గురైన ఎస్ఐ

## సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఎస్ఐ శ్రీనివాస్ మృతి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లాకేంద్రంలో గంటల వ్యవధిలోనే దంపతులు ఇద్దరు ఆత్మహత్యకు పాల్ప డ్డారు. సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం.. జనగామలో కొన్నే ళ్లుగా ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న కాసర్ల శ్రీనివాస్(52) భార్య స్వరూపతో కలిసి పట్టణంలోని వెంకన్నకుంటలో నివాసం ఉంటున్నారు. బుధవారం రాత్రి భార్యభర్తలు గొడవపడినట్లు స్థానికులు తెలిపారన్నారు. గురువారం ఉదయం ఎస్ఐ భార్య స్వరూప (45) బాత్‌రూమ్‌లోని కిటికికి చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కాగా నిద్రనుంచి లేచి బాత్‌రూమ్‌కు వెళ్లిన శ్రీనివాస్‌కు భార్య ఉరేసుకుని విగత జీవిగా ఉండడం చూసి బోరున రోదిస్తుండడంతో విషయం తెలుసు కున్న స్నేహితులు, బంధువులు ఇంటికి వచ్చి శ్రీనివాస్‌ను పరామర్శించారు



. ఎస్ఐ నివాసానికి ఏసీపీ దేవేందర్‌రెడ్డి, పట్టణ ఇన్‌చార్జి సీఐ నాగబాబు చేరుకుని పరిశీలించారు. భార్య మృతికి గల కారణాలను ఎస్ఐ శ్రీనివాస్‌ను ఉన్నతాధికారులు అడిగి తెలుసుకున్నారు. అయితే అప్పటివరకు బెడ్‌రూమ్‌లో ఉన్న ఎస్ఐ శ్రీనివాస్ బాత్‌రూంకి అని చెప్పి లోపలికి వెళ్లి తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.

ఎస్ఐ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, వారు ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నారని తెలిపారు. బుధవారం రాత్రి శ్రీనివాస్, స్వరూపల మధ్య కుటుంబ, ఆర్థికసంబంధిత విషయాలపై గొడవ జరిగిందని తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణ జరిగాక మిగిలిన విషయాలు వెల్లడిస్తామని డీసీపీ తెలిపారు. అనంతరం ఎస్ఐ దంపతుల మృతదేహాలను జనగామ జిల్లా ఆస్పత్రిలో పోస్ట్‌మార్టం అనంతరం వారి స్వస్థలమైన గోదావరిఖనిలోని పెద్దపల్లికి తరలించారు.

### ఎస్ఐ శ్రీనివాస్ భౌతికకాయానికి నివాళులర్పించిన వరంగల్ సిపి

భార్య చనిపోయిందనే మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిన జనగామ ఎస్ఐ కాసర్ల శ్రీనివాస్‌తోపాటు అతని భార్య భౌతికకాయాలను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎవి.రంగనాథ్ సందర్శించారు. ఎస్ఐ శ్రీనివాస్ దంపతుల భౌతికకాయాలపై కమిషనర్ పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం ఎస్ఐ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# తెలంగాణ వ్యతిరేకశక్తులకు కేరాఫ్ అడ్రస్‌గా బిఆర్ఎస్

## తెలంగాణ వద్దన్న ఎంఐఎం పార్టీతో చాలా సన్నిహితంగా ఉంటున్న బిఆర్ఎస్


## బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా 43వ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ వ్యతిరేక శక్తులకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం రాష్ట్ర కార్యాలయంలో బిజెపి నాయకులతో కలిసి ప్రధాని నరేంద్రమోడి ప్రసంగం విన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులకు శుభాకాంక్షలు తెలిపి, అనంతరం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడారు. 1980 ఏప్రిల్ 6వ తేదిన ఢిల్లీలో అటల్ బిహారి వాజ్‌పేజ్ అధ్యక్షతన పార్టీ స్థాపించారని, ముంబైలో జరిగిన పార్టీ మొదటి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారన్నారు. జాతీయ వాదం కోసం పుట్టిన బిజెపి మొదట్లో అధికారంలోకి వచ్చే అవకాశం లేదని మాట్లాడారన్నారు. కానీ కార్యకర్తల కష్టం సిద్ధాంతాలు, విధానాల ఆధారంగా బిజెపి అధికారంలో వచ్చిందన్నారు. సిద్ధాంతాలు కోసం అనేక మంది కార్యకర్తలు త్యాగాలు చేశారు, వారిని స్మరించుకోవాలని, లక్షలాది మంది కార్యకర్తలు అనేక పోరాటాలు చేశారన్నారన్నారు. నరేంద్రమోడి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి కోసం పూర్తి అంకితభావంతో పనిచేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ వ్యతిరేక శక్తులకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. తెలంగాణ వద్దన్న ఎంఐఎంతో టిఆర్ఎస్ పార్టీ సన్నిహితంగా ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పార్లమెంటు నుంచి పంచాయతీ వరకు అనేక సంఘాలతో పార్టీలతో కలిసి పోరాటం చేసామని అందుకే తెలంగాణ వచ్చిందన్నారు. అనేక సందర్భాల్లో కేవశరావుతో పాటు చాలా మంది బిఆర్ఎస్ నాయకులు బిజెపి లేకపోతే తెలంగాణ వచ్చేది కాదని చెప్పారని, తెలంగాణ సమాజం అంతా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిందని, 1200 మంది ఆత్మబలిదానాలు చేసుకున్నారన్నారు. కానీ కెసిఆర్ కుటుంబమే తెలంగాణ వచ్చినట్లు చెపుకుంటుందన్నారు.

ఈ రోజు ప్రజలతో కలిసి పోరాటం చేస్తున్న బిజెపి బండి సంజయ్‌పై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారన్నారు. నిజాం ఆలోచన విధానాలతో ఎంఐఎంతో కలిసి బిజెపి అణచివేయాలని చూస్తున్నారు. బండి సంజయ్ అరెస్టుతో బిజెపి పోరాటాలు ఆగవు లక్షల మంది కార్యకర్తలు దేనికైనా సిద్ధంగా ఉన్నారు. నేడు బిజెపికి తెలంగాణ సమాజం అండగా ఉందన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన పోవాలని తెలంగాణ సమాజం కోరుకుంటుందన్నారు. ఈనెల 8న ప్రధాని రాష్ట్రానికి రాబోతున్నారన్నారు. ప్రధాని మోడి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు అవినీతికి కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పోరాటంచేస్తుందన్నారు. కుటుంబ పాలనను కూకటి వేళ్లతో పెకలించేంత వరకు బిజెపి పార్టీ కార్యకర్తలు నిద్రపోరన్నారు.

## దక్షిణ మధ్య రైల్వే అదనపు జిఎంగా ఆర్. ధనుంజయులు



**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** దక్షిణ మధ్యరైల్వే అదనపు జనరల్ మేనేజర్(ఏజీఎం)గా ఆర్. ధనుంజయులు గురువారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఐఆర్‌టీఎస్ 1988 బ్యాచ్‌కు చెందిన అధికారిగా ఉన్న ధనుంజయులు దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్‌గా విధులు నిర్వహించారు. మొట్టమొదటగా ఆయన రైల్వేలో ఏరియా ఆఫీసర్, వాల్తేర్‌గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్, హైదరాబాద్, విజయవాడ విభాగాల సెక్రటరీ జనరల్ మేనేజర్, డిఆర్ఎంగా విధులు నిర్వహించారు. అదేవిధంగా కంటేనర్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(కాంకర్) చీఫ్ జనరల్ మేనేజర్‌గా డిప్యూటేషన్‌పై పనిచేశారు. రైల్వే కార్యకలాపాలు, మౌలిక సదుపాయాల ప్రణాళిక రంగాల్లో విధానాల రూప కల్పన, పరిపాలనాపరిదిగా అనుభవం ఉన్న అధికారిగా పేరుతెచ్చుకున్నారు. విదేశాల్లో అనేక వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు వెంకట్‌కు బెయిల్

### చంచల్‌గూడా నుంచి విడుదల అయిన నేతలు

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పదవ తరగతి పరీక్ష లీకేజ్ వ్యవహారంలో ఎస్ఎస్‌సి బోర్డు కార్యాలయం ధ్వంసం కేసులో అరెస్టు అయిన కాంగ్రెస్ నేతలు చంచల్‌గూడ జైలు నుంచి విడుదల అయ్యారు. ఎస్ఎస్‌సి పరీక్ష పత్రాల లీకేజీ చేసి విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారంటూ ఎస్ఎస్‌సి కార్యాలయాన్ని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూరి వెంకట్‌లతో పాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున బోర్డు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఫోర్నులు, ఇతర సామాగ్రిని ధ్వంసం చేశారు. ఈ కేసులో అరెస్టు చేసి వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. వారిని గురువారం బెయిల్ రావడంతో సాయంత్రం విడుదల అయ్యారు. ఈ సందర్భంగా బయటకు భారీ ర్యాలీగా బయటకు వచ్చారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, విద్యార్థులు, నిరుద్యోగులతో చెలగాటం ఆడుతున్నారన్నారు. నిరుద్యోగులకు నోటిఫికేషన్లు ఇవ్వకపోగా, వారి ప్రాణాల పోయేలా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. మరోవైపు విద్యార్థులకు సంబంధించి పేపర్ లీకేజీ వ్యవహారంలో కూడా ప్రభుత్వం తీరు దారుణంగా ఉందన్నారు. అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా అన్న అనుమానం కలుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై,నేతలపై ఇప్పటి వరకు చర్యలు లేవన్నారు.

భారీ ర్యాలీ

కాగా చంచల్‌గూడ జైలు నుంచి విడుదల అయిన కాంగ్రెస్ నేతలకు స్వాగతం పలికారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూరి వెంకట్ ప్రత్యేకంగా ర్యాలీలు నిర్వహించారు. వీరితో పాటు ఎన్ఎస్‌యుఐ హైదరాబాద్ అధ్యక్షులు అభిజిత్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి విఘర్, ప్రధాన కార్యదర్శి రంజిత్‌లు ఉన్నారు.



## పొలిటికల్ గేమ్ ఆడుతున్న సిఎం కెసిఆర్

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పొలిటికల్ గేమ్ ఆడుతున్నారంటూ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపిని ప్రజల్లో ఎదుర్కొనే శక్తి లేక బట్టకాల్చి మీద పడేస్తున్నారన్నారు. టిఎస్‌పిఎస్‌సి లీకేజీలో ఏ ఒక్క మంత్రి కూడా నోరు విప్పలేదన్నారు. పదో తరగతి ప్రశ్నాపత్రం వాట్సప్‌లో బండి సంజయ్‌కి చేరడం నేరమా అంటూ ప్రశ్నించారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు బండి సంజయ్‌ను అరెస్టు చేశారన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అనేది మంత్రి కెటిఆర్ వర్తిస్తుందన్నారు. కెటిఆర్ భాషలో తండ్రిని మించి పోయారన్నారు. ప్రధానిని కూడా లెక్క చేయకుండా మంత్రి కెటిఆర్ మాట్లాడుతున్నారన్నారు. పోలీసులు పూటకో మాట మాట్లాడుతున్నారని, టిఎస్‌పిఎస్‌సి లీకేజీ వ్యవహారం నుంచి తప్పించుకోవడానికి అరెస్టులుచేశారన్నారు. ఐపిఎస్, ఐఏఎస్‌లు నిష్పక్షపాతంగా పనిచేయాలన్నారు. హోదా, గౌరవాన్ని ఐపిఎస్, ఐఏఎస్‌లు నిష్పక్షపాతంగా పనిచేయాలన్నారు. హోదా గౌరవాన్ని పోగట్టుకోవద్దన్నారు. భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా ఉండాలన్నారు. నియంత పోకడలను సమర్థించే అధికారులను చరిత్ర క్షమిందన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై హత్యయత్నం అంటూ దొంగ కేసులు పెట్టారన్నారు. నీల్లు, నిధులు, నియామకాలు ఎక్కడో చెప్పాలన్నారు. కెసిఆర్ పాపం ఎప్పటికీ వెంటాడుతుందో ఉంటందన్నారు. దేశంలో విపక్షాలను ఏకం చేసి నాయకత్వం వహించడానికి, మిగితా పార్టీలకు డబ్బులు పంపిస్తా అంటూ సిఎం చెప్పినట్లు మీడియాలో వస్తుందన్నారు. రాజకీయాల కోసం కవిత, ఈడి కార్యాలయం ముందు ఫోన్‌లు చూపించారన్నార. ఈడి విచారణంలో ఏం జరిగిందో ఫోన్ల గురించి కవిత చెప్పాలన్నారు.

## బండి సంజయ్ అరెస్టుపై లీగల్‌గా పోరాటం చేస్తాం

### బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టు అంశంపై లీగల్‌గా పోరాటం చేస్తామని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివగణేష్ ఎవరెవరికి ఆ పేపర్ పంపాడో, మీరు విచారణ జరిపించారా? అంటూ ప్రశ్నించారు. శివగణేష్ వాట్సప్ చెక్ చేశారా? సీజ్ చేసి కోర్టుకు అందించారా అన్నారు. రెండు గంటల తరువాత బండి సంజయ్‌కి వచ్చిందన్నారు. అంతకుముందే మీడియా ప్రతినిధులు, శాసనసభ్యులు, మంత్రులకు, ఏయే ఛానల్స్‌కు వెళ్లిందన్నారు. 4,5వ తేదిన మీడియా సమావేశంలో చాలా ఉందన్నారు. ప్రభుత్వం పెద్దలు నీ నోట ఒక కథ చెప్పించారన్నరు. బిజెపిపై కక్ష పూరితంగా వ్యవహరించడమే అన్నారు. కత్తితో పొడిచిన వ్యక్తి మొదటి ముద్దాయి అవుతాడు, కానీ చంపిన వ్యక్తిని తీసుకుని వెళ్లిన వారిని మొదటి ముద్దాయి అనరని అన్నారు. వరంగల్ సిపి రంగనాథ్ తీసిన పేపర్ ఫోటో శివగణేష్ ఫోన్ నుంచి మొదట ఎవరెవరికి వెళ్లిందో తెలిపాలన్నారు. ఒక పార్టీ పట్ల కక్ష సాధింపు వ్యవహరించడం పోలీసులకు మంచికాదన్నారు. ఏవరిదైనా వ్యక్తిగత సమాచారం కోసం టెలిగ్రాఫ్ చట్టం సెక్షన్ 92 కింద పోలీసులకు అవగాహన ఉండాలన్నారు. జిల్లా న్యాయమూర్తి మాత్రమే ఒకరి వ్యక్తిగత డాటా ఇచ్చేందుకు ఆదేశిస్తారన్నారు. కమిషనర్ అడిగారని సర్వీస్ ప్రొవైడర్లు వ్యక్తిగత సమాచారం ఇవ్వకూడదన్నారు. వరంగల్ పోలీసులు లోకసభ కార్యాలయాన్ని తప్పుదోవ పట్టించారని అన్నారు. లోకసభ సభ్యుడిగా ప్రవిలేజ్ ఉంటుందని, బండి సంజయ్ బయటకు వచ్చిన తరువాత ప్రివిలేజ్‌కు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## 11 జిల్లా జడ్జి పోస్టుల భర్తీకి హైకోర్టు చర్యలు

### 12న నోటిఫికేషన్ జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 6:** తెలంగాణలో 11 జిల్లా జడ్జి పోస్టుల భర్తీకి రాష్ట్ర హైకోర్టు చర్యలు చేపట్టింది. హైకోర్టు వెబ్‌సైట్‌లో జడ్జి పోస్టుల భర్తీకి సంబంధించిన పూర్తి వివరాలను పొందుపరిచారు. ఈనెల 12వ తేదీన నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. అదే రోజు నుంచి అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తుకు మే 1వ తేదీ వరకు అవకాశం కల్పించారు. జూన్ 24,25 తేదీల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. తదితరర వివరాల కోసం హైకోర్టు వెబ్‌సైట్‌ను సందర్శించొచ్చునని హైకోర్టు తెలిపింది. తెలంగాణ హైకోర్టు డైరెక్టర్ రిక్రూట్‌మెంట్ కింద 11 ఎంట్రీ లెవలన జిల్లా జడ్జిల పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానించింది. జాతీయ జ్యుడిషియల్ పే కమిషన్ సిఫార్సు మేరకు రూ.1,44,840 నుంచి 1,94,660 వేతన స్కేల్‌ను నిర్ణయించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోటీఫై చేశారు. దరఖాస్తును స్పీడ్ పోస్టు లేదా కొరియర్ ద్వారా లేదా వ్యక్తిగతంగా పంపవచ్చునని తెలిపారు.

## తెలంగాణ పోలీస్‌కు పిఎన్‌బి రూ.20 లక్షల విరాళం



**హైదరాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** మహిళలకు మరిన్ని మెరుగైన కార్యక్రమాలను నిర్వహించే నిమిత్తం తెలంగాణ పోలీసులకు పంజాబ్ నేషన్ బ్యాంక్ (పిఎన్‌బి) 20 లక్షల రూపాయలను విరాళంగా అందించింది. ఈ మేరకు పిఎన్‌బి గురువారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. దేశంలోనే మొట్టమొదటి సారిగా ప్రారంభించిన షీ టీమ్స్ ద్వారా మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించిందని తెలిపింది. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, పోలీస్ ఉన్నతాధికారులు శ్రీనివాస్, శిరీష, పిఎన్‌బి జోనల్ మేనేజర్ రాజీవ్‌సింగ్ ఝూ, డిప్యూటీ జెడ్ఎం రాజీవ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు గ్రాండ్ విక్టరీ

### 81 పరుగుల భారీ తేడాతో ఆర్సీబీ ఓటమి

**కోల్‌కతా, ఏప్రిల్ 6 :** ఈడెన్‌గార్డెన్స్ వేదికగా రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో కెకెఆర్ భారీ స్కోరు సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కత్తా నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 204 పరుగులుచేసింది. ప్రత్యర్థి ఆర్సీబీకి 205 పరుగుల లక్ష్యం విధించింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన రాయల్‌ఛాలెంజర్స్ 20 ఓవర్లలో 123పరుగులుమాత్రమే చేయడంతో కోల్‌కత్తాజట్టు 81 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. కెకెఆర్ స్పిన్నర్లు ఆర్సీబీ బ్యాటర్లను బెంబేలెత్తించారు. కెకెఆర్‌కు కళ్లుచెదిరే విక్టరీని తెచ్చారు. తొలుత బ్యాటింగ్‌చేసిన కెకెఆర్‌జట్టు ఒకదశలో 130 పరుగులుకూడా చేయలేదని భావించిన కోల్‌కత్తాకు లార్డ్ శార్దూల్ అద్భుత స్కోరు అందించారు.



టీమిండియా ఆల్‌రౌండర్ శార్దూల్‌ఠాకూర్ 29 బంతుల్లో 68 పరుగులుచేసాడు. తొమ్మిది ఫోర్లు మూడు సిక్సర్లు అందించాడు. రింకూసింగ్ 33 బంతుల్లో 46 పరుగులుచేసాడు. రెండుఫోర్లు, మూడు సిక్సర్లు సాధించాడు. శివతాండవంచేసారు. రహ్మేయనుల్లా గుర్బాజ్ 44 బంతుల్లో 57 పరుగులు ఆరుఫోర్లు మూడు సిక్సర్లు చేసారు. అర్ధసెంచరీతో భారీ సత్తా చూపించాడు. ఆర్సీబీ బౌలర్లలో డేవిడ్ విల్లే, కర్ణ్‌శర్మ చెరో రెండు వికెట్లు తీసారు. మైకేల్‌బ్రేస్‌వెల్, హర్షల్‌పటేల్; సిరాజ్ తలా ఒక వికెట్‌తీసారు. కోల్‌కత్తాకు ఆదిలోనే షాకులమీద షాకులు తగిలాయి. కోల్‌కత్తాను డేవిడ్ విల్లే దెబ్బతీసారు. ఒకే ఓవర్‌లో వెంకటేష్ అయ్యర్‌మూడు,మణ్‌దీప్‌సింగ్‌లను క్లీన్‌బౌలర్డ్‌చేసాడు. దీనితో కోల్‌కత్తా 26 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. అయితే మరో ఎండ్‌లో ఓపెనర్ గుర్బాజ్ అదిరిపోయే బ్యాటింగ్‌చేసాడు. వీలుచిక్కినపుడల్లా బౌండరీలు సిక్సర్లు బాదాడు. అయితే మరో ఎండ్‌లో బ్యాటర్లు తడబడ్డారు. కెప్టెన్ నితీష్‌రాణా కేవలం ఒక పరుగుమాత్రమేచేసి మైకేల్ బ్రేస్‌వెల్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. తర్వాత వచ్చిన రింకూసింగ్‌తోస్కోరుబోర్డును ముందుకుతీసుకెళ్లాడు. ఈక్రమంలో అర్ధసెంచరీ పూర్తిచేసాడు. ప్రమాదకరంగా మారుతున్న అఫ్ఘన్ బ్యాటర్‌ను శర్మ బోల్తాకొట్టించాడు. 44 బంతుల్లో 57 పరుగులుచేసిన గుర్బాజ్ పెవిలియన్‌బాటపట్టాడు. తర్వాత బంతికే ఆండ్రూ రస్సెల్‌కూడా కర్ణ్‌శర్మ బౌలింగ్‌లో కోహ్లీకి క్యాచ్ఇచ్చి డకౌట్ అయ్యాడు. దీనితో 89 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయి పీకల్లోతు కష్టాల్లోకి వెళ్లిందికెకెఆర్. అయితే శార్దూల్ మెరుపుబ్యాటింగ్‌తో కెకెఆర్ ను ఆదుకున్నాడు. వచ్చీరాగానే ఫోర్లు, సిక్సర్లతో రెచ్చిపోయాడు. మరో ఎండ్‌లో రింకూసింగ్ ఆతడికి సహకరించాడు. దీనితో కోల్‌కత్తా స్కోరుబోర్డు పరుగులు తీసింది. శార్దూల్ బ్యాటింగ్ దెబ్బకు ఆర్సీబీ ఒక్కసారిగా డిఫెన్స్‌లోకి వెళ్లింది. ఈక్రమంలో 20 బంతుల్లోనే అర్ధశతకంపూర్తిచేసాడు. శార్దూల్‌ఠాకూర్‌కి ఐపిఎల్‌లో ఇది తొలి అర్ధశతకం. ఇక చివరిలో శార్దూల్ రింకూ సింగ్‌మెరుపులు మెరిపించడంతో కోల్‌కత్తా 204 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయల్‌ఛాలెంజర్స్‌కు ఓపెనర్లు మంచి ఆరంభమే ఇచ్చారు. కోహ్లీ, డుప్లెసిస్ ఫస్ట్ వికెట్‌కు 44 పరుగులుజోడించారు. ప్రమాదకరంగా మారుతున్న ఈజోడీని సునీల్ నరైన్ విడదీశాడు. 21 పరుగులుచేసిన కోహ్లీని క్లీన్‌బౌల్డ్‌చేసాడు. ఇక అక్కడినుంచి ఆర్సీబీ వికెట్లపతనం మొదలైంది. వరుణ్‌చక్రవర్తి తన మాయాజాలాన్ని ప్రదర్శించాడు. స్పిన్‌తో ఆర్సీబీని బెంబేలెత్తించాడు. డుప్లెసిస్ 23, మాక్స్‌వెల్ ఐదు, హర్షల్‌పటేల్ అసలు పరుగులే లేకుండా తక్కువ ఛాన్స్‌లకే ఔట్ అయ్యారు. ఆర్సీబీని కష్టాల్లోకి నెట్టాడు. కొద్దిసేపటికే షాబాజ్ అహ్మద్‌ఖకూడా ఒక్కపరుగుమాత్రమేచేసిసునీల్ నరైన్‌కు ఔట్ అయ్యాడు. ఆ తర్వాత 61 పరుగులకే ఐదు వికెట్లునష్టపోయి నష్టాల్లోపడింది. మైకేల్ బ్రేస్‌వేల్, దినేస్‌కార్తీక్ ఆర్సీబీ ఇన్నింగ్స్ చక్కదిద్దాలనిప్రయత్నించినా వీరికి శార్దూల్ ఠాకూర్ అడ్డుకట్టవేసాడు. 19 పరుగులుచేసిన బ్రేస్‌వెల్ ఠాకూర్ బౌలింగ్‌లో ఐట్ అయ్యాడు. ఒకే ఓవర్‌లో ఇంపాక్ట్‌ప్లేయర్ అనూజ్‌రావత్, దినేష్‌కార్తీక్‌లను ఔట్‌చేసి యంగ్ స్పిన్నర్ సుయాష్‌వర్మ కోలుకోలేని దెబ్బతీసాడు. ఆర్సీబీ 86 పరుగులకే ఎనిమిది వికెట్లు కోల్పోయింది. చివరిలో డేవిడ్ వల్లే, ఆకాష్‌దీప్ మెరుపులుమెరిపించినా కెకెఆర్ స్పిన్ ముందు తట్టుకోలేకపోయారు. దీనితో ఆర్సీబీకి భారీ ఓటమి తప్పలేదు

## హెబియస్ కార్పస్ పిటిషన్‌పై పోలీసులకు హైకోర్టు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 6:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని ఆరోపిస్తూ బిజెపి హైకోర్టులో వేసిన హెబియస్ కార్పస్ పిటీషన్ గురువారం విచారణకు వచ్చింది. బండి సంజయ్‌ను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని ఆయన తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై వాదనలు విన్న ధర్మాసనం పోలీసులకు నోటీసులు జారీ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. అనంతరం విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

### సంజయ్ అరెస్ట్‌పై ..

తదుపరి విచారణను ఈనెల 10కి వాయిదా వేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా అక్రమంగా అరెస్ట్ చేశారని, 41ఏ నోటీసు ఇవ్వకుండా సంజయ్‌ను అరెస్ట్ చేశారంటూ సంజయ్ తరఫు న్యాయవాదులు లంచ్ మోషన్ పిటీషన్ దాఖలు చేశారు. కిలోమీటర్ల మేర వివిధ ప్రాంతాల్లో తిప్పుతూ శారీరకంగా మానసికంగా వేధించారని, పోలీసుల దాడిలో కాలికి,చేతికి గాయాలు కూడా అయ్యాయని పిటీషన్‌లో వివరించారు. ప్రశ్నపత్రం బయటకు వచ్చిన ఘటనలో తనకెలాంటి సంబంధం లేదని, ప్రభుత్వ అవినీతి, ప్రజావ్యతిరేక విధానాలపై బిజెపి పోరాడుతున్నందునే అక్రమంగా కేసులో ఇరికించారని పిటీషన్‌లో పర్కొన్నారు. ఈనెల 8న ప్రధాని పర్యటన నేపథ్యంలో అక్రమంగా అరెస్ట్ చేశారని, అరెస్ట్ విషయం లోక్‌సభ స్పీకర్‌కు సమాచారం కూడా ఇవ్వలేదన్నారు. శాంతి భద్రతల సమస్య సృష్టించి బిజెపిపై దుష్ప్రచారం చేసే ఉద్దేశంతో పోలీసులు బిఆర్ఎస్ ప్రోద్బలంతో వ్యవహరిస్తున్నారని బండి సంజయ్ పిటీషన్‌లో పేర్కొన్నారు. బండి సంజయ్ తరఫున సీనియర్ న్యాయవాది,మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు వాదించారు. హనుమండ కోర్టు విధించిన రిమాండ్‌ను రద్దు చేయాలని కోరారు. అత్యవసర విచారణ జరపాలని న్యాయస్థానాన్ని కోరారు. పార్లమెంట్ సమావేశాలు, ఈనెల 8న ప్రధాని పర్యటనలో పాల్గొనేందుకు వీలుగా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. న్యాయవాదుల అభ్యర్థనను పరిగణలోకి తీసుకున్న సీజే జస్టిస్ ఉజ్జల్ భూయాన్... మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత విచారణ జరిపారు. రిమాండ్ రద్దు చేయాలన్న పిటీషన్‌లో బెయిల్ ఎలా ఇవ్వగలమని హైకోర్టు ప్రశ్నించింది. ప్రత్యేకంగా వేరే బెయిల్ పిటీషన్ వేసుకోవచ్చునని... అవసరమైతే హౌజ్ మోషన్ వేయవచ్చనని కోర్టు తెలిపింది.

ప్రశ్నపత్రాలు బయటకు రావడం వెనుక ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే భారీ కుట్ర ఉందని,బండి సంజయ్ ప్రమేయంపై ఆధారాలు ఉన్నాయని అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్ వాదించారు. ఎఫ్ఐఆర్‌లో బండి సంజయ్‌పై నిర్దిష్ట అభియోగాలేమీ లేవు కదా అని హైకోర్టు ప్రశ్నించింది. ఆయన ప్రమేయంపై ఎలక్ట్రానిక్ ఆధారాలు ఉన్నాయని తెలిపారు. బండి సంజయ్ మొబైల్ ఫోన్ ఇవ్వడం లేదన్నారు. బాధ్యతాయుత ఎంపీగా ఉండి ప్రశ్న పత్రం బయటకు వచ్చిన విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వకుండా ఇతరులకు షేర్ చేశారన్నారు. పబ్లిక్ డొమైన్‌లో ఉన్న సమాచారాన్ని ప్రతిపక్ష నేతగా ఇతరులకు పంపిస్తే తప్పేంటని హైకోర్టు అడిగింది. పరీక్షలను దెబ్బతీసేందుకు ఇతర నిందితులను బండి సంజయ్ ప్రోత్సహించారని ఏజీ వివరించారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు దాఖలు చేయాలని ప్రభుత్వంతో పాటు... పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్రధానోపాధ్యాయుడికి నోటీసులు జారీ చేసింది. ఈనెల 10న మధ్యాహ్నం మూడున్నర గంటలకు విచారణ చేపడతామని... ఈలోగా బండి సంజయ్‌కి బెయిల్ పిటీషన్ వేసుకొనే స్వేచ్ఛ ఉంటుందని హైకోర్టు తెలిపింది. వరంగల్ కమిషనరేట్ కమలాపూర్‌లో జరిగిన హిందీ ప్రశ్నపత్రం లీకేజీ కేసులో సంజయ్‌ను పోలీసులు ప్రధాన నిందితుడిగా చేర్చిన విషయం తెలిసిందే. ఆయన ప్రోద్బలంతోనే మిగిలిన నిందితులు ప్రశ్న పత్రాన్ని పరీక్ష కేంద్రం నుంచి దొంగతనంగా సేకరించి వాట్సప్ ద్వారా సోషల్ మీడియాలో వైరల్ చేశారని ఆరోపించారు. ఆయనపై 120(బి), 420,447,505(1)(బి) ఐపిసి,4(ఏ),6,రెడ్‌విత్ 8 ఆఫ్ టిఎస్ పబ్లిక్ ఎగ్జామినేషన్ (ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీసెస్) యాక్ట్-1997,సెక్షన్ 66-డి ఐటీ యాక్ట్-2008 కింద కేసు నమోదు చేశారు. మంగళవారం అర్ధరాత్రి కరీంనగర్‌లో సంజయ్‌ను అరెస్ట్ చేసినప్పటి నుంచి బుధవారం సాయంత్రం జడ్జి ఎదుట హాజరుపరిచేవరకు అడగడుగునా ఉద్రిక్తతలు,నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. సంజయ్‌కు 14 రోజుల (ఈనెల 19 వరకు) రిమాండ్ విధిస్తూ జిల్లా ప్రధాన మున్సిఫ్ మెజిస్ట్రేట్ రాపోలు అనిత ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో రాత్రి 8-30 గంటలకు పోలీసులు సంజయ్‌ను కరీంనగర్ కారాగారానికి తరలించారు. తాజాగా ఆయన రిమాండ్‌ను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది.

# సకల కళల సమాహారం నాటకం

- **రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి**
- **వైవిధ్యభరితం 'యవనిక-2023' నాటకోత్సవం**

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** సమాజాన్ని ప్రశ్నించేది, సమాజంలోని చెడును ఎత్తిచూపించి తొలగించేది, జరుగుతున్న విషయాలను గళమెత్తి చాటేది నాటకమొక్కటేనని, నాటకానికుండే వైశిష్టం చాలాగొప్పదని, కళలన్నీ ఒకెత్తయితే నాటకం చాక్షుసక్రతువని, చూడడానికి ఒక యజ్ఞంలాంటిదని, సర్వకళల సమాహారంగా నాటక కళని, అందరూ కలిసి సమానంగా పనిచేస్తేనే విజయవంతమయ్యే యజ్ఞతుల్యమైందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. అలాంటి యజ్ఞాన్ని తలపెట్టి మొదటిరోజు ప్రదర్శిస్తున్న రెండు నాటకాల్లో ప్రపంచ ప్రఖ్యాత యునెస్కోచే గుర్తింపబడిన రామప్పను, శిల్ప చరిత్ర, గొప్పదనాన్ని నాటకరూపంలో ప్రదర్శించడం అభినందనీయమన్నారు. అలాగా 138ఏళ్ల చరిత్ర కలిగిన సురభి నాటక సంస్థ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రాంగణంలోని ఘంటసాల కళావేదికలో ఈ వేసవికాలం ముగిసేలోపు సురభి నాటకోత్సవాలను ఏర్పాటు చేయాలని, తద్వారా సురభిని గౌరవించుకోవడం, మన సంప్రదాయం, కళని, సురభి రంగస్థల సేవలను గుర్తుచేసుకున్నట్లుందని, అన్నింటికంటే ముఖ్యంగా వారికి వారంరోజులపాటు నాటక ప్రదర్శనలకు అవకాశమిస్తే నెలరోజులపాటు బ్రతకడానికి అవకాశమిచ్చినట్లు అవుతుందని సూచించారు. అలాగే యువనాటకోత్సవాన్ని నిర్వహించాలని కోరుతూ తద్వారా నాటకాలు విరాజిల్లుతాయని స్పష్టం చేస్తూ ఈ 3రోజుల యవనిక-2023 నాటకోత్సవం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నేటి నుండి 8 శనివారం వరకు మూడురోజులపాటు తెలంగాణ సంగీత నాటక అకాడమీ సారధ్యంలో 'యవనిక-2023' శీర్షికన జరుగుతున్న నాటకోత్సవాలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు సంగీత నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ దీపికారెడ్డి, తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర, టీవి థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అనిల్ కూర్మాచలం, ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి యవనిక-2023 నాటకోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. డా. మామిడి హరికృష్ణ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అకాడమీ ఛైర్‌పర్సన్ దీపికారెడ్డి మాట్లాడుతూ తాను పదవీ స్వీకారం తర్వాత మొదటిగా దేవీవైభవం నృత్యోత్సవం, తర్వాత సుస్వర రాగోత్సవం-సంగీత కచేరిలు ఏర్పాటు చేసినట్లు, ఇప్పుడు 3రోజులపాటు యవనిక-2023 శీర్షికన నాటకోత్సవం నిర్వహిస్తున్నట్లు వివరించారు. అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ ఈరోజు ప్రదర్శిస్తున్న రెండు నాటకాల నటులకు, సాంకేతికవర్గానికి, అభినందనలు, శుభాకాంక్షాలు తెలుపుతూ 3రోజుల నాటకోత్సవం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం దాక్షిణాత్య ఆర్ట్స్ అకాడమీ, హైదరాబాద్ సమర్పణలో డా. కోట్ల హనుమంతరావు సారథ్యంలో రామప్ప నాటిక; చైతన్య కళాభారతి కరీంనగర్ వారి సమర్పణలో చీకటిపువ్వు నాటికలు అద్భుతంగా ప్రదర్శింపబడి విచ్చేసిన అశేశ ప్రజానీక మన్ననలను పొందాయి. చివరిగా నాటక కళాకారులను ఘనంగా సత్కరించారు.



నాటక కళాకారులను సత్కరిస్తున్న డా. కె.వి.రమణాచారి, దీపికారెడ్డి, అనిల్‌కూర్మాచలం, మామిడి హరికృష్ణ తదితరులు

# 'దసరా' విజయం ప్రేక్షకులందరిదీ'

నాని హీరోగా నటించిన తాజా చిత్రం దసరా. మార్చి 30న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుద లైంది.. బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.. ఈచిత్రంలో కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటించింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించారు. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ వస్తోం ది. ఈసందర్భంగా కరీంనగర్‌లో దసరా బ్లాక్‌బస్టర్ ధావత్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెలకు బిఎండబ్ల్యు కారును నిర్మాత సుధాకర్ చెరుకూరి




బహూకరించారు. దసరా యూనిట్ సభ్యులందరికీ 10 గ్రాముల బంగారు కాయిన్స్‌ను కానుకగా ఇచ్చారు. హీరో నాని మాట్లాడుతూ, దసరా సినిమాను బ్లాక్‌బస్టర్ చేసిన ప్రేక్షకులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు అని అన్నారు. థియేటర్లలో ఎంత పెద్దగా సెలబ్రేట్ చేసుకుంటున్నారో మేం చూశామని, మా కడుపు నిండిపోయిందన్నారు.. ఈ చిత్రం గెలుపు యూనిట్‌తోపాటు ప్రేక్షకు లందరిదీ అన్నారు. ప్రేక్షకులకు మరోసారి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, దీక్షిత్ శెట్టి తదితరులు మాట్లాడారు.

# విడుతలై పార్ట్1 తెలుగు వెర్షన్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తమిళ చిత్రం విడుతలై పార్ట్1 తెలుగు వెర్షన్ విడుదలకు సిద్ధంగా ఉంది.. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ ఈ విషయాన్ని ప్రముఖ నిర్మాత ఎలైడ్ కుమార్‌తో పాటు దర్శకుడు వెట్రిమారన్‌ను కలిసి తెలిపారు. గురువారం మేకర్స్ ఈసినిమా టైటిల్‌తోపాటు విడుదల తేదీని ప్రకటించారు.. తెలుగులో విడుతలై



పార్ట్1 పేరుతో రూపొందుతున్న ఈచిత్రం ఏప్రిల్ 15న తెలుగు రాష్ట్రాల్లో విడుదల కానుంది.. వెట్రి మారన్ రచన, దర్శకత్వం వహించిన చిత్రం విడుతలై పార్ట్1. ఈచిత్రం ఒక తీవ్రమైన క్రైమ్ ప్రొసీజర్ థ్రిల్లర్ అన్నారు. ఇది తిరుగుబాటు నాయకుడైన పెరుమాళ్, ఆపరేషన్ ఘోస్ట్ హంట్ కింద అతన్ని పట్టుకోవటానికి ప్రయత్నాలు చేస్తున్న పోలీసు అధికారులు చుట్టూ తిరుగుతుంది.. సూరి కుమారేశన్ పాత్రను పోషిస్తున్నారు. గౌతమ్ మీనన్, రాజీవన్ మీనన్ కీలకపాత్రల్లో నటిస్తు న్నారు. ఈచిత్రం మార్చి 31న విడుదలై ప్రశంసలు అందుకుంది. ఇళయరాజా సంగీతం అందిస్తు న్నారు. ఏప్రిల్ 15న గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తెలుగులో విడుదల కానుంది.

# 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో'

బిగ్‌బెన్ సినిమాస్ బ్యానర్‌లోరాబోతున్న చిత్రం అన్నపూర్ణ ఫొటో స్టూడియో..చైతన్యరావు హీరోగా, లావణ్య హీరోయిన్‌గా నటిస్తున్నారు.. తాజాగా ప్రిన్స్ హెన్రీ సంగీతం అందించిన



చిత్రం నుంచి మొదటి లిరికల్ సాంగ్‌ను నటుడు ప్రియదర్శిచే విడుదల చేశారు.. కథా నేపథ్యాన్ని బట్టి 80ల్లో నాటి రెట్రోమ్యూజిక్‌ను గుర్తుచేసేలా కంపోజింగ్, ట్యూన్ కన్పిస్తున్నాయి.. ప్రియదర్శి మాట్లాడుతూ, పాట చాలా బాగుందన్నారు. మంచి టీం దొరికిందన్నారు.. ఇలాంటి కథలు ఎంచుకున్నందుకు చైతన్యకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. ఈచిత్రంమంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో చైతన్యరావు, సంగీత దర్శకుడు ప్రిన్స్ హెన్రీ, శ్రీనివాస్ మౌళి, నిర్మాత యష్ గంగినేని, దర్శకుడు చెందు ముద్దు మాట్లాడారు. త్వరలో ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోందని మేకర్స్ తెలిపారు.



# ఛాలెంజింగ్ రోల్ చేశా

రవితేజ తాజా చిత్రం 'రావణాసుర'.. సుధీర్‌వర్మ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందింది.. ఈచిత్రం ఏప్రిల్7న (శుక్రవారం) విడుదల అవుతోంది.. ఈసందర్భంగా ఈచిత్రంలో కథానాయికల్లో ఒకరైన మేఘా ఆకాష్ మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు మీకోసం.

**ఈచిత్రంలోకి ఎలా వచ్చారు?**
సుధీర్‌వర్మగారు ఈకథ చెప్పారు. కథ చాలా బాగుంది.. అయితే ఇందులో నాది సవాల్‌తో కూడిన పాత్ర..ఇది నాకు డిఫరెంట్ రోల్.. ఇలాంటి పాత్ర ఇది వరకుచేయలేదు. ఈ ఛాలెంజ్‌ను తీసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఒక రెండు రోజులు తర్వాత ఓకే చెప్పాను..

**మీ పాత్రలో ఉన్న ఛాలెంజ్ ఏంటి?**
ఇందులో నాది చాలా ఆసక్తికరమైన పాత్ర. కామెడీ, ఇంటెన్స్, ఇలా అన్ని వేరియేషన్స్ ఉన్న పాత్ర.. ఇందులో కొన్ని సీన్లు ఉన్నాయి.. అలాంటి సీన్లు నాకు కొత్త.. అది సవాల్‌గా అన్పించింది.. ఈ కథలో నాది కీలకమైన పాత్రే. జర్నీ చాలా సరదాగా సాగింది.

**రవితేజగో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**
రవితేజగారు పెద్దస్టార్. అంత పెద్దస్టార్ అయినప్పటికీ సెట్‌లోనాకు ఏదైనా సీన్ కష్టం అన్పిస్తే.. నాకు వచ్చే వరకుఎదురుచూస్తారు. డైలాగులు ప్రాక్టీసు చేయిస్తారు. బ్రేక్‌లో అయన చెప్పే మాటలు చాలా సెన్సిబుల్‌గా ఉంటాయి.. రవితేజగారి నుంచి చాలా విషయాలునేర్చుకున్నాను. ఆయనతో వర్క్‌చేయటం గ్రేట్‌ఎక్స్‌పీరియన్స్.

**ఈ కథలో మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు ఏంటి?**
కథ అంతా చాలా కొత్తగా అన్పించింది.. స్టోరీలైన్ చాలా నచ్చింది.. చాలా డిఫరెంట్‌గా ఉంది.. ఓ పెద్ద హీరో ఈ కథను చేయటం సర్‌ప్రైజ్‌గా అన్పించింది.

**రావణాసుర గురించి ఒక్కలైన్‌లో చెప్పాలంటే?**
టైటిల్‌లో 'హీరోయిన్స్ డునాట్ ఎగ్జిస్ట్' అన్నారు కదా.. అదే ఇందులో చాలా ముఖ్యమైన పాయింట్

**రావణాసుర నుంచి ప్రేక్షకులు ఏం ఆశించవచ్చు?**
ఈచిత్రంలో చాలా ట్విస్ట్ అండ్ టర్న్లు ఉంటాయి.. ప్రతి మలుపులో ఒక సర్‌ప్రైజ్ ఉంటుంది.. ప్రేక్షకులందరూ కచ్చితంగా థ్రిల్ ఫీలవుతారు.

**ఈచిత్రంలో ఫరియా, పూజిత, అను కూడ ఉన్నారు కదా.. వారితో మీ కాంబినేషన్ ఎలా ఉంటుంది?**
నాకు ఫరియా, పూజితో కాంబినేషన్ సీన్లు ఉన్నాయి.

**సుధీర్‌వర్మతో పనిచేయటం ఎలా అన్పించింది?**
సుధీర్‌వర్మగారు చాలా కాన్ఫిడెంట్‌గా ఉంటారు. తనకేం కావాలో చాలా క్లారిటీ ఉంటుంది. అయనకి ఓపిక, సహనం ఎక్కువ. మొదటిరోజు రవితేజగారితో షూట్ చేస్తున్నపుడు నాకు డైలాగులు సరిగ్గా రాలేదు.సుధీర్‌వర్మగారు నా దగ్గరికి వచ్చి కావాల్సినంత సమయం ఇచ్చి రిలాక్స్ అవ్వమని చెప్పారు.. కాసేపటికి కుదురుకుని మళ్లీ నేర్చుకున్నాను. ఒక యాక్టర్‌కి చాలా కంఫర్ట్ జోన్ ఇస్తారాయన.

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**
విజయ్ అంటోనీగారితో ఒక సినిమా ఉంది. అలాగే మా అమ్మగారి సమర్పణలో కూడ ఒక సినిమా చేస్తున్నా.. తెలుగులోకొన్ని కథలు వింటున్నా.



# కుమార్ కాసారంపై ప్రశంసల జల్లు

నెల్లూరు జిల్లా వెంకటగిరికి చెందిన కుమార్ కాసారం కు చిన్నప్పటి నుంచి సినిమా లంటే మక్కువ. బిటెక్ పూర్తి చేసిన తర్వాత సాఫ్ట్‌వేర్ కం పెనీలో పనిచేస్తూ షార్ట్ ఫిల్మ్‌లో యాక్ట్ చేయటం మొదలుపెట్టారు. అయినప్ప టికీ సినిమాలపై అతని ప్రేమ ఎపుడూ తగ్గలేదు. సినిమా పరిశ్రమలో వృత్తిని కొనసాగించటానికి తన ఉద్యోగాన్ని సైతం విడిచిపెట్టారు.. మజిలీ, ఓ బేబీ, సర్‌అండ్ కొండ వంటి సినిమాల్లో యాక్టర్‌గా నిడివి తక్కువ ఉన్నప్పటికీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నారు. మీటర్ మూవీ దర్శకుడు రమేష్ యూట్యూబ్‌లో కుమార్ కాసారం షార్ట్‌ఫిల్మ్‌ను చూసి ఇంప్రెస్ అయి మీటర్ మూవీలో మంచి పాత్ర లభించింది. అంతేకాదు హీరో కిరణ్ అబ్బవరం మీర్ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో వీరిద్దరి షార్ట్‌ఫిల్మ్ జర్నీని గుర్తుచూస్తే, కుమార్ కాసా రం ప్రతిభ, కృషిని అందరి ముందు అభినం దించటంతో కిరణ్ అబ్బవరం మీద ప్రేక్షకులకు అభిమానం మరింత రెట్టింపైంది. ఇదిలా ఉండగా కుమార్ కాసారం ఇప్పటికే ఓపెద్ద బ్యానర్‌లో హీరోగా ఓచిత్రాన్ని పూర్తిచేశారు.



మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం రావణాసుర.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మించారు.. హీరో సుశాంత్ కీలకపాత్రలో నటించారు.. ఈచిత్రం ఏప్రిల్7న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మిత అభిషేక్ నామా ఈచిత్రం విశేషాలను మీడియాతో పంచుకున్నారు.

# 'రావణాసుర'లో రవితేజను చూసి ప్రేక్షకులు షాక్ అవుతారు

**రావణాసుర కర్త, కర్మ, క్రియ మీరే అని అందరూ చెబుతున్నారు?**
లేదండీ.. అంతా హీరో రవితేజగారిది.. ఆయనే కథని ఫైనల్ చేసి నన్ను పిలిచి సినిమా చేయమని చెప్పారు.. రవితేజగారు కూడ ఇందులో ఒక నిర్మాత.

**శ్రీకాంత్ ఈ కథ మీకు చెబుతన్నపుడు మీకు ఎక్సయిటింగ్‌గాఅన్పించిన అంశాలు ఏంటి?**
ఇంతవరకూ రవితేజగారు ఇలాంటి సినిమా చేయలేదు.. ఈసినిమా చూసిన తర్వాత రవితేజగారు ఇలా కూడ చేయగలుగుతారా;? అని ప్రేక్షకులు షాక్ అవుతారు.. కొత్త కాన్సెప్ట్. ఇది వర్క్ అవుట్ అయితే హీరోలు ఇలాంటి మరిన్ని కథలు ప్రయత్నిస్తారు.

**ఒకపుడు చిన్న సినిమాలు సొంతగా చేసు కునేవారు. ఇపుడు పెద్దసినిమాలు కూడ సొంతగావిడుదల చేసుకునే పరిస్థితి రావటానికి కారణం?**
అది నిర్మాత బట్టి ఆధారపడి ఉంటుంది.. ఈసినిమాను ప్రపంచ వ్యాప్తంగా, మనమే సొంతగా విడుదల చేస్తామనిముందే అనుకున్నాం.. లాభమైనా నష్టమైనా మనం బలంగా నమ్మిన కంటెంట్‌ను మనమే విడుదల చేద్దామని భావించాం.

**మరి ఇందులో రిస్క్ ఉంటుందా?**
ఒక కథ నచ్చి, దానిపై నమ్మకంతోనే డబ్బుపెట్టాం.. నమ్మకం ఉన్నపుడు వేరేవాళ్లకి ఇవ్వటం ఎందుకు? మేం నమ్మిన సినిమా మేమే విడుద లచేస్తున్నాం.. కథ విన్నపుడు నుంచే రావణా సురపై నమ్మకంగా ఉన్నాం.

**రవితేజకు ఈ మూవీ ఎలా ఉండబోతుంది?**
ప్రేక్షకులు థ్రిల్ అయిపోయి షాక్‌లో ఉంటారు. రవితేజగారిని ఇంతక కొత్త కోణంలో చూసే సరికి అదిరిపోయింది కదా అనే ఫ్యాక్టర్ వస్తుంది.. ఇంటర్వెల్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంటుంది.. ప్రేక్షకులకు కొత్త ఎక్స్‌పీరియ్స్ ఇస్తుంది.

**సుశాంత్ పాత్ర గురించి?**
ఒక ఇన్నోసెంట్ ఫేస్‌తో ఫ్రెష్‌గా ఉండాలని సుశాంత్‌ను అనుకున్నాం.. ఇందులో ఆయన చాలా కొత్తగా కన్పిస్తారు.

**అభిషేక్ పిక్చర్స్ సినిమాలు పాన్‌ఇండియా రిలీజ్ అవుతుంటాయి కదా.. రావణాసుర ఎందుకు చేయలేదు?**
ఇక్కడ విడుదలైన తర్వాత ఇదే సబ్జెక్టుతో పాన్‌ఇండియా ప్లాన్ చేయాలనే ఆలోచన ఉంది.

**మీరు సుధీర్ వర్మగారు చేసిన కేశవ ఓకే అన్పించింది.. మరి రావణాసుర ఎలా ఉంటుంది?**
నిర్మాతగా నాకు కేశవ కమర్షియల్‌గా వర్కవుట్ అయ్యింది.. అయితే బ్లాక్‌బస్టర్ మిస్ అయ్యింది. రావణాసురతో బ్లాక్‌బస్టర్ వంద శాతం కొడతాం.

**రావణాసురకు సీక్వెల్ ఉంటుందా?**
ప్రేక్షకులు గొప్పగా ఆదరిస్తే సీక్వెల్ చేస్తాం. రావణాసుర కథకి ఆ అవకాశం ఉంది.

**'ప్రేమవిమానం' ఎంతవరకు వచ్చింది?**
పూర్తయింది.. నెక్ట్స్‌మంత్ విడుదల చేస్తున్నాం.

**డెవిల్ ఎపుడు?**
క్లైమాక్స్ నడుస్తుంది.. రెండు మూడు నెలల్లో విడుదల చేస్తాం.. డెవిల్ 2కూడ ఉంది.

**కొత్త ప్రాజెక్టుల గురించి?**
2024లో దాదాపు ఏడు సినిమాలు లాంచ్ చేస్తాం.

# హనుమంతుని పాత్రలో దేవదత్త నాగే



ఇండియన్ టాప్ స్టార్ ప్రభాస్, కృతిసనన్ జోడీగా నటించిన సినిమా ఆదిపురుష్... ఓంరౌత్ దర్శకత్వం వహిస్తు న్నారు. రామాయణ ఇతిహాసం ఆధారంగా రూపొందించారు. ప్రభాస్ రాముడిగా కన్పించనున్నారు.. ఈచిత్రం లో హను మంతుని పాత్రలో దేవదత్త నాగే నటిం చారు.. గురువారం హనుమాన్ జయంతి సంరద్భంగా దేవదత్త హనుమాన్ గెటప్‌లో ఉన్న లుక్‌ను విడుదల చేశారు. దీంతోపాటు రిలీజ్ చేసిన ఓ పాట ట్యూన్‌తో పాటు లిరిక్స్ అద్భుతంగా ఉన్నా యి.. ఈ పాటన చూస్తే బ్యాగ్రౌండ్‌న అదిరి పోతుందని ముందు అన్పి స్తోంది. హనుమంతుడు అంటే బలం, విధే యత మూర్తీభరించిన యోధుడు.. ఆ విషయమై హైలెట్ అయ్యేలా అదిపురుష్ మేకర్స్ శ్రీ భజరంగ భళీ పోస్టర్‌ను ఆవిష్క రించారు.. త్వరలో ప్రమో షన్స్‌ను మరింత వేగంగా స్టార్ట్ చేయనున్నారు. ఏడాది జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 9న కీరవాణి, చంద్రబోస్‌లకు సత్కారం

ఆర్ఆర్ఆర్ చిత్రంలో నాటునాటు పాటకు ఆస్కార్ అందుకున్న ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, గీతరచయిత చంద్రబోస్‌లను ఈనెల 9న హైదరాబాద్ శిల్పకళావేదికలో సన్మానం జరుగుతుందని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తెలిపింది.. కార్యక్రమంలో సినీ పరిశ్రమకు సంబధించిన నటీనటులు, నిర్మాతలు, దర్శకులు, రచయితలు, సాంకేతిక నిపుణులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ మేరకు గౌరవ కార్యదర్శి కెఎల్ దామోదర్ ప్రసాద్ ఒక ప్రకటన చేశారు.




# నేషనల్ థ్రిల్లర్ మూవీ 'స్పై'

కార్తికేయ2 నేషన్‌వైడ్ బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత నిఖిల్ తన తర్వాతి పాన్‌ఇండియన్ మూవీ 'స్పై'తో రాబోతున్నారు.. పాపులర్ ఎడిటర్ గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు.. ఈచిత్రాన్ని చరణ్‌తేజ్ ఉప్పలపాటి సిఇఒగా ఈడీ ఎంటుర్ టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖరరెడ్డి భారీఎత్తున నిర్మిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈచిత్రాన్ని వేసవిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈచిత్రం నాన్ థియేట్రికల్ రైట్స్‌ను అమెజాన్, స్టార్ నెట్‌వర్క్ కలిసి సొంతం చేసుకున్నాయి.. ఈచిత్రంలో నిఖిల్ సరసన ఐశ్వర్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది..ఆర్యన్ రాజేష్ కంబ్యాక్‌లో ప్రత్యేకపాత్రలో కన్పించనున్నారు. యాక్షన్ ప్యాక్డ్ స్పై థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొం దుతోంది.. ఈచిత్రానికి నిర్మాత కె.రాజశేఖరరెడ్డి కథను అందిం చారు. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.



# అమ్మో.. పిల్లలు !

గర్భందాల్చిన చిన్నారి, నీలిచిత్రాలు చూస్తున్న టీనేజర్లు, రోజు రోజూ ఇలాంటి వార్తలు చూస్తుంటే ఒళ్లు గగుర్పొబడుస్తోంది కదూ! గుండె దద్దరిల్లినా, మెదడు మొద్దుబాలినా.. తేరుకుని హమ్మయ్య మన పిల్లలు కాదని ఊపిరి పీల్చుకుంటాం. మనమేం చేయగలం లెమ్మని ఆలోచనల్ని అక్కడితో తెంపేసి మరో పనిలో మునిగిపోతాం. కానీ ఇది కాల్లో ముల్లు గుచ్చుకోవడం లాంటి చిన్న విషయం కాదు. కాలిబాటే తెగిపోయి జీవనం స్తంభించేంత భయానక పరిస్థితి. ఆ చీడ, పీడలు మరింత పెచ్చరిల్లి మరెందరో రక్కసులుగా మారకుండా, అభంశుభం తెలీని ప్రసూనాలు బలైపోకుండా చూడాల్సిన మరెందరో రక్కసులుగా మారకుండా, అభంశుభం తెలీని ప్రసూనాలు బలైపోకుండా చూడాల్సిన బాధ్యత అమ్మలుగా మనందరి మీదా ఉంది. ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా మానసిక వైద్యులు కొన్ని సూచనలు చేస్తున్నారు. మరి పాటించి మన చిన్నారుల్ని కాపాడుకుందామా..

▸ కథలనేవి కాలక్షేపానికే అనుకుంటారు చాలామంది. నిజానికవి కౌన్సెలింగ్ మాత్రలు. అందుకే పిల్లకి చక్కటి నీతికథలు చెప్పండి. అలాగే ప్రపంచ ప్రముఖుల గాథలు లేదా వాళ్ల జీవితాల్లో స్ఫూర్తిదాయక సన్నివేశాలు చెప్పండి. అవెంతో ప్రభావం చూపుతాయి. అద్భుతాలు జరిగి పిల్లలు మహోన్నత స్థాయికి చేరినా చేరకున్నా అధమ స్థితి మాత్రం వాటిల్లదు. ఈ పని మొగ్గదశలోనే చేయాలి.



▸ ఒకసారి తప్పుదారి పట్టారంటే అది ఎంత దూరమైనా తీసుకెళ్లొచ్చు. ఘోర పతనావస్థలోకి నెట్టేయొచ్చు. కనుక గాడి తప్పకుండానే, చెడు రుచి చూడకుండానే జాగ్రత్తపడండి. లేదంటే చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందమౌతుంది. ▸ మన పిల్లలు బోల్డన్ని విషయాలు నేర్చుకోవాలనే ఉద్దేశంతో ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్‌లు ఇచ్చేయడం సాధారణమైంది. కానీ సాంకేతిక నిపుణుల సాయం తీసుకుని అశ్లీల వెబ్‌సైట్లు ఓపెన్ కాకుండా చూడండి. అలాగే వాళ్లు ఎలాంటి అంశాలను చూస్తున్నారో బ్రౌజింగ్ డేటా గమనిస్తుండండి. ▸ మీ చిన్నారుల చూపులు, చేష్టలు, ప్రవర్తనా శైలిని కనిపెడుతూ ఉండండి. ఏదైనా తేడా కనిపిస్తే చూసీ చూడనట్టు వదిలేయొద్దు. ఫలానా వ్యక్తి చెడు పని చేయడం వల్ల జైల్లో మగ్గిపోతున్నారు. లాంటి సంఘటనలు గుర్తుచేయండి. పరిణామాలు ఎంత తీవ్రమో చెప్పండి. అవి భయాన్ని కలిగిస్తాయి. పశ్చాత్తాపమూ మొదలవుతుంది. ▸ వాళ్ల ప్రవర్తన వికృతంగా ఉందని అనుమానం వచ్చినా, స్పష్టంగా తెలిసినా నిర్లక్ష్యం చేయొద్దు. క్లినికల్ సైకాలజిస్టును సంప్రదించి మార్పుకు యత్నించండి. లేదంటే భీరీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది. ❑



# సర్వమానవాళికై బలైన ప్రభువు

**నేడు గుడ్‌ఫ్రైడే సందర్భంగా**

**నేడు** 'గుడ్‌ఫ్రైడే'. యేసుక్రీస్తు సర్వ మానవాళి కోసం తన ప్రాణాన్ని బలిగా ఇచ్చిన దినాన్ని 'శుభశుక్రవారం' అంటారు. ఆయన మరణం ద్వారా మానవుడికి పాపం నుంచి విముక్తి లభించింది. మనందరి దోషాలను తనపై వేసుకుని, మనకు రావాల్సిన శిక్షను ఆయన పొందారు. పిల్లలు పుట్టినప్పటి నుంచి ఎవరూ అబద్దాలు చెప్పమని, దొంగతనం చేయమని, ఇతరులను హింసించమని బోధించరు. కానీ ఏదైనా తప్పు చేసినప్పుడు వారిని అడిగితే వెంటనే 'లేద'ని అంటారు. ఎందుకని? మనలో ఉండే పాప స్వభావం బట్టి మనలో ఏదీయు మంచిది లేదు. మనం ఎప్పుడూ ఇతరులను విమర్శిస్తూ, మనల్ని మనమే గొప్పగా చెప్పుకుంటూ, హెచ్చించుకుంటూ ఉంటాం. ఇది మానవ సహజ లక్షణం. ఇది తప్పని తెలిసినా, మళ్లీ మళ్లీ పొరపాట్లను చేస్తూనే ఉంటాం. మనల్ని ప్రేమించే వారినే మనం ప్రేమిస్తాం. మనల్ని హింసించేవారిని, విమర్శించేవారిని ప్రేమించలేం. ఇది మనకెంతో కష్టం కూడా. అయితే యేసుక్రీస్తు ఏ తప్పు చేయలేదు. ఆయన జన్మమే పరిశుద్ధమైనది. ఆయన జీవించిన ముప్ఫై మూడున్నర సంవత్సరాలు నీతిగా, నిజాయితీ బతికారు. రోగులను స్వస్థపరిచారు. చనిపోయిన వారిని బతికించారు. ఎవరికీ అన్యాయం కానీ కీడుకాని తలపెట్టలేదు. చివరికి మనకోసం తన ప్రాణాలను ఇచ్చారు. అందుకే ఇది గుడ్‌ఫ్రైడే అయింది. ఆయన మరణం ద్వారా పాపపు లోకం నుంచి ప్రభువుకు విడుదల, మనకు 'రక్షణ' అనే ధన్యత లభించింది. అందుకే ఇది 'శుభశుక్రవారం'గా కీర్తించబడింది. గుడ్‌ఫ్రైడే నాడు క్రైస్తవులు యేసుక్రీస్తు సిలువపై పలికిన ఏడుమాటల్ని ధ్యానిస్తారు. ఆ మాటలు ఎంతో అర్థంతో కూడినవే కాదు, అవి మనకూ ఆదర్శమైనవి, కాబట్టి ప్రతి సంవత్సరం గుడ్‌ఫ్రైడే నాడు 'ఏడు' మాటల్ని ధ్యానిస్తారు. ఆ మాటలు, వాటి అర్థం గురించి మనం తెలుసుకుందాం.

**1. యేసు 'తండ్రీ, వీరెమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను' (లూకా 23:34).** దేవాదిదేవుడైన యేసుక్రీస్తును సిలువ వేసి హతమార్చడం ఎంతటి ఘోరపాపమో ప్రజలు గ్రహించలేని స్థితిలో ఉండడం బట్టి ప్రభువు క్షమించమని వేడుకున్నాడు. ఆనాటి యూదులు ప్రభువును సిలువ వేశారు. కానీ ప్రభువే తన ప్రాణాల్ని మనకోసం త్యాగం చేశారు. 'ఎవడును నా ప్రాణము తీసికొనడు, నా అంతట నేనే దాని పెట్టుచున్నాను. దాని పెట్టుటకు నాకు అధికారము కలదు, దాని తిరిగి తీసుకొనుటకును నాకు అధికారము కలదు, నా తండ్రి వలన ఈ ఆజ్ఞ పొందితిననెను' (యోహాను 10:18). మనకోసం చనిపోయేందుకే ప్రభువు ఈలోకానికి వచ్చాడు. ఆయన మరణం ద్వారా మనకు నిత్యరాజ్యభాగ్యం లభించింది.

**2. 'నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను' (లూకా 23:43).** యేసుప్రభువుతోపాటు ఇద్దరి దొంగలను కూడా సిలువ వేశారు. కుడివైపున ఒకరిని, ఎడమవైపున ఒకరిని సిలువ వేశారు. వారిలో ఒక దొంగ పశ్చాత్తాపంతో ప్రభువును క్షమాపణ వేడుకున్నాడు. మొదట ఇద్దరు దొంగలు ప్రభువును అపహసించారు. అయితే వీరిలో ఒకరికి కనువిప్పు కలిగింది. మనం చేసిన దొంగ తనం, పాపాలకు తగిన శిక్షను అనుభవిస్తున్నాం. అయితే ఈయన (యేసుక్రీస్తు) ఏపాపం చేయలేదు అని మనసులో పశ్చాత్తాపంతో కూడిన భావన మెదిలింది. దీంతో ఆ దొంగ ప్రభువును క్షమించమని వేడుకున్నాడు. తన రాజ్యంలో జ్ఞాపకం చేసుకోమని కోరాడు. దీంతో ప్రభువు ఆ దొంగను క్షమించడం మాత్రమే కాదు, తనతోపాటు పరదైసులో ఉంటావని అభయమిచ్చాడు.

**3. 'అమ్మా, ఇదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను, తరువాత శిష్యుని చూచి-యిదిగో నీ తల్లి అని చెప్పెను' (యోహాను 19:26,27).** యేసుక్రీస్తు ఇంటికి పెద్దకుమారుడు కావున, తన బాధ్యతల్ని మరణించే సమయంలో కూడా మర్చిపోలేదు. మరియ, యోసేపులకు కుమారులు ఉన్నారు. యోసుపు అప్పటికే మరణించాడు. దీంతో ప్రభువు తల్లి పోషణబాధ్యతల్ని తన ప్రియశిష్యుడైన యోహానుకు అప్పగించాడు. ఇది నేటి కుమారులకు తమ తల్లిదండ్రుల బాధ్యతల్ని విస్మరించకుండా ప్రభువు ఆదర్శవంతంగా మనకు చూపించాడు.

**4. 'ఎలోయీ, ఎలోయీ, లామ సబక్తానీ' ఈ మాటకు అర్థం 'నా దేవా, నా దేవా, నన్ను ఎందుకు చెయ్యివిడిచితివని' (మార్క్ 15:34)** అన్నాడు. యేసుప్రభువు తాను జీవించనంత కాలం ప్రతిచోట కూడా 'నా తండ్రి' అని చెప్పేవాడు. తన శిష్యులతోకాని, యూదులు, యాజకులతో 'నా తండ్రి' అని సంబోధించేవాడు. అయితే సిలువలో మాత్రం తండ్రి, కుమారుల అనుబంధం తెగిపోయింది. మన దోషాన్ని ప్రభువు తనపై వేసుకోవడం వల్ల ఆయన నేరస్తుడిగా మార్చబడ్డాడు. అందుకే తండ్రి అయిన దేవుడు తన కుమారుడి చేయిని విడిచిపెట్టి, ధర్మశాస్త్రం ప్రకారం శిక్షను విధించాడు. అందుకే ప్రభువు ఈ ఒక్కచోట మాత్రం 'నా దేవా' అని అన్నాడు.

**5. 'నేను దప్పిగొనుచున్నాననెను' (యోహాను 19:28).** మనందరి నిమిత్తం యేసుప్రభువు సిలువలో దాహంతో అలమటించాడు.

**6. 'సమాప్తమైనదని చెప్పి' (యోహాను 19:30).** యేసుప్రభువు తన ప్రాణాల్ని మనకోసం అర్పించేందుకు వచ్చాడు కాబట్టి, తాను వచ్చిన పనిని పూర్తిచేసి, తన తండ్రిని మహిమపర్చినందుకు సంతృప్తితో సమాప్తమైందని చెప్పాడు.

**7. 'తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను' (లూకా 23:46).** ప్రభువు తన ఆత్మను తన తండ్రి చేతికి అప్పగించి, ప్రాణాల్ని వదిలాడు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ విశ్వాసులు ఈ ఏడు మాటల్ని ధ్యానిస్తారు. ప్రభువు త్యాగం బట్టి ప్రజలకు గొప్ప రక్షణ భాగ్యం లభించింది. యేసుక్రీస్తు మూడవరోజు సమాధిలో నుంచి లేచి, నలభైరోజులు తన శిష్యులకు, మరికొందరికి కనిపించి, పరలో కానికి ఆరోహణమయ్యారు. అంతేకాదు ఈ సత్యసువార్తను ప్రజలకు చెప్పి, వారిని శిష్యులుగా చేయమని తన శిష్యులకు ఆజ్ఞాపించి, వెళ్లిపోయాడు. ఆనాటి నుంచి నేటి వరకు ప్రభువు జన్మ, మరణ, పునరుత్థానం గూర్చి సత్యసువార్త ప్రకటించబ డుతూనే ఉంది. ఈ సత్యాన్ని అంగీకరించేవారు మాత్రం పరలోక భాగ్యాన్ని పొందగలరు. లేకపోతే నిత్యనరకం వారి కోసం ఎదురుచూస్తోంది. క్రైస్తవులు బలవంతంగా మతమార్పిడుల కు పాల్పడేవారు కారు. కేవలం ప్రభువు ఆజ్ఞను బట్టి, సువార్తను ప్రకటిస్తున్నారే తప్ప బలవంతంగా దేవుడిని నమ్ముకోమని చెప్పరు. ఏది ఏమైనా నేటికీ క్రైస్తవ కుటుంబాల్లో జన్మించి, దేవుడి రక్షణ సువార్తను గ్రహించలేని స్థితిలో అనేకులు ఉన్నారు. ఇదెంతో విచారకరం. ఇకనైనా దేవుడి వెలుగులో పయనిస్తే, సదా ప్రభువును స్తుతించే భాగ్యం లభిస్తుంది.

- పి.వాణిపుష్ప



మనలో కొందరికి నిద్ర సరిగా పట్టదు. ఇంకొందరికి పొట్ట దగ్గర కొవ్వు పేరుకుంటుంది. ఇంకొందరు స్థూలకాయంతో బాధపడుతుంటారు. ఇలాంటి అనేక సమస్యల నుంచి బయటపడేందుకు అర్ధ మత్స్యాసనం ప్రయత్నించండి.

# ఎన్నో సమస్యలకు పరిష్కారం..




**ఇలా చేయాలి...** మొత్తం శరీరమంతా సౌఖ్యంగా, సదుపాయంగా ఉండేలా కూర్చుని కాళ్లను తిన్నగా ముందుకు చాపాలి. ఎడమ కాలిని మడిచి, మడాన్ని కుడి పిరుదు వద్దకు తీసుకెళ్లాలి. ఎడమ మోకాలిని కుడి పాదానికి తాకించాలి. అంటే కుడి కాలి పాదం ఎడమ మోకాలి వద్ద నేలమీద ఉంటుంది. వెన్నెముక నిటారుగా బిగపట్టినట్టు కాకుండా రిలాక్స్‌డ్‌గా ఉండాలి. ఎడమ చేతిని కుడి మోకాలి పక్కనుంచి తీసుకెళ్లి కుడి పాదపు చీలమండను పట్టుకోవాలి. మొదట్లో ఇలా చేయడం కష్టమనిపిస్తేకంగారుపడొద్దు. కొన్ని రోజుల తర్వాత చేయడం తేలికవుతుంది. వీపు పై భాగాన్ని కుడివైపునకు తిప్పండి. మీకు వీలైనంత వరకూ మాత్రమే చేయండి. కుడిచేతిని వెనుకవైపు పెడుతున్నప్పుడు కుడి భుజం మీది నుంచి చూడండి. మామూలుగా శ్వాస తీసుకుని వదులుతూ శరీరమంతటినీ సౌఖ్యంగా ఉంచుతూ ఈ భంగిమలో కొన్ని నిమిషాలు ఉండి నెమ్మదిగా యథాస్థితికి రండి. ఇదే విధంగా రెండో కాలితో చేయండి.

**ఇవీ ప్రయోజనాలు...** • నిద్రలేమికి చెక్ పెట్టొచ్చు. పొట్ట, నడుము దగ్గర పేరుకున్న కొవ్వు కరుగుతుంది. • ఊబకాయం నుంచి బయటపడి సన్నగా, నాజూగ్గా ఉండొచ్చు. • హృద్రోగాలు, టైప్-2 డయాబెటిస్, మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు, ఆస్టియో ఆర్థరైటిస్‌ల నుంచి ఉపశమనం లభిస్తుంది. • కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధిస్తుంది. నీ ఉబ్బసం లాంటి శ్వాస ఇబ్బందులు తగ్గుతాయి. • వెన్నెముక బలంగా ఉంటుంది. నడుం నొప్పి రాదు. నీ శరీరమంతా దృఢంగా తయారవుతుంది.

**ఎవరు చేయకూడదు...** జీర్ణాశయంలో అల్సర్లు ఉన్నవాళ్లు వెన్నెముక సమస్యలతో బాధపడు తున్నవాళ్లు, గర్భిణీలు ఈ ఆసనం జోలికి వెళ్ల కూడదు. ❑

# రీహైడ్రేట్ అవ్వండిలా..



వేసవిలో బయటికి వెళ్లాలంటేనే భయమేస్తుంది. చిన్న పిల్లల్ని, పెద్దవాళ్లని కంటికి రెప్పలా కాపాడుకోవాలి. బయటి కెళ్లొచ్చిన వెంటనే రీహైడ్రేట్ అవ్వాలంటే కొన్ని చిట్కాలను పాటిస్తే సరి. . అవేంటంటే..

**నీళ్లు...** శరీరాన్ని హైడ్రేట్ చేసే నీటితో ఈ సమస్య నుంచి బయటపడొచ్చు.

**కాఫీ, టీ...** మితమైన మోతాదులో కాఫీ, టీలతో శరీరానికి శక్తి వస్తుంది. అలాగే బాదంపాలు, టీలో దాల్చినచెక్క, లెవన్‌గ్రాస్, జాజికాయ వంటివి చేర్చడం ద్వారా హైడ్రేట్ అవొచ్చు.

**లోఫ్యాట్ మిల్క్...** పాలల్లో అధిక ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి శరీరంలోని నీటినిల్వలను సమతుల్యం చేయడానికి ఉపయోగపడతాయి.

**పండ్లు, కూరగాయలు..** కొన్ని పండ్లు కూరగాయల్లో 80-90 శాతం నీరు ఉంటుంది. డీహైడ్రేట్ అయ్యేటప్పుడు పండ్ల రసాలవల్ల ఉపశమనం పొందొచ్చు. విటమిన్ సి ఉన్న పండ్లు, కూరగాయలకు ప్రాధాన్యతనిస్తే సత్వర ఫలితాన్ని పొందొచ్చు.

**ఓరల్ హైడ్రేషన్ సొల్యూషన్స్...** సమస్య ఎక్కువై వాంతులు, విరేచనాలు వంటివి వస్తే.. ఓరల్ హైడ్రేషన్ సొల్యూషన్స్ వినియోగించాలి. ఇందులోఎక్కువ శాతం సోడియం, క్లోరైడ్, ఎలక్ట్రోలైట్స్ ఉండటం వల్ల అలసట, నీరసం తగ్గుతాయి. ఇవి అందుబాటులో లేనప్పుడు లీటర్ నీళ్లలో, 6 చెంచాల చక్కెర, అర చెంచా ఉప్పు కలిపి తాగవతే ఎండ దెబ్బ నుంచి బయట పడొచ్చు. ❑

## చెలి చిట్కా



కొవ్వొత్తులని కొద్దిసేపు ఫ్రిజ్‌లో ఉంచి ఆపై వెలిగిస్తే ఎక్కువ సేపు వెలుగుతాయి. ❑

# ఒత్తిడి తగ్గించే మొక్కలు

కొందరు మొక్కల పెంపకం పెద్ద శ్రమ అనుకుంటారు. పొద్దున్నే కూరలు తరగడం దగ్గర్నుంచి రాత్రి ఖాళీ అయిన వంటపాత్రలను శుభ్రపరిచే వరకూ నిరంతరం ఏదో పని చేస్తూనే ఉంటాం. వీటితో పోలిస్తే మొక్కల్ని పెంచడంలో అలసటే కలగదు. మనకు నచ్చే మంచి వ్యాపకం. మీరూ ప్రయత్నించి ఆనందాలను మీ ఖాతాలో జమచేసుకోండి. ప్రత్యేక పోషణ అవసరం లేని ఈ ఔషద మొక్కలతో పని మొదలుపెట్టండి. చిన్న కుండీల్లో సైతం వీటిని సునాయాసంగా పెంచేయొచ్చు.



**ఖస్ ఖస్...** గడ్డిని పోలిన ఈ మొక్కలో యాంటీ ఇన్ ఫ్లమేటరీ, యాంటీ సెప్టిక్ గుణాలున్నాయి. మంట, గాయాలను తగ్గిస్తుంది. నరాల వ్యవస్థను క్రమబద్ధం చేస్తుంది. అర్థరైటిస్, కీళ్లరోగాలు, కండరాల నొప్పులు చర్మం పగుళ్ల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కోపం, ఆందోళన, హిస్టీరియాల చికిత్సలో దీన్ని ఔషధంగా ఉపయోగిస్తారు.



**లెమన్ బామ్...** పుదీనాను పోలి ఉండే లెమన్ బామ్ ఆకులు నిమ్మ సువాసనలు వెదజల్లుతాయి. వేసవిలో పూలు పూసి తేనెలా మధురంగా ఉంటాయి. పురుగూపుట్రా, దోమకాటుతో వచ్చే దద్దుర్లు, బొబ్బలకు లెమన్ బామ్ ఆకు లేపనం ఔషధంలా పనిచేస్తుంది. ఈ ఆకుల కషాయంతో జలుబు, జ్వరాలు, అజీర్ణం, నరాల ఒత్తిడి, థైరాయిడ్ సమస్యలు, ఆందోళన, నిద్రలేమి, వాతరోగం, తలనొప్పులు తగ్గుతాయి. ఇంత ఉపయుక్త మైన మొక్క ఇంట్లో ఉంటే ప్రయోజనమేగా! ఇంత మంచి మొక్కను పెంచుకోవడం సంతోషమే కదా ! ❑

# చిట్టి ముత్యాల లడ్డు

**కావలసిన పదార్థాలు...** శనగపిండి - 2 కప్పులు, యాలకులపొడి - 1 టీ స్పూన్, లెమన్ ఎల్లోకలర్ - చిటికెడు, పంచదార-2 1/2 కప్పులు, ఆరెంజ్ కలర్ - చిటికెడు, రిఫైండ్ నూనె- వేయించటానికి తగినంత

**తయారు చేసే విధానం ...** శనగ పిండిలో 2 కప్పుల నీళ్లు కలిపి దీనిలో కొంత భాగానికి ఆరెంజ్ కలర్ మరియు ఇంకొంత భాగానికి లెమన్ రంగును చేర్చి చిన్న రంధ్రాలు జల్లిడ సహాయంతో దోరగా వేయించుకోండి. మందపాటి గిన్నెలో పంచదారకు కప్పు



నీళ్లు చేర్చి తేతపాకం తయారు చేసుకున్న బూందీని పాకంలో సుమారు ఒక గంటసేపు ఉంచి యాలకుల పొడి, కలిపి లడ్డుగా చుట్టుకోండి. ❑


# పుచ్చకాయ కేకు

పుట్టినరోజు, పెళ్లిరోజు, వస్తే మనకి ముందుగా గుర్తుకొచ్చేది కేక్. కోయడం వరకూ సరదానే కానీ ఆ క్రీంతో వచ్చే కెలోరీలు మొయ్యడం కష్టమే. అందుకే కెలోరీలు, కొవ్వులేని కేకులని కోయడం ట్రెండుగా మారింది. పుచ్చకాయ ముక్కలని కేక్‌బేస్‌గా ఏర్పాటు చేసి దానిపై వివిధ రకాల పండ్లని అచ ్చంగా కేక్ తరహాలోనే అలంకరించి కేక్‌లా కోస్తున్నారు. అటు ఆరోగ్యానికీ మంచిది కావడంతో ఇదో ట్రెండుగా మారుతోంది. ❑



ముఖానికి కళ్లు అందాన్నిస్తే.. వాటికి వన్నె తెచ్చేవి కనురెప్పలు. అవి అందంగా కనిపించడం కోసం ఎన్నో రకాలుగా ప్రయత్నిస్తుంటాం. ఇటీవలి కాలంలో అయితే కృత్రిమ కనురెప్పలను కూడా ఉపయోగిస్తున్నారు. అయితే ఇలాంటి పద్ధతుల జోలికి వెళ్లకుండా సహజమైన చిట్కాలను ఉపయోగించడం ద్వారా కూడా కనురెప్పలను ఒత్తుగా, అందంగా, కర్వీగా కనిపించేలా చేయచ్చు. దీనికోసం పెద్దగా కష్టపడాల్సిన అవసరం కూడా లేదు. వంటగదిలో మన చేతికి అందుబాటులో ఉండే పదార్థాలతోనే కనురెప్పలు ఒత్తుగా పెరిగేలా చేయచ్చు.

# కనురెప్పలు పెరగాలంటే..



❖ ఆముదంలో కనురెప్పలను అందంగా తీర్చిదిద్దే గుణాలున్నాయి. ఈ ఫలితాన్ని పొందడానికి శుభ్రమైన బ్రష్ లేదా దూదిని తీసుకొని దాన్ని ఆముదంలో ముంచి నిద్రపోయే ముందు కనురెప్పలకు రాసుకోవాలి. మరుసటి రోజు ఉదయాన్నే గోరువెచ్చటి నీటితో కడిగేస్తే చక్కటి ఫలితం కనిపిస్తుంది. ఈ చిట్కాను క్రమం తప్పకుండా రెండు నెలల పాటు పాటిస్తే. ఒత్తయిన కనురెప్పలు సొంతమవుతాయి. అయితే ఆముదం వల్ల కొందరిలో దద్దుర్లు, ఇతర ఎలర్జీలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఈ చిట్కాను పాటించే ముందు ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం తప్పనిసరి.

❖ గ్రీన్‌టీలో ఉన్న ఫ్లేవనాయిడ్స్ కనురెప్పల వెంట్రుకలు ఒత్తుగా పెరిగేందుకు దోహదపడతాయి. వేడి నీటిలో గ్రీన్‌టీ బ్యాగ్‌ను ఉంచి చల్లారనివ్వాలి. ఆ తర్వాత టీ బ్యాగ్‌ను బయటకు తీసేయాలి. ఈ నీటిలో దూది ఉండను ముంచి బాగా పిండాలి. దాంతో కనురెప్పల వెంట్రుకలకు మొదళ్ల నుంచి చివరి దాకా రాయాలి. పావుగంట తర్వాత చల్లటి నీటితో కడిగేస్తే సరిపోతుంది.

❖ కొబ్బరి పాలలో దూదిని ముంచి ఐలాషెస్‌కు రాసుకుని పది నిమిషాల అనంతరం చల్లటి నీటితో కడిగేస్తే సరిపోతుంది. ఈ చిట్కాను రోజు పాటించడం ద్వారా మంచి ఫలితం కనిపిస్తుంది.

❖ కొబ్బరి పాలే కాదు.. కొబ్బరి నూనె కూడా కనురెప్పల వెంట్రుకలు ఒత్తుగా పెరిగేలా చేస్తుంది. దీనిలో ఉండే సహజకొవ్వులు, ప్రొటీన్లు, లారిక్ ఆమ్లం, విటమిన్ ఇ, ఐరన్ వంటివి కనురెప్పల వెంట్రుకలు ఒత్తుగా పెరిగేందుకు దోహదం చేస్తాయి. రోజూ కనురెప్పలకు ఈ నూనె రాసుకొని కాసేపు మర్దన చేసుకొంటే చక్కటి ఫలితం కనిపిస్తుంది.

**.. ఇవి గుర్తు పెట్టుకోవాలి....**

❖ పై చిట్కాలను పాటించేటప్పుడు మీరు ఉపయోగించే మిశ్రమం కళ్లలోకి వెళ్లకుండా జాగ్రత్తపడాలి. దీనికోసం వాటిని అప్లై చేసుకోవడానికి ఉపయోగించే దూదిని బాగా పిండి ఆ తర్వాత మాత్రమే రెప్పలకు రాసుకోవాలి. ❖ కొంతమందికి పదేపదే కళ్లను నలుపుకొనే అలవాటు ఉంటుంది. ఇలా చేస్తే కనురెప్పల వెంట్రుకలు రాలిపోయి. కళ్ల అందం దెబ్బతినే అవకాశం ఉంటుంది. అందుకే ఈ అలవాటును మానడం మంచిది. ❖ గాలిలోని దుమ్ము, ధూళి, ఇతర మలిన పదార్థాలు ఐలాషెస్‌పై చేరి వాటి అందాన్ని దెబ్బతీయడమే కాకుండా అవి రాలిపోయేలా చేస్తాయి. అందుకే రోజూ ఐలాష్ బ్రష్ ఉపయోగించి వాటిని ఐదు నిమిషాల పాటు శుభ్రం చేసుకోవాలి.

❖ రసాయనాలతో తయారైన మస్కారా, ఐలైనర్‌లను ప్రత్యేక సందర్భాల్లో మినహా రోజూ ఉపయోగించడం మానుకోవాలి.

❖ కొందరికి తమ వృతిరీత్యా ఐ మేకప్ వేసుకోవాల్సి ఉంటుంది. అలాంటి వారు నిద్రపోయే ముందు దాన్ని తొలగించుకోవాలి.

❖ కొంతమది తమ కళ్లు అందంగా కనిపించడానికి ఐలాషెస్‌ను కర్లింగ్ చేస్తూ ఉంటారు. ఇలా చేయడం వల్ల కనుర్ప్పెల వెంట్రుకలు బలహీనంగా తయారై రాలిపోతాయి. ముఖ్యమైన విషయం ఏంటంటే మస్కారా రాసుకొన్న తర్వాత కర్లింగ్ చేసుకోకూడదు. ❑

# లక్నోకు నాపై ఎంతోనమ్మకం.. ఎంతోకొంత ఇచ్చేయాలి.. మార్క్‌వుడ్



**ముంబయి:** ఇంగ్లండ్ బౌలర్ మార్క్‌వుడ్ ఐపిఎల్ కొత్తసీజన్‌లో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటివరకూ ఆడిన రెండు మ్యాచ్‌ల్లో 8వికెట్లు తీసాడు. ఢిల్లీకేపిటల్స్‌తోమ ఆ్యచ్‌లో 14పరుగులకే 5వికెట్లుతీసి సత్తాచూపించాడు. ఇక సిఎస్కేతో మ్యాచ్‌లో లక్నో ఓడిపోయినప్పటికీ మార్క్‌వుడ్ విఫలం కాలేదు. సిఎస్కేమ్యాచ్‌లో మూడు వికెట్లు తీసాడు. ఈసారి పర్పుల్ క్యాప్‌రేసులో తానున్నట్లు స్పష్టంచేసాడు. మార్క్‌వుడ్ అడుగు ఐపిఎల్‌లో నాలుగేళ్లక్రితమే వేసాడు. అప్పట్లో సిఎస్కేతరపున ఒకే ఒక్కమ్యాచ్ ఆడిన మార్క్‌వుడ్ నాలుగు ఓవర్లువేసి 49 పరుగులిచ్చి ఒక్కవికెట్‌కూడా తీయలేదు. తర్వాత ఐపిఎల్‌లో రాలేదు. 2022లో లక్నో సూపర్‌జెయింట్‌స రూ.7.5 కోట్లకు కొనుగోలుచేసింది. మోచేతి గాయంతో గత ఏడాది సీజన్‌కు దూరం అయిన మార్క్‌వుడ్ అంతర్జాతీయ క్రికెట్‌కు కూడా దూరం కావాల్సి వచ్చింది. ఈ ఏడాది మినీ వేలానికి ముందు మార్క్‌వుడ్‌ను లక్నో రిటైన్‌చేసుకుంది. శుక్రవారం ఆరెంజ్ ఆర్మీతో మ్యాచ్‌కు సిద్ధం అవుతున్నాడు. లక్నో నాకు బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గతేడాది ఒక్క మ్యాచ్ ఆడకపోయినా లక్నోజట్టు నాపై నమ్మకంతో రిటైన్‌చేసుకుంది. అందుకే వారినమ్మకాన్ని తిరిగి ఇచ్చేయాల్సిన బాధ్యత ఉంది. ఈసారిజట్టులో ఆటను ఎంతోప్రేమిస్తున్నా. కెప్టెన్‌రాహుల్‌నాకు మంచి మద్దతిస్తున్నాడు. జట్టుమేనేజ్‌మెంట్‌కూడా నారోల్ విషయంలో క్లియర్‌గా ఉంది. వారు నానుంచి ఏది ఆశిస్తున్నారో అది ఇచ్చేస్తా అని చెప్పాడు.

# మార్‌క్రమ్‌రాకతో ఆరెంజ్ ఆర్మీకి పెరిగిన ధీమా

**న్యూఢిల్లీ:** రాజస్థాన్ రాయల్స్‌తోజరిగిన తొలిమ్యాచ్‌లో ఓడిన సన్‌రైజర్స్ శుక్రవారం రెండోమ్యాచ్ లక్నోసూపర్‌ఝెయింట్స్‌తో తలపడుతోంది.నెదర్లాండ్స్‌తో వన్డేసిరీస్‌కారణంగా దక్షిణాఫ్రికా క్రికెటర్ ఐడెన్ మర్‌క్రమ్ తొలిమ్యాచ్‌లో లేడు. దీనితో భువనేశ్వర్‌కుమార్ కెప్టెన్సీ నిర్వహించాడు. 72 పరుగుల భారీ తేడాతో ఓడింది. కానీ రెండోమ్యాచ్‌కు కెప్టెన్ మార్‌క్రమ్‌తోపాటు దక్షిణాఫ్రికా ఆటగాళ్లు మార్కో జాన్సెన్, హెన్రిక్ క్లాసెన్ సన్‌రైజర్స్ జట్టులోచేరారు. దీంతో ఆరెంజ్ ఆర్మీ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో బలంగా మారింది. 2021 సీజన్‌లో చివరిస్థానంలోనిలిచిన సన్‌రైజర్స్ గత సీజన్‌లో పదిజట్లు ఆడగా ఎనిమిదోస్థానంలో నిలిచింది. దీనితో జట్టులో చాలా మార్పులుచేసిన యాజమాన్యం దక్షిణాఫ్రికా స్టార్‌మర్‌క్రమ్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. బ్రియాన్‌లారా శిక్షణలో ఆజట్టు ఈసారి మెరుగైన ఫలితాలు ఆశిస్తోంది. లక్నోతో మ్యాచ్‌లో ఫరూకీ స్థానంలో జాన్సెన్‌ను ఆడించాలనిచూస్తోంది. రాయల్స్‌తోమ్యాచ్‌లో స్పిన్నర్లు ఆదిల్‌రషీద్, వాసింగ్టన్‌సుందర్‌లు కూడా ఆకట్టుకోలేకపోయారు. ఇక బ్యాటింగ్‌లో మయాంక్ అగర్వాల్‌పర్వాలేదనిపించగా అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠిలు విఫలం అయ్యారు. జట్టులో గ్లెన్‌ఫిలిప్స్, హ్యారీబ్రూక్‌లాంటి ప్రతిభావంతులున్నారు. మార్‌క్రమ్ అద్భుత ఫామ్‌లోఉన్నాడు. రాణిస్తే ఇక ఆరెంజ్ ఆర్మీకి తిరుగే ఉండదు.



గురువారం హైదరాబాద్‌లో ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ నిఖత్‌ను అభినందిస్తున్న సిఎస్, డిజిపి

# ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్‌ను అభినందించిన సిఎస్, డిజిపి

**హైదరాబాద్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** ప్రపంచ బ్యాక్సింగ్ చాంపియన్ షిప్ 50కిలోల విభాగంలో బంగారు పతకాన్ని కైవసం చేసుకుని రికార్డు సృష్టించిన నిఖత్ జరీన్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్‌లు దుశ్వాలువా, పుష్పగుచ్చాలతో అభినందించారు. గురువారం బిఆర్‌కెఆర్ భవన్‌లో సిఎస్ శాంతికుమారిని ప్రపంచ బ్యాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్ మర్యాదపూర్వకంగా కలిసారు. ప్రపంచ చాంపియన్‌షిప్ సాధించిన భారతదేశంతో పాటు తెలంగాణ ఖ్యాతిని ప్రపంచపటంలో నిలిపిన నిఃత్ జరిప్‌ను సిఎస్ శాంతికుమారి అభినందించారున.

ఈ విజయంతో ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్‌ను ఒకటి కంటే ఎక్కువ సార్లు గెలుచుకున్న రెండవ భారతీయ బాక్సర్‌గా నిఖత్ జరీన్ చరిత్ర సృష్టించిందని, నేటి యువ క్రీడాకారులను జరీన్ ఆదర్శవంతంగా నిలిచిందని, డిజిపి అంజనీకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడలు,యువజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఎస్సీ అభివృద్ధి కార్యదర్శి రాహుల్‌బొజ్జలు పాల్గొన్నారు.




# రాయల్స్ స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్ అరుదైన రికార్డు

**గువాహతి:** రాజస్థాన్ రాయల్స్ స్పిన్నర్ యుజ్వేందర్‌చాహల్ అరుదైన రికార్డు అందుకున్నాడు. పంజాబ్‌కింగ్స్‌తో గౌహతివేదికగా బుధవారంజరిగిన మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు బౌలింగ్‌చేసిన చాహల్ మిడిలార్డర్ బ్యాటర్ జితేష్‌శర్మ 27 పరుగులతో వికెట్‌తీసాడు. ఐపిఎల్ కెరీర్‌లో చాహల్‌కి ఇది 171 వికెట్. 2013నుంచి ఐపిఎల్‌లో ఆడుతున్న చాహల్ ఇప్పటివరకూ 133 మ్యాచ్‌లు ఆడాడు.16 ఏళ్ల ఐపిఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన రెండోబౌలర్‌గా నిలిచాడు. 2008నుంచి ఐపిఎల్ జరుగుతుండగా ,చెన్నై సూపర్‌కింగ్స్ మాజీ బైలర్ డ్వేన్‌బ్రావో 183 వికెట్లతోటాప్‌లో ఉన్నాడు. ఆతడు 161 మ్యాచ్‌లు ఆడాడు. ఈరికార్డులో ముంబయి ఇండియన్స్‌మాజీ ఫాస్ట్‌బౌలర్ లసిత్‌మలింగ 170 వికెట్లతో రెండోస్థానంలో ఉండగా ఈరోజు ఆతడిని నెట్టివేసి చాహల్ ఆప్లేస్‌కు చేరాడు. నాలుగోస్థానంలో అమిత్‌మిశ్రా 166 వికెట్లతో ఉండగా ఐదోస్థానంలో రాజస్థాన్ రాయల్స్ టీమ్ మరో స్పిన్నర్ అశ్విన్ 158 వికెట్లతో నిలిచాడు. ఐపిఎల్‌లోమొదట ముంబయి ఇండియన్స్‌కు ఆడిన చాహల్ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరికి మారాడు. ప్రస్తుతంరాజస్థాన్‌రాయల్స్ టీమ్‌లో ఉన్నాడు. బుధవారం పంజాబ్‌కింగ్స్‌తోమ్యాచ్‌లో నాలుగు ఓవర్లువేసి ఏకంగా 50 పరుగులు ఇచ్చాడు. చాహల్‌ను టార్గెట్‌చేసిన కెప్టెన్ శిఖర్‌దావన్ ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లో మూడుబౌండరీలు కొట్టేసి 16 పరుగులురాబట్టాడు.

# చీరకట్టులో తళుక్కుమన్న హార్మన్‌ప్రీత్‌కౌర్

**న్యూఢిల్లీ:** టీమిండియా మహిళా కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ పెళ్లిచేసుకోబోతుందా అంటే అవునన్న సంకేతాలే వస్తున్నాయి. సోషల్‌మీడియా వేదికగా ఆమె షేర్‌చేసిన ఫోటో ఇపుడు షేక్‌చేస్తోంది. టీమిండియా జెర్సీలోనే కనిపించే హర్మన్‌ప్రీత్ తాజాగా భారతీయ సాంప్రదాయ దుస్తులైన చీరకట్టులో తళుక్కుమంది. దీనిపైనెట్టింట పోస్టులు వెల్లువెత్తాయి.కొందరు మళయాళ అమ్మాయిలా ఉందని,మరికొందరు అచ్చతెలుగు అమ్మాయి అని అంటే మరికొందరు కౌర్ పెళ్లిచూపులకోసమే ఈ చీర కట్టిందని త్వరలో వైవాహిక జీవితంలోకి వస్తుందని అన్నారు. వరుడు ఎవరు మేడమ్ అంటూ కొందరు పోస్టులు పెట్టారు. హర్మన్‌ప్రీత్‌కౌర్ చీరకట్టుకు సంబంధించిన ఫోటో నెట్టింట వైరల్ అయింది. ఇటీవల ముగిసిన మహిళల ప్రీమియర్ లీగ్ అరంగేట్రసీజన్‌ను కౌర్‌సారథ్యంలోనిముంబయి ఇండియన్స్‌జట్టు గెలిచిన సంగతి తెలిసిందే.





# ఈడెన్ గార్డెన్స్‌లో షారూక్ సందడి

**కోల్‌కత్తా:** బాలివుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్ చాలా రోజుల తర్వాత కోల్‌కత్తాలోని ఈడెన్ గార్డెన్స్‌లో సందడిచేసాడు. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ మధ్య అక్కడ జరుగుతున్న మ్యాచ్ చూసేందుకు కోల్‌కత్తా టీమ్ ఓనర్ షారూక్‌ఖాన్ స్టేడియానికి వచ్చాడు. ఐపిఎల్ 2019 సీజన్‌లోచివరిగా ఈడెన్‌గార్డెన్స్‌కి వచ్చిన షారూఖ్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఆడిన అన్ని మ్యాచ్‌లను వీక్షించాడు. ఇటీవల విడుదలయిన పఠాన్‌మూవీ గ్రాండ్ సక్సెస్‌కూడా అందుకుంది. సినిమా వెయ్యికోట్లకుపైగా వసూలుచేసినట్లు సినీపండితుల అంచనా. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ గత శనివారం పంజాబ్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏడుపరుగుల తేడాతో పరాజయం చవిచూసింది. వర్షం కారణంగా డక్వర్త్‌లూయిస్‌పద్ధతిలో మ్యాచ్‌విజేతను నిర్ణయించారు.

# దినేష్‌కార్తీక్ మెరుపులకు కెప్టెన్ ఫిదా




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో భాగంగా ఆర్సీబీ వికెట్‌కీపర్ దినేశ్ కార్తీక్ ఆరంభంలో మరోసారి మెరిసాడు. కెకెఆర్‌తో మ్యాచ్‌లో కెప్టెన్ నితీష్‌రాణా ఔట్ విషయంలో దినేశ్ కార్తీక్‌చూపించిన స్మార్ట్‌నెస్‌కు అభిమానులు ఫిదాఅయ్యారు. ఇన్నింగ్స్ ఆరో ఓవర్ మైకేల్ బ్రాస్‌వెల్ వేసాడు. ఓవర్ తొలిబంతిని నితీష్ రాణా రివర్స్ స్వీప్‌కు యత్నించాడు. అయితే బంతి గ్లోవ్స్‌కు తాకి కీపర్ కార్తీక్‌చేతుల్లో పడింది. అయితేబ్రాస్‌వెల్ ఎల్బీకి అప్పీలుచేసాడు. ఇక్కడే కార్తీక్ తన తెలివిని ఉపయోగించాడు. ఎల్బీకి కాకుండా క్యాచ్ అప్పీల్‌కోసం రివ్యూకువెళ్లాడు. రిప్లేలో బంతి గ్లోవ్స్‌ను తాకినట్లు తేలింది. దీనితో అంపైర్‌నితీష్‌రాణా ఔట్ అయినట్లుప్రకటించాడు. రివ్యూ రంగా కార్తీక్‌స్మార్ట్‌గా వ్యవహరించడంతో అభినందనలు అందుకున్నాడు. అభిమానులు కూడా కీపింగ్‌లో అనుభవం ఆమాత్రం ఉంటుందంటూ నీ నమ్మకానికి ఫిదా అయ్యాం అంటూ పోస్టులు ఎట్టారు.

# ఇకపై యుపిఐ ద్వారా క్రెడిట్ లైన్ నిధులనూ వాడుకోవచ్చు..

**ముంబై, ఏప్రిల్ 6:** డిజిటల్ చెల్లింపులను మరింత ప్రోత్సహించే దిశగా ఆర్‌బిఐ మరో కీలక నిర్ణయం తీసుకుంది. యుపిఐ వినియోగాన్ని ముందస్తుగా మంజూరు చేసిన క్రెడిట్ లైన్‌కు కూడా విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన కమిటీ సమీక్ష నిర్ణయాలను ప్రకటిస్తూ ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం యుపిఐ లావాదేవీలు బ్యాంకుల్లో ఉండే డిపాజిట్ ఖాతాల మధ్యనే జరుగుతున్నాయి. కొన్ని సార్లు వాలెట్ల వంటి ప్రీపెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్ల ద్వారా కూడా యుపిఐ లావాదేవీలు సాధ్యమవుతున్నాయి. ఇప్పుడు యుపిఐ వినియోగాన్ని డిపాజిట్ ఖాతాలతో పాటు క్రెడిట్ లైన్‌లోని నిధుల బదలీలకు కూడా విస్తరిస్తున్నాం. మరో రకంగా చెప్పాలంటే బ్యాంకులు ఇచ్చే క్రెడిట్ లైన్ల ద్వారా కూడా లావాదేవీలు జరపడానికి యుపిఐ నెట్‌వర్క్ వీలు కల్పిస్తుంది అని ఆర్‌బిఐ తెలిపింది. దీనికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలను త్వరలోనే జారీచేస్తామని వెల్లడించింది. బ్యాంకుల వద్ద ముందస్తుగా మంజూరైన క్రెడిట్ లైన్‌లను యుపిఐ ద్వారా యాక్సెస్ చేయడానికి ఆర్‌బిఐ అనుమతినివ్వడం కొత్త ఆవిష్కరణలకు దారి తీస్తుంది. కస్టమర్లు రుణాలను తీసుకునే విధానంలో విప్లవాత్మక మార్పులు తెస్తుంది. మరింత సమర్థ డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థ ఏర్పాటు దిశగా ఇది కీలక అడుగు అని బ్యాంకింగ్ అండ్ పేమెంట్స్ విభాగాధిపతి రాజశ్రీ రంజన్ తెలిపారు.




# ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యధాతథం

**ముంబై, ఏప్రిల్ 6:** మెజారిటీ నిపుణుల అంచనాలకు భిన్నంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేట్ల పెంపు విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. రెపోరేటులో ఎలాంటి మార్పు చేయకుండా 6.50 శాతం వద్ద యధాతథంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ఎస్‌డిఎఫ్ రేటు 6.25 శాతం, ఎంఎస్‌ఎఫ్ రేటు 6.75శాతం, బ్యాంకు రేటు 6.75శాతం కొనసాగుతాయని తెలిపారు. ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. ఈ నిర్ణయానికి మానిటరీ పాలసీ కమీటిల ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. 2023-24లో ఇదే తొలి ద్రవ్య



పరపతి విధాన సమీక్ష. ఈ నెల 3వ తేదీన ఎంపిసి సమీక్షా సమావేశం ప్రారంభమైంది. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడమే లక్ష్యంగా ఆర్‌బిఐ గత యేడాది మే నెల నుంచి కీలక వడ్డీరేట్లను పెంచుతూ వస్తోంది. ఇప్పటి వరకు రెపోరేటును 250 బేసిస్ పాయింట్లు పెంచింది. 2023 ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం 6.44 శాతంగా నమోదైంది. అంతకుముందు నెల ఇది 6.52 శాతంగా ఉంది. ద్రవ్యోల్బణం లక్షిత పరిధి అయిన ఆరు శాతానికిపైనే స్థిరంగా నమోదవుతున్న నేపథ్యంలో వడ్డీరేట్ల పెంపు ఆర్‌బిఐకి ఇప్పటి వరకు అనివార్యమైంది. 2023 ఆశాజనకంగా ప్రారంభమైందని శక్తికాంత దాస్ అన్నారు. సరఫరా వ్యవస్థలు మెరుగయ్యాయని, ఆర్థిక కార్యకలాపాలు పుంజుకున్నాయని చెప్పారు. ఫైనాన్షియల్ మార్కెట్లు ఆశాజనకంగా ముందుకు సాగాయన్నారు. కానీ, మార్చి నెలలో పరిస్థితులు నాటకీయంగా అనూహ్య మలుపు తీసుకున్నాయని తెలిపారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో బ్యాంకింగ్ రంగంలో వచ్చిన కుదుపు గందరగోళ పరిస్థితుల్ని సృష్టించిందని పేర్కొన్నారు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థల స్థిరత్వంపై అనుమానాలు తెరపైకి వచ్చాయన్నారు. మరోవైపు ద్రవ్యోల్బణ కట్టడి కోసం ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు కీలక వడ్డీరేట్లను పెంచుతూనే ఉన్నాయన్నారు. మరోవైపు ద్రవ్యోల్బణ కట్టడి కోసం ప్రపంచ వ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు కీలక వడ్డీరేట్లను పెంచుతూనే ఉన్నాయన్నారు. ఇటీవలి నెలల్లో ద్రవ్యోల్బణం కొంతవరకు అదుపులోకి వచ్చినప్పటికీ ఇప్పటికీ లక్ష్యిత పరిధి కంటే అవలే ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రేట్ల పెంపు విషయంలో ఆయా కేంద్ర బ్యాంకులు కొంత నెమ్మదించినట్లు తెలిపారు. కానీ పెంపు నుంచి ఇంకా పూర్తిగా విరమించలేదని గుర్తు చేశారు.

# విఆర్‌ఎస్‌ను తీసుకొచ్చిన హీరో మోటోకార్ప్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** దేశీయ అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరోమోటోకార్ప్ తన ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ (విఆర్‌ఎస్) పథకాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఉత్పాదకతను, సామర్థ్యాన్ని పెంచడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత వాహన మార్కెట్లో మరిన్ని లక్ష్యాలను చేరుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. మరింత సమర్థవంతంగా, భవిష్యత్తు టెక్నాలజీ కోసం సిద్ధమవ్వాలనే ఉద్దేశ్యంతో విఆర్‌ఎస్ తీసుకొచ్చామని కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ విఆర్ ఎస్ పథకం ద్వారా ఉద్యోగులకు ఒకేసారి పదవీ విరమణ మొత్తాన్ని అందచేయడంతో పాటు, వేరియబుల్ పే, బహుమతులు, హెల్త్ కవరేజ్, పునరావాస సాయం, భవిష్యత్తులో వేరే ఉద్యోగాలను పొందేందుకు అవసరమైన సహకారం సహా ఇతర ప్రయోజనాలను అందిస్తామని కంపెనీ వివరించింది. కాగా హీరోమోటో కార్ప్ ఇదివరకు 2019 లో తన ఉద్యోగులకు విఆర్‌ఎస్ పథకాన్ని ప్రకటించిన విషయం విదితమే.




# పిఎఫ్ విత్ డ్రా చేస్తే.. ట్యాక్స్ చెల్లించాల్సిందే..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** దాదాపు ఉద్యోగులందరికీ పిఎఫ్ ఖాతా ఉంటుంది. అయితే అత్యవసర సమయాల్లో చాలా మంది పిఎఫ్ నుంచి డబ్బు విత్‌డ్రా చేసుకుంటారు. అయితే డబ్బు విత్‌డ్రా చేసుకుంటే ట్యాక్స్ కట్ అవుతుంది. అయితే ప్రస్తుతం ఉన్న ట్యాక్స్‌ను తగ్గిస్తూ కేంద్ర బడ్జెట్‌లో నిర్ణయం తీసుకున్నాయి. డబ్బు విత్‌డ్రా చేస్తే విధించే టిడిఎస్‌ను 10శాతానికి తగ్గించారు. పాన్ కార్డు లేని వారు విత్ డ్రా చేసే డబ్బుపై ట్యాక్స్ 20 శాతానికి తగ్గించారు. నిబంధనల ప్రకారం ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు ఇపిఎఫ్ డబ్బులు డ్రా చేస్తే 10 శాతం టిడిఎస్ చెల్లించాలి. అందుకే డబ్బులు డ్రా చేసే ముందు తప్పనిసరిగా పాన్ నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. లేకపోతే కొత్త నిబంధనల ప్రకారం 20 శాతం టిడిఎస్ చెల్లించాల్సిందే. ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు రూ.50వేలలోపు విత్‌డ్రా చేస్తే టిడిఎస్ చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే పాన్ కార్డు లేదా ఫామ్ 15జి లేదా 15హెచ్ సబ్మిట్ చేస్తే టిడిఎస్ చెల్లించాల్సిన అవసరం లేదు. పాన్‌కార్డు పిఎఫ్ పోర్టల్ అప్ డేట్ చేయకపోతే, ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు రూ.50 వేలు మించి డ్రా చేస్తే టిడిఎస్ చెల్లించాల్సిందే. ఫిక్స్‌డ్‌డిపాజిట్‌వడ్డీ, మ్యూచువల్ ఫండ్స్, డివిడెంట్లు, ఇతర ఆదాయాలకు ముందుగానే టిడిఎస్ వసూలు చేసినట్లు, ఇపిఎఫ్ విత్‌డ్రాయల్స్‌కు కూడా టిడిఎస్ చెల్లించాలని నిబంధనలు ఉన్నాయి. అయితే మీరు టిడిఎస్ చెల్లిస్తే, ఐటి రిటర్న్ ఫైల్ చేసేటప్పుడు టిడిఎస్‌నుతిరిగి పొందవచ్చు.




# డన్జో 30% ఉద్యోగులకు ఉద్వాసన

**ముంబై, ఏప్రిల్ 6:** నిత్యావసరాల డెలివరీ కంపెనీ అయిన డన్జో మరోసారి ఉద్యోగులను తొలగించేందుకు నిర్ణయించింది. ఉద్యోగులలో 30శాతం మందిపై తొలగింపు ప్రభావం ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఉద్యోగుల తొలగింపులు కంపెనీలో ఇంజినీరింగ్ ఉద్యోగులను ప్రభావితం చేశాయని కంపెనీకి చెందిన ఓ అధికారి తెలిపారు. ఇందులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌లు, లీడ్, కొంత మంది డైరెక్టర్ స్థాయి వ్యక్తులు కూడా ఉన్నట్లు తెలిసింది. సంస్థ వ్యాప్తకాల్‌లో సిబ్బందికి తొలగింపులను నోటిఫికేషన్ కూడా ఇచ్చారు. ఖర్చులను తగ్గించుకోవడానికి, కంపెనీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి లేఆఫ్‌లు చేస్తున్నట్లు కంపెనీ వర్గాలు చెబుతున్నాయి. దీని పోటీదారులైన జెప్టో, స్విగ్గీ మొదలైన కంపెనీ పోటీదారులు కూడా ఉద్యోగులను తొలగించాయి. ఈ యేడాది జనవరిలో డన్జో కంపెనీ ఖర్చులను తగ్గించుకునేందుకు 3శాతం మంది సిబ్బందిని తొలగించింది. రెగ్యులేటరీ ఫైలింగ్‌ల ప్రకారం, 2022 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నష్టాలు రూ.464కోట్లకు చేరుకున్నాయి. ఇది 2021 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నష్టాల కంటే రెండు రెట్లు ఎక్కువగా ఉంది. 2021లో కంపెనీనష్టం రూ.229 కోట్లుగా ఉంది. 2022లోస్టార్టప్ మొత్తం ఖర్చులు రూ.531.7కోట్లుగా ఉండగా,




నిర్వహణ ఆదాయం రూ.54.3కోట్లకు చేరింది. కంపెనీల ప్రకటనల ప్రచార వ్యయం ఎక్కువగా ఉంది. ఇది దాదాపు 6రెట్లు పెరిగి రూ.11కోట్ల నుంచి రూ.64.4 కోట్లకు చేరుకుంది. డన్జో కంపెనీకి గూగుల్‌తో పాటు రిలయన్స్ కూడా మద్దతు ఇస్తున్నాయి. కంపెనీలో గూగుల్ వాటా దాదాపు 20శాతం కాగా రిలయన్స్‌కంపెనీలో 25.8శాతం వాటాను కలిగిఉంది.

## వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన ప్రకటన తర్వాత లాభాల్లోకి మళ్లాయి. ఇంట్రాడే గరిష్టాల వద్ద అమ్మకాల సెగతో ఓ దశలో ఫ్లాట్‌గా మారాయి. తిరిగి కొనుగోళ్ల అండతో పుంజుకొని ఎట్టకేలకు ఆఖరికి లాభాలతో ముగిసాయి. కీలక వడ్డీరేట్లను ఆర్‌బిఐ యధాతథంగా ఉండంచ సూచీలకు కలిసొచ్చింది. మరోవైపు దిగ్గజ కంపెనీల షేర్లు కూడా రాణించడం, ఈ నేపథ్యంలో అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ మన సూచీలు



మాత్రంలాభపడ్డాయి. చివరికి సెన్సెక్స్ 143.66 పాయింట్లు లాభపడి 59,832.97 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.10 పాయింట్లు లాభపడి 17,599.15 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, ఎల్‌అండ్‌టి, మారుతిసుజుకీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టెక్ మహీంద్రా, టైటాన్, విప్రో, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎంఅండ్ఎం ఓజా పేరిట 40 ట్రాక్టర్ మోడళ్లను తీసుకొస్తామని ప్రకటించింది. దీంతో ఈషేరు 1.43శాతం పుంజుకొని రూ.1,171.95 వద్ద నిలిచింది. రూ.2,285 కోట్లు విలువ చేసే ప్రాజెక్టులకు సంబంధించి అశోకా బిల్డ్‌కాన్‌కు లెటర్ ఆఫ్ అవార్డ్స్ లభించాయి. దీంతో కంపెనీ షేరు 9.05శాతం పెరిగి 83.15 రూపాయల వద్ద నిలిచింది. గతంలో ఓరియెంట్ ఎలక్ట్రిక్ ఎండి, సిఇఓగా వ్యవహరించిన రాకేశ్ ఖన్నా, సింగర్ ఇండియా ఎండి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో ఈ సంస్థ షేరు గురువారం 10శాతం పుంజుకొని 80.82రూపాయల వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.